# ది క్రైమ్ న్యూస్

Crime News

తెలుగు దినపత్రిక

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్  సంపుటి : 14  సంచిక : 212  ఆదివారం, ఏప్రిల్ 13, 2025 , పేజీలు - 12  వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## వనజీవి రామయ్య ఇకలేరు



**ఖమ్మం:** పద్మశ్రీ వనజీవి రామయ్య కన్నుమూశారు. వనజీవి రామయ్య గుండెపోటుతో మృతిచెందారు. ఖమ్మం ప్రభుత్వాస్పత్రిలో చికిత్సపొందుతూ తుదిశ్వాస విడిచారు. దరిపల్లి రామయ్య తన జీవితంలో కోటి మొక్కలు నాటి వనజీవి రామయ్యగా పేరు తెచ్చుకున్నాడు. మొక్కలు నాట డమే జీవిత లక్ష్యంగా ముందుగా సాగాడు. వివరాలు 2లో

☛హనమత్ జయంతి సందర్భంగా ర్యాలీ ☛గౌలిగూడ నుంచి తాడ్బంద్ వరకు యాత్ర ☛ప్రత్యక్షంగా పర్యవేక్షించిన సిపి సివి ఆనంద్ ☛తాడ్‌బంద్ ఆంజనేయుడిని దర్శించుకున్న నటి ప్రీతిజింటా



# హైదరాబాద్‌లో శోభాయమానంగా యాత్ర

**హైదరాబాద్,ఏప్రిల్12:** గౌలిగూడలోని శ్రీరామ మందిరం నుంచి హనుమాన్ శోభాయాత్ర శనివారం ఉత్సాహ భరితంగా ప్రారంభమైంది. హనుమత్ జయంతిని పురస్కరిం చుకుని గౌలిగూడ నుంచి కోఠి, నారాయణగూడ బైపాస్ మీదుగా సికింద్రాబాద్‌లోని తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు ఈ ర్యాలీ సాగింది. యాత్రలో పాల్గొనేందుకు భక్తులు భారీగా తరలివచ్చి పాల్గొన్నారు. 12 కిలోమీటర్ల యాత్రకు భారీగా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. సీసీ కెమెరాలు, డ్రోన్లతో అడుగడుగునా నిఘా ఏర్పాటు చేశారు. హైదరాబాద్ నగర సీపీ సీవీ వివరాలు 2లో

---

## అంబేడ్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

- 60 ఏళ్ల పాలనలో కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు
- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి



**విజయవాడ,ఏప్రిల్12 :** డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌ను గౌరవించింది భారతీయ జనతా పార్టీ మాత్రమే అని ఏపీ బీజేపీ అధ్యక్షురాలు, ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి అన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం అని, 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదని విమర్శించారు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయని మండిపడ్డారు. ప్రధాని నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే అని పురంధేశ్వరి పేర్కొన్నారు. ఏపీ బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో అంబేద్కర్ జయంతి వేడుకల నిర్వహణపై రాష్ట్రస్థాయి కార్యాచరణ సమావేశా నికి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరితో పాటు జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ హాజరయ్యారు. ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి మాట్లాడుతూ... 'డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సమసమాజ స్థాపనకు కృషి చేశారు. 2014 ఎన్నికల్లో విపక్షాలు మా పట్ల దుష్ప్రచారం చేశాయి. అంబేద్కర్‌ను గౌరవించింది బీజేపీ మాత్రమే. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చి పార్లమెంట్‌లో ఆయన చిత్రపటం పెట్టాం. 60 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏనాడూ పట్టించుకోలేదు. 106 సార్లు సవరణ జరిగిన రాజ్యాంగంలో అధిక శాతం వివరాలు 2లో



## సిఎంగా రేవంత్ రెడ్డే ఉంటారు: శ్రీధర్ బాబు

**హైదరాబాద్:** తెలంగాణ సచివాలయంలో కాంగ్రెస్ ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్ సమీక్ష నిర్వహించారని వస్తున్న వార్తలను మంత్రి శ్రీధర్ బాబు ఖండించారు. సచివాలయంలో మీనాక్షీ నటరాజన్ సమీక్ష నిర్వహించలేదని.. తమని కలిసేందుకే ఆమె సెక్రటేరియట్‌కు వచ్చారని శ్రీధర్‌బాబు అన్నారు. సచివాలయానికి ఎవరైనా రావొచ్చని.. బిజెపి, బిఆర్ఎస్ నేతలు కూడా సచివాలయానికి వస్తారని తెలిపారు. ఇక ముఖ్యమంత్రి మార్పు చేస్తారని వస్తున్న వార్తలపై కూడా ఆయన స్పందించారు. తెలంగాణకు రేవంత్ రెడ్డే సిఎంగా ఉంటారు.. ఉండితీరుతారని.. అభివృద్ధి, సంక్షేమం చేస్తూ.. రేవంత్ అవినీతిరహిత పాలన చేస్తున్నారని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో అందరూ సమర్థులే అని.. పదవుల కేటాయింపుపై అధిష్టానానిదే అంతిమ నిర్ణయం అని ఆయన పేర్కొన్నారు.

## వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

- సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో నష్టం
- పంట పొలాలను పరిశీలించిన ఎమ్మెల్యే హరీష్ రావు
- రైతులను ఆదుకోవాలని ప్రభుత్వానికి డిమాండ్



**సిద్దిపేట,ఏప్రిల్12:** రాష్ట్రవ్యాప్తంగా పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు డిమాండ్ చేశారు. వడగండ్ల వానకు పంట నష్టపోయిన రైతకు కూడా ఇన్‌పుట్ సబ్సిడీ ఇవ్వాలన్నారు. ఒక్క సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. గత ఎండాకాలం జిల్లాలో 1350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంటనష్టం జరిగిందని, ఇప్పటివరకు ప్రభుత్వం నష్ట పరిహారం చెల్లించలేదన్నారు. సిద్ధిపేట నియోజకవర్గంలోని నంగునూర్ మండలం రాజ్‌గోపాల్‌పేట గ్రామంలో ఇటీవల కురిసిన అకాల వర్షాల వల్ల నష్టపోయిన పంట పొలాలను పరిశీలించారు. రైతులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. వడగండ్ల వానతో రైతులు తీవ్రమైన ఆందోళనలో ఉన్నారన్నారు. రాగుల బాలయ్య అనే రైతు, ఆయన సతీమణి బాలమ్మలకు మూడెకరాల పొలం ఉందని, రెండు లక్షల పైనున్న రుణాన్ని అప్పు తెచ్చి కట్టామని ఇంకా రుణమాఫీ వివరాలు 2లో

---

## నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తుకు సిద్ధం

– నోటీసులు ఇచ్చిన ఇడి




**న్యూఢిల్లీ,ఏప్రిల్12 :** నేషనల్ హెరాల్డ్ పత్రికకు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసు దర్యాప్తు క్రమంలో జప్తు చేసిన రూ.661 కోట్ల విలువైన స్థిరాస్తులను స్వాధీనం చేసుకునేందుకు తాజాగా నోటీసులు జారీ చేసినట్లు 'ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్' ప్రకటించింది. వివరాలు 2లో

## అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం

- బంగారం ధరలకు భారీగా రెక్కలు
- ఐదుశాతానికి పడిపోయిన బంగారం కొనుగోళ్లు



**న్యూఢిల్లీ,ఏప్రిల్12 :** అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం కొనసాగు తున్నది. ఈ క్రమంలో బంగారం ధరలు పతన మయ్యాయి. తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో 3200 డాలర్లకు చేరింది. ఈ ప్రభావం భారతీయ మార్కెట్లపై సైతం కనిపిస్తున్నది. ముంబయిలో 24 క్యారెట్ల బంగారం శనివారం మధ్యాహ్నం వరకు పది గ్రాములకు రూ.96, 600కి చేరగా.. 22 క్యారెట్స్ గోల్డ్ రూ.87,460 వద్ద కొనసాగింది. శుక్రవారంతో పోలిస్తే బంగా రం ధర రూ.2వేల వరకు పెరిగిందని మార్కెట్ నిపుణులు పేర్కొంటున్నారు. వివరాలు 2లో

## గ్రూప్ పరీక్షలపై అసత్య ఆరోపణలు

- బిఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డికి పరువు నష్టం నోటీసులు



**హైదరాబాద్,ఏప్రిల్12 :** బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డికి టీ-జీపీఎస్సీ పరువునష్టం దావా నోటీసులు జారీ చేసింది. గ్రూప్ 1 ఫలితాల విషయంలో తమపై తప్పుడు ఆరోపణలు చేశారని ఈ మేరకు నోటీసులు ఇచ్చింది. వారం రోజుల్లో సమాధానం ఇచ్చి క్షమాపణలు చెప్పాలని టీ-జీపీఎస్సీ డిమాండ్ చేసింది. వారం రోజుల్లో సమాధానం చెప్పకపోతే పరువునష్టం కేసులు, ఇతర క్రిమినల్ కేసులు బుక్ చేస్తామని హెచ్చరించింది. తదుపరి టీ-జీపీఎస్సీపై రాకేష్ రెడ్డి ఎటువంటి ఆరోపణలు చేయొద్దని, సోషల్ మీడియాలో పోస్టులు పెట్టద్దని ఆంక్షలు విధించింది. గ్రూప్ 1 మెయిన్స్‌లోని అన్ని పేపర్లను రీ వాల్యుయేషన్ చేయాలని, వాల్యుయేషన్‌లో జరిగిన తప్పిదాలను ప్రభుత్వం సరిద్దాలని రాకేష్ రెడ్డి ఇటీవల మీడియా సమావేశంలో డిమాండ్ చేశారు. గ్రూప్ 1లో తెలుగు మీడియం వివరాలు 2లో

## వనజీవి రామయ్య ఇకలేరు

(మొదటి పేజీ తరువాయి)

దాదాపు కోటికిపైగా మొక్కలు నాటి సరికొత్త చరిత్ర సృష్టించారు. ఆయన సేవలకు గాను 2017లో కేంద్ర ప్రభుత్వం రామయ్యను పద్మశ్రీ పురస్కారంతో సత్కరించింది. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి గ్రామంలో జన్మించారు.గత యాభై సంవత్సరాలుగా అలుపెరగకుండా విత్తనాలు చల్లుతూ మొక్కలు పెంచేందుకు నిర్విరామంగా కృషి చేశాడు. వేసవిలో విత్తనాలు సేకరించి తొలకరి రాగానే వాటిని ఆయా ప్రాంతాల్లో చల్లడంతో పాటు చెట్లను సంరక్షించేవారు. ఇలా 120 రకాల మొక్కల చరిత్రను అలవోకగా చెప్పగలరు మన రామయ్య. తాజాగా తెలంగాణ ప్రభుత్వం ఆరో తరగతిలో వనజీవి రామయ్య గురించి పాఠ్యాంశంలో చేర్చింది. మూడు కోట్ల మొక్కలు నాటాలన్నదే తన లక్ష్యమని వనజీవి రామయ్య ఎప్పుడు చెబుతుండేవారు. రామయ్య మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు సంతాపం తెలిపారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటించారు.

## నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తుకు సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

గతంలోనే ఈ కేసులో సోనియా తదితరులను ఇడి విచారించిం ది. ఇప్పుడు ఆస్తుల జప్తుకు సిద్ధం అయ్యింది. ఢిల్లీ, ముంబయి, లక్నోల్లోని ఆస్తులపై ఈమేరకు నోటీసులను అతికించినట్లు ఇడి ఓ ప్రకటనలో తెలిపింది. సంబంధిత ఆస్తులను ఖాళీ చేయాలని, లేదా వాటికి వచ్చే అద్దెలను బదిలీ చేయాలని అందులో పేర్కొంది. పీఎంఎల్ఏ చట్టం కింద ఈమేరకు చర్యలు తీసుకున్నట్లు వెల్లడించింది. నేషనల్ హెరాల్డ్ పత్రికకు అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (ఏజేఎల్) ప్రచురణ కర్తగా ఉంది. కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా, రాహుల్ సహా కొందరు పార్టీ నేతలు ప్రమోటర్లుగా ఉన్న 'యంగ్ ఇండియన్ ప్రైవేట్ లిమిటెడ్' దానికి యాజమాన్య సంస్థ. కాంగ్రెస్‌కు ఏజేఎల్ బకాయి పడ్డ రూ.90 కోట్లను వసూలు చేసుకునే విషయంలో 'యంగ్ ఇండియన్'లో ఆర్థిక అవకతవకలు జరిగా యన్న ఆరోపణలపై ఈడీ దర్యాప్తు చేస్తోంది. ఇందులో భాగంగా 2023 నవంబరులో సంబంధిత స్థిరాస్తులతోపాటు ఏజేఎల్‌లో ఈక్విటీ- షేర్ల రూపంలో ఉన్న 'యంగ్ ఇండియన్'కు చెందిన రూ.90.21 కోట్లు జప్తు చేసింది. ఈ కేసులో సోనియా, రాహుల్ గాంధీలతోపాటు ప్రస్తుత కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, సీనియర్ నేత పవన్ కుమార్ బన్సల్‌లను ఈడీ ఇప్పటికే విచారించింది. వారి స్టేట్‌మెంట్లనూ రికార్డు చేసింది. తాజాగా సంబంధిత స్థిరాస్తుల స్వాధీనానికి నోటీసులు జారీ చేసింది.

## గ్రూప్ పరీక్షలపై అసత్య ఆరోపణలు

(మొదటి పేజీ తరువాయి)

అభ్యర్థులకు తీరని అన్యాయం జరిగిందన్నారు. గ్రూప్ -1 మెయిన్స్ రాసిన వారిలో 40 శాతం తెలుగు మీడియం అభ్యర్థు లు ఉన్నారని.. కానీ వారిలో ఒక్కరు కూడా టాప్ ర్యాంకులో రాలేదని తెలిపారు. ఈ మెయిన్స్ పరీక్షలను 45 కేంద్రాల్లో నిర్వహిస్తే కేవలం రెండు కేంద్రాల్లోనే 72 మంది ఎలా ట్యాప్ ర్యాంక్‌లో నిలిచారో టీ-జీపీఎస్సీ చెప్పాలన్నారు. టీ-జీపీఎస్సీ ద్వారా తెలుగు మీడియంను చిన్న చూపు చూస్తున్నారని విమర్శించారు.18, 19వ కేంద్రాల్లో అవకతవలకు జరిగాయనే అనుమానం ఉందన్నారు. ఏపీపీఎస్సీలో 6 వేల పేపర్లను దిద్దేందుకు 40 రోజుల సమయం తీసుకుంటే.. ఇప్పుడు 20 వేల పేపర్లను అతి తక్కువ సమయంలో ఎలా దిద్దారని ప్రశ్నించారు. గ్రూప్ పరీక్షల నిర్వహణే తప్పుల తడక అంటూ రాకేష్ రెడ్డి వ్యాఖ్యలు చేశారు. అయితే ఈ వ్యాఖ్యలపై టీ-జీపీఎస్సీ సీరియస్ అయ్యింది. తప్పుడు ఆరోపణలపై సమాధానం చెప్పాల్సిందే అంటూ రాకేష్ రెడ్డికి టీ-జీపీఎస్సీ పరువునష్టం దావా నోటీ-సులు జారీ చేసింది.

## కాళేశ్వరం అడవుల్లో మంటలు

- వంటలు చేసుఓవడంతోనే వ్యాప్తి
- వేలాది మొక్కలు మంటలకు ఆహుతి

**కరీంనగర్,ఏప్రిల్12:** కాళేశ్వరం ప్రాంతంలో కార్చిచ్చు మంటలు అదుపుతప్పి అడవిని కబళిస్తున్న ఘటన స్థానికంగా తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. మండలంలోని అటవీ ప్రాంతానికి ఆనుకుని ఉన్న నీలగిరి చెట్ల ప్లాంటేషన్‌లో పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. ఈ అగ్ని ప్రమాదంలో వేలాది మొక్కలు అగ్నికి ఆహుతయ్యాయి. దవానలం వ్యాప్తి కారణంగా దట్టమైన పొగ ప్రాంతమంతా కమ్మేసింది. మంటలు వ్యాపించడంతో స్థానిక గ్రామాల ప్రజలు భయంతో ఇళ్లను విడిచిపెట్టి సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. పలువురు స్థానికులు బకెట్లతో నీళ్లు చల్లి మంటలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. అయితే మంటలు తీవ్రంగా వ్యాపించడంతో వాటిని అదుపు చేయడం కష్టతరంగా మారింది. అగ్ని ప్రమాదానికి కారణంగా పర్యావరణానికి తీవ్రమైన నష్టం వాటిల్లుతోందని వనవిభాగ అధికారులు పేర్కొంటున్నారు. ప్రాథమిక సమాచారం ప్రకారం, కాళేశ్వర ఆలయానికి వచ్చిన కొంతమంది భక్తులు వంటలకోసం మంటలు వేసి, అవి పూర్తిగా ఆర్పకుండా

## హైదరాబాద్‌లో శోభాయమానంగా యాత్ర

(మొదటి పేజీ తరువాయి)

ఆనంద్ గౌలిగూడలోని శ్రీరామ మందిరానికి చేరుకుని భద్రతా ఏర్పాట్లు పర్యవేక్షించారు. అలాగే కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం నుంచి వీర హనుమాన్ శోభాయాత్ర ప్రారంభమైంది. సైదాబాద్, మాదన్నపేట మీదుగా ఈ యాత్ర కొనసాగుతుంది.హనుమాన్ జయంతిని పురస్కరించుకుని ఊరూవాడా వీరహనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. వేలాది మంది భక్త జనసందోహం నడుమ హనుమాన్ శోభాయాత్ర కన్నులపండువగా సాగుతోంది. గౌలి గూడ నుంచి తాడ్‌బండ్ హనుమాన్ ఆలయం వరకు శోభాయాత్ర సాగనుంది. ఇదిలా ఉండగా.. హనుమాన్ జయంతి సందర్భంగా పంజాబ్ కింగ్స్ ఓనర్ ప్రీతి జింటా తాడ్‌బండ్ వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. శనివారం ఉదయం తాడ్‌బండ్ హనుమాన్ ఆలయానికి వచ్చిన ప్రీతి జింటా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల్ వేదికగా సన్‌రైజర్స్‌తో పంజాబ్ కింగ్స్ తలబడనుంది. ఈ సందర్భంగా పంజాబ్ కింగ్స్ విజయాన్ని కోరుతూ ప్రీతిజింటా వీరాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. కాగా.. ఉప్పల్ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ హైదరాబాద్ తలపబడనుంది. ఈ మ్యాచ్ సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమని చెప్పుకోవాలి. ఇప్పటి వరకు ఆడిన ఐదు ఆటల్లో వరుసగా నాలుగు మ్యాచుల్లోనూ సన్‌రైజర్స్ ఓటమి బాటపట్టిన విషయం తెలిసిందే. కేవలం ఒక్క మ్యాచ్‌లోనే సన్‌రైజర్స్ టీం గెలుపొందింది. దీంతో ఈ మ్యాచ్‌ను అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న సన్‌రైజర్స్.. ఇందులో ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఉంది. ప్లేఆఫ్ ఆశలు సజీవంగా ఉండాలంటే ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ తప్పకుండా గెలిచి తీరాల్సిందే. ఇకపై జరిగే ప్రతీ మ్యాచ్ కూడా సన్‌రైజర్స్‌కు అత్యంత కీలకమే. ఇక పంజాబ్ కింగ్స్ విషయానికొస్తే... గత మ్యాచ్‌లో చైన్నై సూపర్‌కింగ్స్‌ను ఓడించింది. ఈ నేపథ్యంలోనే ప్రీతి జింటా తాడ్‌బండ్ హనుమంతుడి ఆలయాన్ని సందర్శించడం, ఆంజనేయుడి ఆశీస్సులు తీసుకోవడం చర్చనీయాంశంగా మరింది.

## వడగళ్ల వానలకు భారీగా దెబ్బతిన్న పంటలు

(మొదటి పేజీ తరువాయి)

కాలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. రుణమాఫీ కాలేదని, రైతుబంధు పడలేదనే బాధలో ఉన్నాని చెప్పారు. అసెంబ్లీలో ఈ ప్రభుత్వం చాలా గొప్పగా చెప్పింది. కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే పంటల బీమా తెస్తాం, రైతు బంధు రూ.15 వేలు ఇస్తాం, రూ.2 లక్షలు రుణమాఫీ చేస్తామన్నారు. వానకాలం రైతుబంధు పూర్తిగా ఎగ్గొట్టారు. యాసంగి సగం మందికి వేసామన్నారు ఆ సగం మందికి కూడా పూర్తిగా రైతుబంధు రాలేదు. కేసీఆర్ హయాంలో అందరికీ రైతుబంధు డబ్బులు పడ్డాయి. ఈ ప్రభుత్వం కోతలు పెట్టాలని మొత్తం సర్వే నంబర్లలో అద్దెకరం, పావు ఎకరం ఎక్కువ ఉందనే సాకుతో రైతులకు రైతుబంధు ఆపారు. రూ.9 వేల కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే రూ.4 వేల కోట్లు- మాత్రమే ఇచ్చాం అంటున్నారు. ఇంకా రూ.5 వేల కోట్లు- పంటపెట్టు-బడి సాయానికి కోతపెట్టారు. వానకాలం రూ.9 వేల కోట్లు-, ఈ యాసంగి రూ.5 వేల కోట్లు-.. మొత్తం రూ.14 వేల కోట్లు- ప్రభుత్వం రైతులకు ఎగబెట్టింది. 14 వేల కోట్లు రైతుబంధు ఎగ్గొట్టి వాటిని రుణమాఫీలో ఇచ్చినట్టు చూపిస్తున్నారు. కరోనా కష్టకాలంలో కూడా రైతులకు కేసీఆర్ రైతుబంధు ఆపలేదు. పంట బీమాకు సంబంధించి బడ్జెట్‌లో డబ్బులు పెట్టి ఒక్క రైతుకు కూడా ఇవ్వలేదు. వంట నష్టపరిహారం ఎకరానికి రూ.6 వేలు ఉంటే కేసీఆర్ రూ.10వేలకు పెంచారు. పోయిన ఎండాకాలం సిద్దిపేట జిల్లాలో 1,350 ఎకరాల్లో వడగళ్ల వానకు పంట నష్టం జరిగింది. వాటికి ఇప్పటివరకు ప్రభుత్వం పరిహారం చెల్లించలేదు. తక్షణమే పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని డిమాండ్ చేస్తున్నాం. ఆరుగాలం కష్టం చేసిన రైతులకు నోటికాడి బుక్క కొట్టినట్టు- అయింది. నంగునూరు మండలంలో 11 గ్రామాల్లో దాదాపు 5,300 ఎకరాల్లో పంట నష్టం జరిగినట్టు- గుర్తించాం. ఒక సిద్దిపేట జిల్లాలోనే 10 వేల ఎకరాలు పంట నష్టం జరిగిందని అంచనా. 2500 ఎకరాల హార్టికల్చర్ పంటలు కూడా నష్టపోయాయి. ఇన్‌పుట్ సబ్సిడీతోపాటు యాసంగి రైతుబంధు కూడా వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నారు. రైతు బీమా విషయంలో కూడా ప్రభుత్వ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. చాలామంది చనిపోయిన రైతులకు రైతు బీమా అందడం లేదు. వెంటనే చనిపోయిన రైతు కుటు-ంబాలకు రైతు బీమా డబ్బులను విడుదల చేయాలి. కేసీఆర్ ప్రభుత్వంలో అనేక విత్తనాలు సబ్సిడీ కింద ఇచ్చేవారు. కందులు, పెసర్లు, వరి లాంటి విత్తనాలను సబ్సిడీ కింద ప్రభుత్వం అందించేది. ప్రభుత్వం సబ్సిడీ కింద విత్తనాలను అందుబాటు-లో పెట్టి రైతులకు సకాలంలో అందించాలని కోరుతున్నాం. పంట నష్టపోయిన రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీతో పాటు వచ్చే వానకాలానికి విత్తనాలు ఉచితంగా ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కౌలు రైతుల గురించి ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదు. కౌలు రైతుకు రైతుబంధు ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పుడు ఎందుకు మాట్లాడటం లేదు. ఇటు- రైతు బంధు రాక ఇన్పుట్ సబ్సిడీ రాక కౌలు రైతులు ఇబ్బంది పడుతున్నారు. తక్షణమే వడగండ్ల వానకు పంట నష్టపోయిన కౌలు రైతులకు కూడా ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.

## 3 నెలల్లోగా బిల్లులు ఆమోదించాల్సిందే

- మంత్రిమండలి నిర్ణయాలు గవర్నర్ గౌరవించాలి
- సుప్రీం తీర్పుతో 10బిల్లులపై తమిళనాడు గెజిట్ విడుదల



**న్యూఢిల్లీ,ఏప్రిల్12:**రాష్ట గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతికి నిర్దిష్ట టైమ్‌లైన్ విధిస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. గవర్నర్లు పంపే బిల్లులపై రాష్ట్రపతి 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాల్సిందేనని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమిళనాడుకు అసెంబ్లీ ఆమోదించిన 10 బిల్లులను రాష్ట్ర గవర్నర్ ఆర్ఎన్ రవి ఆపి ఉంచడంపై నాలుగు రోజుల క్రితం సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేంది. ఇది రాజ్యాంగ విరుద్ధమని పేర్కొంటూ ఆ బిల్లులకు క్లియరెన్స్ ఇచ్చింది. ఏదైనా బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం నిలిపి ఉంచాల్సి వస్తే గవర్నర్ తీసుకోవాల్సిన అత్యధిక గడువు నెలరోజులు మాత్రమేనని తీర్పు ఇచ్చింది. 415 పేజీలతో కూడిన పూర్తి తీర్పును శుక్రవారం రాత్రి 10.54 గంటలకు సుప్రీంకోర్టు వెస్‌సైట్‌లో ఉంచారు. కాగా, గవర్నర్లు పంపే బిల్లుపై రాష్ట్రపతి మూడు నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ ఆర్ మహదేవన్‌లో కూడిన ధర్మాసం తాజాగా తీర్పునిచ్చింది. ఏదైనా జాప్యం జరిగితే రాష్ట్రపతి భవన్ అందుకు కారణాలను రాష్ట్రాలకు వివరించాలని, నిర్దేశిత గడువులోగా రాష్ట్రపతి నుంచి స్పందన లేకుండా రాష్ట్ర ప్రభుత్వాలు మాండమస్ రిట్ పిటిషన్ దాఖలు చేయవచ్చని సుప్రీంకోర్టు సూచించింది. రాజ్యాంగంలోని 200వ అధికారణ ప్రకారం మంత్రిమండలి సలహా సూచనల మేరకు గవర్నర్లు తప్పనిసరిగా వ్యవహరించాల్సి ఉంటుందని, రెండోసారి సమర్పించిన బిల్లును రాష్ట్రపతి ఆమోదం కోసం రిజర్వ్ చేసే అధికారం గవర్నర్లకు లేదని మార్చి 8న ఇచ్చిన తీర్పులో సుప్రీం ధర్మాసనం తెలిపింది. నిర్దిష గడువులోగా గవర్నర్ చర్య తీసుకోకుంటే గవర్నర్ చర్య జ్యుడిషియల్ స్క్రూటినీని ఎదుర్కోవలిసి వస్తుందని హెచ్చరించింది. కాగా, గవర్నర్ తొక్కిపెట్టిన 10 బిల్లులకు సుప్రీంకోర్టు గ్రీన్‌సిగ్నల్ ఇవ్వడంతో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పది చట్టాలను నోటిఫై చేసింది. ఇందుకు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమోదం లేకుండా రాష్ట్ర ప్రభుత్వం 10 చట్టాలను నోటిఫై చేయడం రాజ్యాంగ చరిత్రలో ఇదే మొదటిసారి. శాసన సభ ఆమోదించిన బిల్లులను గవర్నర్ సమ్మతించకపోవడం, పునఃపరిశీలనకు కూడా పంపకపోవడంపై తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించగా, గవర్నర్ తీరును అత్యున్నత న్యాయస్థానం తప్పుపడుతూ ఆ 10 బిల్లులకు మార్చి 8న క్లియరెన్స్ ఇచ్చింది. ఈ క్రమంలో దేశ చరిత్రలో తొలిసారి రాష్ట్రపతి, గవర్నర్ అనుమతి లేకుండా 10 బిల్లులు ఆమోదం పొందాయి. తమిళనాడుకు చెందిన పెండింగ్ బిల్లులు ఆమోదించినట్లుగా ఇటీవల దేశ సర్వోన్నత న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది. తాజాగా తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రపతి, గవర్నర్ ఆమెదం లేకుండానే 10 చట్టాలను నోటిఫై చేసింది. ఈ మేరకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. రాజ్యాంగ చరిత్రలో ఇలా జరగడం ఇదే తొలిసారి. అసెంబ్లీ ఆమోదం తెలిపిన బిల్లులను గవర్నర్ తన దగ్గరే ఉంచుకున్నారని.. దీనికి ఎలాంటి సమాధానం ఇవ్వలేదని ఆరోపిస్తూ స్టాలిన్ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. వెనక్కి పంపిన బిల్లులను తిరిగి పంపితే.. రెండోసారి

## అంబేద్కర్‌ను గౌరవించిన ఘనత బిజెపిదే

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ స్వలాభం కోసం సవరణలు జరిగాయి. నరేంద్ర మోడీ కాలంలో జరిగిన 22 సవరణలు సామాజిక న్యాయం దృష్టిలో పెట్టు-కుని చేసినవే. డీకే శివకుమార్ ముస్లిం మైనారిటీ-లకు 4??? అదనపు రిజర్వేషన్ ఇవ్వడానికి రాజ్యాంగాన్ని మార్చేస్తాం అన్నారు. శివకుమార్‌కు రాజ్యాంగం పట్ల ఉన్న గౌరవం ఇదేనా.. మీకోసం మార్చేస్తారా?' అని మండిపడ్డారు. అంబేద్కర్ జయంతి వేడుకలు రేపటి నుంచి 25వ తేదీ వరకూ జరపాలని నిర్ణయం తీసుకున్నాం. అంబేద్కర్ ఆశయాలను గ్రామగ్రామాలకూ తీసుకెళ్ళాలని నిర్ణయించారు. బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారనే కాంగ్రెస్ దుష్ప్రచారం వల్ల వచ్చిన అనుమానాలు లేకుండా చేయడానికే ఈ వేడుకలు. అంబేద్కర్‌ను ఓడించాలని నెహ్రూ అప్పట్లో ఆదేశించారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ రాజ్యాంగానికి తూట్లు-పొడిచింది. మోడీ దేశ అభివృద్ధి కోసం రాజ్యాంగ సవరణలు చేశారు. పార్టీ అధికారం కోసం ఏనాడూ బీజేపీ రాజ్యాంగ సవరణలు చేయలేదు. మోడీ నాయకత్వంలో దేశ అభివృద్ధి ధ్యేయంగా అంబేద్కర్ స్ఫూర్తితో ముందుకు వెళుతున్నది బీజేపీ. ఎన్డీఏ ప్రభుత్వ కృషిని గురించి ప్రజలకు తెలిసేలా చేయడం, అంబేద్కర్ స్ఫూర్తి తెలిపేలా చేయడం మా ధ్యేయం' అని ఎంపీ డీకే అరుణ పేర్కొన్నారు.


## అమెరికా-చైనా దేశాల మధ్య సుంకాల యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

బంగారం రికార్డు స్థాయి ధర రూ.లక్ష మార్క్‌ని చేరుకునేందుకు కేవలం రూ.4,500 దూరంలో ఉన్నది. ఈ క్రమంలో జవేరి బజార్‌లో రీసైకిల్ చేసిన బంగారం అమ్మకాలు, కొనుగోళ్లు పెరిగా యి. బంగారం ధర రికార్డు స్థాయిలో ఉండడంతో ప్రస్తుతానికి ఆభరణాల కొనుగోళ్లు జరగడం లేదని వ్యాపారులు చెప్పారు. పెళ్లిళ్ల సీజన్ కారణంగా 80శాతం మంది వినియోగదారులు రీసైకిల్ చేసిన బంగారాన్ని అంటే.. పాత ఆభరణాలను కొత్తగా తయారు చేయించుకుం టున్నారని చెప్పారు. పాత బంగారాన్ని అమ్మి దాని స్థానంలో కొత్త ఆభరణాలను కొనుగోలు చేస్తున్నట్లు- చెప్పారు. కస్టమర్లు బంగారు నాణేలు, గతంలో కొనుగోలు చేసిన బంగారాన్ని విక్రయిస్తూ ఆభరణాలుగా మార్చుకుంటున్నారన్నారు. ఇంత ఎక్కువ ధరలు ఉన్నా.. 5శాతం వరకు కొత్త కొనుగోళ్లు జరుగుతున్నాయన్నారు. ఇందులో అధిక ఆదాయవర్గం మాత్రమే షాపింగ్ చేస్తున్నట్లుగా కనిపిస్తుందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. వెండితో చేసిన చిన్న వస్తువులను కొనుగోలు చేస్తున్నారని.. ఇందులో బహుమతులుగా ఇచ్చే కాళ్ల పట్టీలు, తేలికపాటిక వస్తువులకు 10శాతం వరకు డిమాండ్ ఉంటుందని చెప్పారు. ప్రస్తుతానికి, వినియోగదారులు బంగారం కొనడానికి ముందు కొంచెం ఓపికపట్టాలని.. పెట్టుబడి పెట్టాలనుకుంటే సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా గోల్డ్ ఈటీఎఫ్‌లో పెట్టుబడి పెట్టాలన్నారు. ఎందుకంటే బంగారం ఖరీదైందని.. ప్రస్తుతం దాన్ని భౌతికంగా కాకుండా ప్రణాళికాబద్ధంగా కొనుగోలు చేయాలని చెప్పారు. అమెరికా -చైనా మధ్య పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తత, సుంకాల ఆందోళనల కారణంగా ఇటీ-వల కొద్దిరోజులు ధరలు పతనమయ్యాయి. కానీ, తాజాగా అంతర్జాతీయ మార్కెట్‌లో పసిడి ధర రికార్డు స్థాయిలో 3200 డాలర్లకు చేరింది. రాబోయే రోజుల్లోనూ పసిడి, వెండి ధరలు సైతం పెరగడం ఖాయమని మార్కెట్ వర్గాలు పేర్కొంటు-న్నారు. అనిశ్చితి వాతావరణంలో భౌతికంగా బంగారం కొనుగోలు చేయకుండా.. సురక్షితమైన పెట్టు-బడుల్లో ఒక-టైన గోల్డ్ ఈటీ-ఎఫ్ ద్వారా పెట్టు-బడులను ఎంచుకోవచ్చని మార్కెట్ నిపుణులు సూచిస్తున్నారు.


## విజయశాంతి దంపతులకు బెదిరింపులు

- చంద్రకిరణ్‌పై ఫిర్యాదుతో పోలీస్ కేసు నమోదు



**హైదరాబాద్,ఏప్రిల్12:** కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులకు బెదిరింపులు వచ్చాయి. ఈ ఘటనపై బంజారాహిల్స్ పోలీసుస్టేషన్‌లో విజయశాంతి భర్త శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదు చేశారు. 4 ఏళ్ల క్రితం చంద్రకిరణ్‌రెడ్డి తమను సంప్రదించి, సోషల్ మీడియాలో కంటె-ట్ క్రియేటర్‌గా తనను తాను పరిచయం చేసుకున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. విజయశాంతి వద్ద సోషల్‌మీడియా హ్యాండ్లర్‌గా అవకాశం ఇవ్వాలని కోరినట్లు వివరించారు. చంద్రకిరణ్‌రెడ్డి మాతో కలిసి పనిచేస్తూ తన సొంత వ్యాపారాన్ని బలపరుచుకున్నారు. స్వలాభం కోసం మా పేరును వాడుకున్నారు. అతని పనితీరు నచ్చకపోవడంతో చంద్రకిరణ్ సేవలను వినియోగించుకోలేదు. మేం భాజపాలో ఉన్నప్పుడు అతడితో పరిచయం ఏర్పడింది. ఆ పార్టీలో ఎదిగేందుకు చంద్రకిరణ్ మమ్మల్ని వాడుకున్నారు. భాజపాలో నుంచి బయటకు వచ్చాక అతడి నుంచి మెసేజ్ వచ్చింది. పెండింగ్‌లో ఉన్న నగదు చెల్లింపులు చేయగలరా అని అందులో ఉంది. ఈక్రమంలో మావద్ద బకాయిలు ఏమీ లేవని సమాధానమిచ్చాం. అయితే ఏప్రిల్ 6న చంద్రకిరణ్‌రెడ్డి బెదిరింపు సందేశం పంపాడు. బకాయిలు తీర్చకుంటే మీరు శత్రువులు అవుతారని మెసేజ్ చేశాడు. ఆమోదయోగ్యం కాని రీతిలో సందేశాలు ఉన్నాయి. చంద్రకిరణ్‌రెడ్డిపై చర్యలు తీసుకోవాలని శ్రీనివాస ప్రసాద్ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈమేరకు వివిధ సెక్షన్ల కింద ఆయనపై కేసు నమోదు చేశారు. మీ ఇద్దరినీ చంపేస్తా - రోడ్డుకీడుస్తా అని కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి దంపతులను బెదిరిస్తున్న వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులకు విజయశాంతి దంపతులు ఇచ్చిన ఫిర్యాదుతో ఈ విషయం వెలుగుచూసింది. అయితే చంద్రశేఖర్ పనితీరు నచ్చకపోవడం, సరైన ఫలితాలు రాకపోవడంతో శ్రీనివాస ప్రసాద్ అతడిని ఆఫీసు నుంచి పంపించేశారు. కొన్నాళ్లు సైలెంట్‌గా ఉన్న చంద్రశేఖర్.. ఇటీవల శ్రీనివాస్ ప్రసాద్‌కు మెసేజ్ చేశాడు. డబ్బులు ఎప్పుడిస్తారంటూ నిలదీశాడు. కాంట్రాక్ట్ కుదుర్చుకోకుండానే డబ్బులు ఎలా ఇస్తామని ఆయన అడగ్గా అసభ్యంగా దూషించాడు. ఏదైనా ఉంటే ఆఫీసుకి వచ్చిన మాట్లాడాలని ఆయన చెప్పగా తాను రానని చెప్పాడు. మరోవైపు ... తనకు డబ్బులు ఇవ్వాలంటూ విజయశాంతి భర్తకు చంద్రశేఖర్ మెసేజ్‌లు, మెయిల్స్ పంపుతూ వేధించసాగాడు. వాటికి శ్రీనివాస్

## వాయు కాలుష్య విశ్వరూపాన్నిచెప్పే తాజా రిపోర్టు



**హైదరాబాద్** :విస్మయానికి గురి చేసే రిపోర్టు ఒకటి బయటకు వచ్చింది. వాయు కాలుష్యం గురించి తరచూ వింటూ ఉంటాం. దీని తీవ్రత గురించి తెలిసింది తక్కువన్న విషయం తాజా రిపోర్టులో పేర్కొన్న అంశాల్ని చదివినప్పుడు అర్థమవుతుంది. వాయు కాలుష్యం ఎంత అపాయకరమన్న విషయంతో పాటు.. ఇది మనిషి ఆరోగ్యం మీద ఎంతటి దారుణ ప్రభావాన్ని చూపుతుందో వెల్లడైంది. చివరకు ఈ వాయు కాలుష్యం గర్భస్థ శిశువుల్ని విడిచి పెట్టటం లేదన్న విషయాన్ని హైదరాబాద్ కు చెందిన వైద్యురాలు కంచన్ తన పరిశోధనలో గుర్తించారు.వాయుకాలుష్యం పెద్దల్ని మాత్రమే కాదు.. గర్భంలోని శిశువుల్ని కూడా విడిచిపెట్టటం లేదని.. దీని ప్రభావం చాలా ఎక్కువగా ఉంటుందన్న విషయం వెలుగు చూసింది. వాయు కాలుష్యం కారణంగా నవజాత శిశువులు అనేక అనారోగ్య సమస్యల్ని ఎదుర్కొంటున్నారని.. తల్లి గర్భం నుంచి బయటకు రాగానే ఇబ్బందులు పడుతున్నట్లుగా పేర్కొన్నారు. రిపోర్టులో పేర్కొన్న అంశాల్ని చూస్తే..– గడిచిన ఐదేళ్లలో హైదరాబాద్ లో ఆస్థమాతో పుట్టే పిల్లల సంఖ్య ఏకంగా 20 శాతం పెరిగింది. తక్కువ బరువుతో పుడుతున్న పిల్లల సంఖ్య 15 శాతం పెరిగింది.– కార్బన్ డయాక్సైడ్.. నైట్రోజన్ ఆక్సైడ్ లాంటి హానికరమైన ఉద్గారాలు కలిసిన కలుషిత గాలిని గర్భిణులు పీల్చటం వల్ల పిల్లలు తక్కువ బరువుతో పుట్టటం.. ఆస్థమా బారిన పడుతున్నారు.– గర్భిణులు కాలుష్యం బారిన పడితే కడుపులో ఉండే శిశువు శ్వాసకోశ అవయవాల ఎదుగుదల సరిగా ఉండట్లేదు. ఆసుపత్రులకు వచ్చే పిల్లల్లో 50 శాతం మందికి శ్వాసకోశ సమస్యలు ఏర్పడుతున్నాయి.– 30–40 శాతం పిల్లలకు అలర్జీ.. అస్థమా.. గురక.. అలర్జీ రినైటిస్ వంటి జబ్బులు ఉంటున్నాయి.

## ఏపీ సర్కార్ గుడ్ న్యూస్.. ఆక్వా రైతులకు పండుగే



**అమెరికా:**అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల్ని పెంచడంతో ఎగుమతులు నిలిచి పోయి సంక్షోభంలో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్‌లోని ఆక్వా రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ముఖ్యంగా రొయ్యల రైతులు ఎదుర్కొంటున్న కష్టాలను దృష్టిలో ఉంచుకుని వారి విజ్ఞప్తి మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. రొయ్యల మేత ధరను తగ్గించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవడంతో రైతులకు భారీ ఊరట లభించనుంది. ఈ మేరకు రొయ్యల మేత తయారీదారుల సంఘం అధికారికంగా ప్రకటన విడుదల చేసింది.పూర్తి వివరాల్లోకి వెళితే... అమెరికాకు రొయ్యల ఎగుమతులు నిలిచిపోవడంతో ఆంధ్రప్రదేశ్‌లోని లక్షలాది మంది ఆక్వా రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్లిష్ట పరిస్థితుల్లో రొయ్యల సాగు ఖర్చును తగ్గించేందుకు రొయ్యల మేత ధరను తగ్గించాలని రైతులు ప్రభుత్వాన్ని వేడుకున్నారు. రైతుల విజ్ఞప్తిని సానుకూలంగా పరిగణించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించింది. రొయ్యల మేత తయారీదారులతో చర్చలు జరిపి ధరలు తగ్గించేందుకు వారిని ఒప్పించింది.ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రొయ్యల మేత తయారీదారుల సంఘం అధ్యక్షుడు బీద మస్తాన్ రావు కీలక ప్రకటన చేశారు. రాష్ట్రంలో రొయ్యల మేత ధరను కిలోకు ఏకంగా 4 రూపాయల చొప్పున తగ్గిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ నిర్ణయంతో రాష్ట్రంలోని రొయ్యల రైతులు ఇకపై కొనుగోలు చేసే ప్రతి కిలో మేతపై 4 రూపాయలు ఆదా చేసుకోనున్నారు. ఎగుమతులు నిలిచిపోయి ఇబ్బందులు పడుతున్న తరుణంలో ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య రైతులకు నిజంగా ఊరటనిచ్చే అంశం.అమెరికాకు ఎగుమతుల విషయంలో ఇప్పట్లో స్పష్టత వచ్చే అవకాశం లేకపోవడంతో, రాష్ట్రంలోని రొయ్యల రైతులు దేశీయంగా ఇతర రాష్ట్రాలకు ఎగుమతులు చేసుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ సమయంలో రొయ్యల మేత ధర తగ్గడం వారికి మరింత ఊతమిస్తుంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆక్వా రంగంలోని రైతులకు ఒక పెద్ద ఊరటగా చెప్పుకోవచ్చు.

## హరిద్వార్ 23 మంది ఖైదీలకు హెచ్ఐవి.. జైలులో అది ఎలా సోకుతుంది

**ఉత్తరాఖండ్** :జైలు అనేది నేరాలు చేసిన వారిని శిక్షించే స్థలం. కానీ, అక్కడ కూడా ఖైదీలకు అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. ముఖ్యంగా, హెచ్ఐవి వంటి ప్రాణాంతక వ్యాధులు జైళ్లలో వ్యాప్తి చెందే అవకాశం ఉంది. ఉత్తరాఖండ్‌లోని జైళ్లలో హెచ్ఐవి ఎయిడ్స్ కేసులు వేగంగా పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. హరిద్వార్ జైలులో 23 మంది ఖైదీలకు హెచ్ఐవి పాజిటివ్ నిర్ధారణ కావడంతో ఈ విషయం వెలుగులోకి వచ్చింది. అసలు జైళ్లలో ఖైదీలకు హెచ్ఐవి ఎలా సోకుతుంది? హెచ్ఐవి సోకిన ఖైదీలకు ఎలాంటి సౌకర్యాలు లభిస్తాయి? ఈ ప్రశ్నలకు సమాధానాలు తెలుసుకుందాం.ఉత్తరాఖండ్‌లోని జైళ్లలో హెచ్ఐవి ఎయిడ్స్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. హల్ద్వానీ వైద్యులు, ఆరోగ్య శాఖ ఈ సమాచారాన్ని అందించారు. హరిద్వార్ జైలులో 23 మంది ఖైదీలకు హెచ్ఐవి పాజిటివ్ నిర్ధారణ అయింది.




ఈ నేపథ్యంలో ఖైదీల ఆరోగ్య నివేదికను జిల్లా మెజిస్ట్రేట్ కోరారు. జైళ్లలో ఖైదీలకు హెచ్ఐవి ఎలా సోకుతుందో తెలుసుకుందాం.జైళ్లలో హెచ్ఐవి వ్యాప్తికి కారణాలుజైళ్లలో ఖైదీలకు హెచ్ఐవితో సహా అనేక వ్యాధులను పరీక్షించడం జరుగుతుంది. సమయానుసారంగా ఈ పరీక్షలు నిర్వహిస్తారు. గత కొన్నేళ్లుగా సాధారణ పరీక్షల కారణంగా దాదాపు 23 కేసులు నమోదయ్యాయి. హెచ్ఐవి పాజిటివ్ ఖైదీలలో చాలా మంది 20–30 సంవత్సరాల వయస్సు గలవారు, వారికి మాదకద్రవ్యాల వ్యసనం ఉంది. హెచ్ఐవి సోకిన వ్యక్తి ఒకే సిరంజిని మాదకద్రవ్యాల కోసం ఉపయోగించి, అదే సిరంజిని మరొక ఖైదీ ఉపయోగిస్తే హెచ్ఐవి వ్యాప్తి చెందుతుంది. జైలులో హెచ్ఐవి పాజిటివ్ ఖైదీతో రక్షణ లేకుండా లైంగిక సంబంధం పెట్టుకుంటే కూడా హెచ్ఐవి వ్యాప్తి చెందుతుంది.హెచ్ఐవి సోకిన ఖైదీలకు సౌకర్యాలుహెచ్ఐవి ఎయిడ్స్ సోకిన ఖైదీలను ఇతర ఖైదీలతో ఉంచరు. వారిని ప్రత్యేక బ్యారక్‌లో ఉంచుతారు. అలాంటి ఖైదీలకు సరైన సంరక్షణ,చికిత్స అందిస్తారు. హెచ్ఐవిని నియంత్రించే యాంటీరెట్రోవైరల్ థెరపీ వంటి మందులు ఇస్తారు. కొన్ని జైళ్లలో వైద్య సిబ్బంది మంచిగా ఉంటారు. కాబట్టి ఖైదీలకు సరైన సమయంలో సరైన చికిత్స అందుతుంది.

# పదేళ్లలో గులాబీ సర్కారు వేలం వేసింది ఎన్ని ఎకరాలంటే



**గచ్చిబౌలి** :కంచ గచ్చిబౌలిలో టీజీఐఐసీ (తెలంగాణ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ)కు చెందిన 400 ఎకరాల భూముల్ని అమ్మే విషయంలో జరుగుతున్న రచ్చ తెలిసిందే. ఈ భూముల వేలాన్ని అడ్డుకునేందుకు విపక్ష బీఆర్ఎస్ చేస్తున్న ప్రయత్నాలు అన్ని ఇన్ని కావు. ఒకవేళ ఈ భూముల్ని ప్రభుత్వం వేలం వేస్తే.. తర్వాత తాము అధికారంలోకి వచ్చిన తర్వాత వేలాన్ని రద్దు చేస్తామని.. అందుకే వాటి జోలికి ఏ సంస్థ రావొద్దంటూ బీఆర్ఎస్ కీలక నేత కేటీఆర్ చేసిన హెచ్చరిక పెను సంచనలంగా మారింది.తెలంగాణలో ఈ తరహా హెచ్చరికలు ఇదే తొలిసారి. కేటీఆర్ వార్నింగ్ కొత్త చర్చకు తెర తీసినట్లైంది. పదేళ్ల కేసీఆర్ సర్కారులో ఇదే సంస్థకు చెందిన భూముల్ని వేలం వేశారా? వేస్తే ఎంత వేశారు? ఎంత ఆదాయం వచ్చింది? లాంటి ప్రశ్నలు తెర మీదకు వస్తున్నాయి. ఇదే సమయంలో టీజీఐఐసీ యాజమాన్యంలో ఉన్న భూములు ఎన్ని అన్న అంశంపైనా చర్చ జరుగుతోంది.ఈ ప్రశ్నలకు సమాధానాలు వెతికినప్పుడు వచ్చే సమాచారం ఆసక్తికరంగానే కాదు.. ఆశ్చర్యానికి కలిగించేలా ఉండటం విశేషం. దేశంలోనే అత్యధిక పారిశ్రామిక ల్యాండ్ బ్యాంక్ ఈ సంస్థ సొంతంగా చెప్పొచ్చు. దేశంలోని ఇతర సంస్థలతో పోలిస్తే.. టీజీఐఐసీ వద్ద అత్యధికంగా 1.5 లక్షల ఎకరాల ల్యాండ్ బ్యాంక్ ఉన్నట్లుగా తేలింది. ల్యాండ్ బ్యాంక్ పరంగా చూస్తే తెలంగాణ తర్వాత స్థానంలో మహారాష్ట్ర వద్ద 48,437 ఎకరాలు.. తమిళనాడు వద్ద 48,198 ఎకరాలు ఉన్నాయి. తర్వాతి స్థానాల్లో ఏపీ.. గుజరాత్..కర్ణాటక.. ఉత్తరప్రదేశ్.. రాజస్తాన్.. మధ్యప్రదేశ్.. హర్యానా రాష్ట్రాల పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థల వద్ద గణనీయమైన ల్యాండ్ బ్యాంక్ ఉన్నట్లుగా చెప్పొచ్చు.ఇక.. టీజీఐఐసీ వద్ద ఉన్న భూముల్ని పదేళ్ల కేసీఆర్ సర్కారు అమ్మిందా? అంటే.. ఎందుకు అమ్మలేదన్న సమాధానం వెంటనే వస్తుంది. నిధులు అవసరమైన ప్రతిసారీ పారిశ్రామిక అభివృద్ధి పేరుతో వేలం వేసిన వైనం కనిపిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం ఏర్పడిన గులాబీ సర్కారు తాను పాలించిన మొత్తం పదేళ్ల కాలంలో (తొమ్మిదిన్నరేళ్లు అనుకోండి) టీజీఐఐసీ భూముల వేలం ప్రక్రియ ద్వారా సమకూర్చుకున్న ఆదాయం అక్షరాల రూ.21వేల కోట్లుగా చెప్పాలి.టీజీఐఐసీ సంస్థ కొన్నిసార్లు సొంతంగా.. మరికొన్ని సందర్భాల్లో హెచ్ఎండీఏ తో కలిసి భూముల వేలాన్ని వేసింది. 2014 నుంచి 2023 మధ్య కాలంలో ఈ సంస్థలు వివిధ సందర్భాల్లో 811 ఎకరాల్ని వేలం వేసింది. ఇందులో కొన్ని ప్రైవేటు సంస్థలకు కేటాయింపులు జరిపింది. కోకాపేట.. ఖానామెట్ లో భూముల్ని వేలం ద్వారా కేసీఆర్ సర్కారు అప్పట్లో రూ.10వేల కోట్లు సమకూర్చుకోవటం తెలిసిందే.

ఇదే బాట పట్టింది రేవంత సర్కారు. కంచ గచ్చిబౌలి సర్వే నెంబరు 25(పి)లో ఉన్న 400 ఎకరాల్ని తనఖా పెట్టిన సర్కారు రూ.10వేల కోట్ల రుణ సమీకరణ చేపట్టింది. రైతు భరోసా ఇచ్చేందుకు ఈ నిధుల్ని ఖర్చు చేయనున్నట్లుగా ప్రకటించింది. ఆ తాకట్టులో ఉన్న భూముల్ని డెవలప్ చేసి వేలం ద్వారా రూ.20 వేల నుంచి రూ.30వేల కోట్ల మేర నిధులు సమకూర్చుకోవాలన్న ఆలోచన చేసింది. దీనికి అడ్డుకట్ట వేసేందుకు జరిగిన పోరాటం గురించి అందరికి తెలిసిందే. ఇక్కడో పాయింట్ ప్రస్తావించాలి. పదేళ్ల పాలనలో 811 ఎకరాల్ని ఎలాంటి వివాదం తెర మీదకు రాకుండా అమ్మేసిన కేసీఆర్ సర్కారు.. అందుకు భిన్నంగా రేవంత్ సర్కారు వేలాన్ని అడ్డుకుంటున్న తీరు.. ఉండలేం.


# 2025లో ఎలాన్ మస్క్‌కు రూ. 10.1 లక్షల కోట్ల నష్టం

**అమెరికా:**టెస్లా సీఈఓ ఎలాన్ మస్క్‌కు 2025 సంవత్సరం ఆర్థికంగా కలిసి రాలేదు. బ్లూమ్‌బెర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం, ఈ సంవత్సరం ప్రారంభం నుండి ఆయన తన నికర విలువలో ఏకంగా 121 బిలియన్ డాలర్లకు పైగా నష్టపోయారు. ఇది మన భారతీయ కరెన్సీలో సుమారుగా రూ. 10.1 లక్షల కోట్లకు సమానం. ప్రపంచంలోని టాప్ 10 అత్యంత ధనవంతుల జాబితాలో ఈ ఏడాది అత్యధికంగా నష్టపోయిన వ్యక్తిగా మస్క్ నిలిచారు.ఈ భారీ నష్టం ఉన్నప్పటికీ ఏప్రిల్ 10 నాటికి అంచనా వేసిన 311 బిలియన్ డాలర్ల నికర విలువతో ఎలాన్ మస్క్ ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడిగా కొనసాగుతున్నారు. అయితే ఆయన సంపద వేగంగా క్షీణిస్తుండటం గమనార్హం.ఇతర బిలియనీర్లు కూడా ఈ కాలంలో నష్టాలను చవిచూశారు. అమెజాన్ అధినేత జెఫ్ బెజోస్ 36.5 బిలియన్ డాలర్లు, మెటా సీఈఓ మార్క్ జుకర్‌బర్గ్ 13.9 బిలియన్ డాలర్లు , మైక్రోసాఫ్ట్ సహ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ 2.57 బిలియన్ డాలర్లు నష్టపోయారు. అయితే ఈ నష్టాలు మస్క్ నష్టంతో పోలిస్తే చాలా తక్కువగా ఉన్నాయి.ఎలాన్ మస్క్ ఇంత భారీగా



నష్టపోవడానికి ప్రధాన కారణం టెస్లా కంపెనీ షేర్ల విలువ గణనీయంగా పడిపోవడమే. కంపెనీ పనితీరుపై పెట్టుబడిదారులు ఆందోళన చెందడం.. అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న అస్థిరత్వం దీనికి ముఖ్య కారణాలుగా తెలుస్తున్నాయి.ఒక్క మూడు రోజుల వ్యవధిలోనే, ప్రపంచంలోని టాప్ 10 అత్యంత ధనవంతులు కలిసి మొత్తం 172 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోయారు. ఇందులో ఎలాన్ మస్క్ ఒక్కరే 35 బిలియన్ డాలర్ల నష్టాన్ని చవిచూడటం ఆయన ఆర్థిక పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది.మస్క్ సంపదలో ఎక్కువ భాగం ఆయనకు టెస్లా, స్పేస్‌ఎక్స్ వంటి ప్రముఖ కంపెనీలలో ఉన్న వాటాల ద్వారా వచ్చింది. ఆయన నికర విలువ డిసెంబర్ 2024లో అత్యధికంగా 400 బిలియన్ డాలర్లకు పైగా చేరుకుంది. అయితే, అప్పటి నుండి ఆయన సంపద క్రమంగా తగ్గుతూ వస్తోంది.ఇటీవల కాలంలో అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో ఆయనకున్న సంబంధాలు.. ఫెడరల్ ప్రభుత్వంతో ఆయన చేస్తున్న సహకారం కొంతమంది పెట్టుబడిదారులలో ఆందోళన కలిగిస్తోంది. మస్క్ తన దృష్టిని టెస్లాపై నుండి మరల్చి రాజకీయాలపై కేంద్రీకరిస్తున్నారనే భయం వారిలో నెలకొంది.దీనికి తోడు, ఇటీవల టెస్లా కంపెనీకి చెందిన కొన్ని సౌకర్యాలపై జరిగిన విధ్వంసం.. కాల్పుల ఘటనలు ఆందోళనలను మరింత పెంచాయి. ఈ ఘటనలపై అధికారులు రాజకీయ కోణంలో కూడా దర్యాప్తు చేస్తున్నారు.ప్రస్తుతానికి, టెస్లా షేర్ల విలువ క్షీణించడం కొనసాగుతోంది. ఇది ఎలాన్ మస్క్ యొక్క వ్యక్తిగత సంపదపై మరింత ప్రతికూల ప్రభావాన్ని చూపుతోంది. రానున్న రోజుల్లో ఆయన ఆర్థిక పరిస్థితి ఎలా ఉంటుందో వేచి చూడాలి.

# ఫ్యాక్ట్ చెక్ తిరుమల గోశాలలో గోవుల మరణం.. ప్రచారంలో నిజమెంత



**తిరుమల:**తిరుమల పుణ్యక్షేత్రం ఎల్లప్పుడూ రాజకీయ వివాదాలకు కేంద్రంగా నిలుస్తూ వస్తోంది. హిందూ సమాజంలో అత్యంత పవిత్ర స్థలమైన తిరుమలను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించడం సరైనది కానప్పటికీ, గతంలో అనేక సందర్భాల్లో ఇది జరిగింది. ముఖ్యంగా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడును లక్ష్యంగా చేసుకుని ఇలాంటి ప్రయత్నాలు జరిగాయి. ఒకప్పుడు సంచలనం సృష్టించిన పింక్ డైమండ్ వివాదం తరువాత, ఇప్పుడు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) గోశాల సమస్యను తెరపైకి తీసుకువచ్చింది. ఈరోజు ఉదయం వైసీపీ తన అధికారిక ట్విట్టర్ ఖాతా ద్వారా కొన్ని ఫోటోలను విడుదల చేసింది. తిరుమలలోని గోశాలలో వందకు పైగా ఆవులు మరణించాయని ఆ పార్టీ ఆరోపించింది. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ దుస్థితి నెలకొందని వైసీపీ పేర్కొంది. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకే వైసీపీ ఈ వ్యూహాన్ని అమలు చేస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.అయితే టీటీడీ వెంటనే ఈ ఆరోపణలను ఖండించింది. కొద్దిసేపటి తర్వాత టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ట్వీట్ చేస్తూ "టీటీడీ గోశాలల్లో ఆవులు మరణించాయని సోషల్ మీడియాలో జరుగుతున్న నిరాధారమైన.. దుష్ప్రచారాన్ని నేను తీవ్రంగా ఖండిస్తున్నాను. ఈ ఆరోపణల్లో ఎలాంటి నిజం లేదు. టీటీడీ వాస్తవాలను స్పష్టం చేసింది. వైసీపీ ప్రజలను తప్పుదోవ పట్టించడానికి.. రెచ్చగొట్టడానికి చేస్తున్న ఈ తప్పుడు కథనాన్ని నమ్మవద్దని భక్తులను కోరుతున్నాను" అని స్పష్టం చేశారు.గతంలో వైసీపీ పాలనలో తిరుమల లడ్డూల నాణ్యతపై చంద్రబాబు నాయుడు చేసిన ఆరోపణలు తీవ్ర దుమారం రేపాయి. దీనిపై విచారణ జరిపి కొందరిని అరెస్టు కూడా చేశారు. ఈ ఘటన జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం యొక్క ప్రతిష్టను బాగా దెబ్బతీసింది. ఈ నేపథ్యంలో చంద్రబాబు నాయుడుపై ఎదురుదాడి చేసేందుకే వైసీపీ ఇప్పుడు గోశాల అంశాన్ని తెరపైకి తెచ్చిందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.ఇదిలా ఉండగా గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తిరుమలలో పింక్ డైమండ్ అదృశ్యం అయిందంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే, ఈ ఆరోపణలకు ఎటువంటి ఆధారాలు లభించలేదు. చంద్రబాబు నాయుడు కూడా ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. చివరికి, ఆ ఆరోపణలు అప్పటి వైఎస్ రాజశేఖర్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ చేసిన నిరాధారమైన ప్రచారమని తేలింది. ఇప్పుడు వైసీపీ గోశాల సమస్యను తెరపైకి తీసుకురావడం గమనార్హం. గతంలో పింక్ డైమండ్ ఆరోపణలపై చంద్రబాబు నాయుడు స్పందించడానికి కొంత సమయం తీసుకున్నప్పటికీ, ఈసారి ఆయన ప్రభుత్వం వెంటనే తిప్పికొట్టారు.

# రచ్చరచ్చ.. పోలీసులపై గోరంట్ల మాధవ్ జులుం..

**రాజమండ్రి:**వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను నాటకీయ పరిణామాల మధ్య పోలీసులు అర్ధరాత్రి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై దాడి కేసులో మాధవ్ తో పాటు మరో ఐదుగురికి గుంటూరు కోర్టు న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో వారిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. గోరంట్ల మాధవ్ అరెస్టు నుంచి రిమాండ్ వరకు అనేక మలుపులు చోటు చేసుకున్నాయి.వివరాల్లోకి వెళితే.. వైసీపీ అధినేత వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ కుమార్ ను పోలీసులు అరెస్టు చేశారు. అయితే, పోలీసులు ఆయన్ను పోలీస్ స్టేషన్ కు తరలిస్తుండగా, మార్గమధ్యలో తన అనుచరులతో కలిసి మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ అడ్డుకుని దాడికి ప్రయత్నించారు. దీంతో పోలీసులు ఎలాగోలా చేబ్రోలు కిరణ్ ను రక్షించి, ఈ ఘటనకు సంబంధించి గోరంట్ల మాధవ్ తో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేశారు.అనంతరం పోలీసు కస్టడీలో ఉన్న చేబ్రోలు కిరణ్ పై దాడి కేసులో నిందితుడిగా ఉన్న గోరంట్ల మాధవ్ ను మీడియా ముందు హాజరుపరచడానికి గుంటూరు పోలీసులు ప్రయత్నించారు. అయితే మాజీ ఎంపీగా ఉన్న తనను నేరస్తుడిలా మీడియా ముందు ఎలా ప్రవేశపెడతారని గోరంట్ల మాధవ్ ప్రశ్నించారు. పోలీసులతో



వాగ్వాదానికి కూడా దిగారు. ఈ కారణంగా పోలీసులు ఆయన్ను మీడియా ముందుకు తీసుకురాకుండానే వైద్య పరీక్షలు నిర్వహించి నేరుగా కోర్టుకు తరలించారు.గుంటూరు కోర్టులో గోరంట్ల మాధవ్ ను.. చేబ్రోలు కిరణ్ పై దాడి చేసిన కేసులో పోలీసులు రిమాండ్ కోరారు. దీనిపై విచారణ జరిపిన గుంటూరు కోర్టు న్యాయమూర్తి గోరంట్ల మాధవ్ తో పాటు మరో ఐదుగురికి రెండు వారాల రిమాండ్ విధించారు. అయితే, వీరిని నెల్లూరు కోర్టుకు తరలించాలని మొదట ఆదేశించారు. కానీ, నెల్లూరు జైలులో సరైన ఏర్పాట్లు లేవని, అక్కడకు పంపితే ఇబ్బందులు తలెత్తుతాయని పోలీసులు న్యాయమూర్తి దృష్టికి తీసుకువచ్చారు.

# సాంకేతిక విప్లవం జలాంతర్గామి రైలుతో రెండు గంటల్లో ముంబై టు దుబాయ్



**ముంబై :**అరేబియా సముద్రం యొక్క విశాలమైన విస్తీర్ణం కేవలం రెండు గంటల ప్రయాణంగా కుదించుకుపోతే ఎలా ఉంటుంది.. భవిష్యత్తును ఊహించండి. ఆ ఊహే అద్భుతం.. కానీ ఆ అసాధ్యాన్ని సుసాధ్యం చేసే ప్రణాళిక రూపొం దుతోంది. ఈ అద్భుతమైన దృశ్యం ముంబై నుంచి దుబాయ్ లను కలిపే ఒక అత్యాధునిక జలాంతర్గామి రైలు ప్రతిపాదనతో నిజమయ్యే దిశగా సాగుతోంది. యుఏఈ యొక్క నేషనల్ అడ్వైజర్ బ్యూరో లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ అంతర్జాతీయ ప్రయాణాలు , వాణిజ్యాన్ని విప్లవాత్మకంగా మార్చడానికి సిద్ధంగా ఉంది.ఈ భావన అరేబియా సముద్రం క్రింద 2,000 కిలోమీటర్ల సబ్‌సీ రైలు కారిడార్‌ను ఊహిస్తుంది. ఇది హైపర్‌లూప్ వ్యవస్థను పోలి ఉండే అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తుంది. ఈ వినూత్న విధానం రెండు సందడిగా ఉండే నగరాల మధ్య ప్రయాణికులను , వస్తువులను గంటకు 600 నుండి 1,000 కిలోమీటర్ల వరకు అద్భుతమైన వేగంతో తరలించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది విజయవంతమైతే ఈ జలాంతర్గామి అద్భుతం ప్రస్తుత అనేక గంటల విమాన ప్రయాణాన్ని కేవలం రెండు గంటల నీటి అడుగున ప్రయాణంగా మారుస్తుంది.ఇటువంటి ప్రాజెక్ట్ యొక్క చిక్కులు చాలా పెద్దవి. ప్రయాణికులకు, ఇది విమాన ప్రయాణానికి శీఘ్రమైన , సమర్థవంతమైన ప్రత్యామ్నాయాన్ని అందిస్తుంది. విలువైన సమయాన్ని ఆదా చేస్తుంది.ప్రత్యేకమైన ప్రయాణ అనుభవాన్ని అందిస్తుంది. ప్రయాణీకుల రవాణాతో పాటు, ఈ ప్రాజెక్ట్ ముడి చమురు , నీటి వంటి కీలక వనరులతో సహా వస్తువుల కదలికను సులభతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఇది భారతదేశం -యుఏఈల మధ్య వాణిజ్య సంబంధాలను గణనీయంగా బలపరుస్తుంది. ఈ మెరుగైన కనెక్టివిటీ రెండు దేశాల మధ్య బలమైన ఆర్థిక సంబంధాలను.. సాంస్కృతిక మార్పిడిని ప్రోత్సహిస్తుంది.అయితే, ఈ జలాంతర్గామి కలను సాకారం చేసుకునే మార్గం సవాళ్లతో నిండి ఉంది. ప్రాజెక్ట్ యొక్క భారీ స్థాయి ఇంజనీరింగ్ పరంగా అనేక అడ్డంకులను కలిగిస్తుంది. అపారమైన నీటి అడుగున ఒత్తిడిలో రైలు కారిడార్ యొక్క నిర్మాణ సమగ్రతను నిర్ధారించడం, సబ్‌సీ వాతావరణంలో అధిక-వేగ ప్రయాణానికి బలమైన భద్రతా చర్యలను అమలు చేయడం.. ఈ భవిష్యత్ రైళ్లకు శక్తినిచ్చే స్థిరమైన శక్తి వనరులను ఏర్పాటు చేయడం అన్నీ చాలా కష్టమైన పనులు. అవసరమైన ఆర్థిక పెట్టుబడి కూడా బిలియన్లలో ఉంటుందని అంచనా వేయబడింది, ఇది రెండు ప్రభుత్వాల నుండి గణనీయమైన నిబద్ధత .. సహకారాన్ని కోరుతుంది.

ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, ప్రతిఫలాలు కూడా అంతే ముఖ్యమైనవి. ఈ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చినట్లయితే, అది ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి జలాంతర్గామి రవాణా నెట్‌వర్క్‌లకు ఒక నమూనాలా ఉపయోగపడుతుంది, సుదూర ప్రాంతాలను కలుపుతుంది. గొప్ప అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. అంతేకాకుండా ఇటువంటి అధిక-వేగం, సంభావ్యంగా విద్యుత్తుతో నడిచే రైలు నెట్‌వర్క్ అభివృద్ధి కార్బన్ ఉద్గారాలను తగ్గించడానికి.. స్థిరమైన రవాణా పరిష్కారాలను ప్రోత్సహించడానికి ప్రపంచ ప్రయత్నాలతో సమలేఖనం చేస్తుంది. విమాన ప్రయాణానికి ఆచరణీయమైన ప్రత్యామ్నాయాన్ని అందించడం ద్వారా, ఈ జలాంతర్గామి రైల్వే మరింత పచ్చని భవిష్యత్తుకు దోహదం చేస్తుంది.ప్రస్తుతం భావన దశలో ఉన్నప్పటికీ సంబంధిత ప్రభుత్వాల నుండి కీలకమైన అనుమతి కోసం వేచి ఉన్నప్పటికీ, 2030 నాటికి లక్ష్యాన్ని పూర్తి చేయాలనే ఈ ప్రాజెక్ట్ వెనుక ఉన్న ఆకాంక్షను ప్రాముఖ్యతను సూచిస్తుంది. అనుమతి పొందినట్లయితే ముంబై నుండి దుబాయ్‌కి ఈ జలాంతర్గామి రైలు అంతర్జాతీయ రవాణా మౌలిక సదుపాయాల చరిత్రలో ఒక కీలక క్షణంగా నిలుస్తుంది. సముద్రాల మీదుగా వేగం .. కనెక్టివిటీ యొక్క శకాన్ని ప్రారంభిస్తుంది. ఈ సాహసోపేతమైన దృష్టి నిజంగా అద్భుతమైన వాస్తవంగా మారుతుందోనిశితంగా పరిశీలిస్తుంది.

# హైకమాండ్ నిర్ణయం శిరోధార్యం

**తమిళనాడు :**వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలను ఎదుర్కొనబోతోంది తమిళనాడు. అధికార డీఎంకే, ప్రతిపక్ష ఏఐఏడీఎంకే ఇప్పటి నుంచే వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి. కొత్తగా ఆవిర్భవించిన టీవీకే సైతం పూర్తిస్థాయిలో ఈ ఎన్నికల బరిలో దిగబోతోండటం వల్ల త్రిముఖ పోటీ ఏర్పడటం ఖాయంగా కనిపిస్తోంది.ఈక్వేషన్లు మళ్లీ మారాయి..ఈ పరిస్థితుల్లో తమిళ రాజకీయాల్లో ఈక్వేషన్లు మళ్లీ మారాయి. ఇటీవలే ఢిల్లీలో అమిత్ షా- మాజీ ముఖ్యమంత్రి, ఏఐఏడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి మధ్య జరిగిన చర్చలు ఫలించాయి. ఏఐఏడీఎంకేతో పొత్తు పెట్టుకుంది భారతీయ జనతా పార్టీ. ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటించింది.ఈపీఎస్ ఢిల్లీ పర్యటనకు ముందు.. అన్నాడీఎంకే- బీజేపీ మధ్య రాష్ట్రస్థాయిలో చర్చలు సైతం జరిగాయి. బీజేపీ సానుకూల సంకేతాలను కూడా పంపించింది. బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి వ్యక్తిగతంగా ఈపీఎస్‌కు ఇష్టం లేకపోయినప్పటికీ- రాజకీయ మనుగడ కోసం తప్పనిసరి పరిస్థితులు, బీజేపీ హైకమాండ్ నుండి వస్తోన్న ఒత్తిళ్ల కారణంగా



పళనిస్వామి తన మనసు మార్చుకున్నట్లు చెబుతున్నారు. 2016లో జయలలిత కన్నుమూయడం, పార్టీలో చీలిక ఏర్పడిన పరిస్థితుల్లో ఏఐఏ డీఎంకే బీజేపీతో పొత్తు పెట్టుకున్న విషయం తెలిసిందే. ఆ సమయంలో అన్నాడీఎంకే ప్రభుత్వం తీసుకున్న అనేక ప్రజా వ్యతిరేక నిర్ణయాలపై బీజేపీ ప్రభావం ఉందనే విమర్శలు సైతం వ్యక్తం అయ్యాయి. తమిళనాడులో 2019 లోక్‌సభ, 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే ఘన విజయం సాధించిన అనంతరం ఈక్వేషన్లు మారిపోయాయి. బీజేపీకి దూరం అయ్యారు ఈపీఎస్. 2023 సెప్టెంబర్‌లో పొత్తు తెంచుకున్నారు. 2024 నాటి లోక్‌సభ, అసెంబ్లీ ఉప ఎన్నికలు, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ డీఎంకే తిరుగులేని ఆధిపత్యాన్ని ప్రదర్శించడం ఏఐఏడీఎంకేను నిలువనీడ లేకుండా చేసినట్టయింది.దక్షిణాదిలో బీజేపీ వ్యతిరేక కూటమి..అదే సమయంలో డీఎంకే అధినేత, ముఖ్యమంత్రి స్టాలిన్ దక్షిణాదిలో బీజేపీ వ్యతిరేక కూటమికి నాయకుడిగా ఎదుగుతోండటంతో పళనిస్వామి పునరాలోచనలో పడ్డారు. స్టాలిన్, ఆయన తనయుడు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ దూకుడుకు బ్రేకులు వేయాలంటే బీజేపీతో పొత్తు పెట్టుకోవడం తప్ప మరో మార్గం లేదనే నిర్ణయానికొచ్చారు. పొత్తులకు సై అన్నారు.పొత్తును స్వాగతించిన పురంధేశ్వరి..ఈ పరిణామాలపై బీజేపీ ఏపీ అధ్యక్షురాలు, రాజమండ్రి లోక్‌సభ సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి మాట్లాడారు. పొత్తును స్వాగతించారు. ఈ విషయంలో పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయాలే శిరోధార్యమని వ్యాఖ్యానించారు. పార్టీ శ్రేయస్సు, రాష్ట్ర ప్రయోజనాల కోసమే పొత్తు నిర్ణయాలు ఉంటాయని వ్యాఖ్యానించారు.

# పార్వతీపురం వివాహితను అనంతపురం జైలర్ ఎంతలా వేధించాడంటే

**మన్యం జిల్లా :**అతడో జైలర్. కానీ.. తన వక్రబుద్ధిని ప్రదర్శిస్తూ ఒక వివాహితను ఎంతలా వేధించాడో తెలిస్తే షాక్ తో నోట మాట రాదంతే. ఆన్ లైన పరిచయం కాస్తా స్నేహంగా మారి.. వివాహితను వేధింపులకు గురి చేసిన వైనం వెలుగు చూడటం సంచలనంగా మారింది. న్యూడ్ కాల్ చేయాలని.. అకౌంట్ నెంబరు పెడితే డబ్బులు పంపిస్తానని చెబుతూ.. తాను చెప్పినట్లుగా చేయాలని వేధింపులకు గురి చేస్తున్న జైలర్ ను అరెస్టుకు ప్రయత్నిస్తే.. అతగాడు ముందస్తు బెయిల్ పొంది గాయబ్ అయిన వైనం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

పోలీసు వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం ఉత్తరాంధ్రలోని పార్వతీపురం మన్యం జిల్లాకు చెందిన వివాహిత ఫేస్ బుక్ అకౌంట్ కు కొన్నాళ్ల క్రితం జైలర్ సుబ్బారెడ్డి నుంచి ఫ్రెండ్ రిక్వెస్టు వచ్చింది. తాను జైలర్ గా పని చేస్తున్నట్లుగా చెప్పి పరిచయం పెంచుకున్నాడు. సదరు వివాహిత ఫ్రెండ్ రిక్వెస్టును ఓకే చేయటంతో వారిద్దరి మధ్య చాటింగ్ మొదలైంది. స్నేహంగా ఉన్నట్లుగా నటిస్తూ..కొన్నాళ్లకు తన పాడు బుద్ధిని బయటపెట్టాడు.న్యూడ్



కాల్స్ చేయటం.. అసభ్య మెసేజ్ లతో వేధించటం మొదలు పెట్టాడు. సదరు వివాహిత భర్త.. వారి బంధువు పోలీసు శాఖ లోనే పని చేస్తుండటంతో.. తనకు ఎదురైన వేధింపుల గురించి వివాహిత తన భర్తకు చెప్పింది. బంధువు ఏసీపీగా పని చేస్తుంటే.. బాధితురాలి భర్త ఎస్ఐగా పని చేస్తుంటారు. దీంతో.. వారు జైలర్ కు ఫోన్ చేసి హెచ్చరించారు. వేధింపులు తక్షణం ఆపేయాలని చెప్పారు. తాను స్నేహంలో భాగంగానే మెసేజ్ లు పంపానని.. తప్పుగా అనుకోవద్దని.. సారీ చెప్పి మెసేజ్ లు పంపటం ఆపేశాడు.మళ్లీ మార్చి 25 నుంచి పాడు మెసేజ్ లు చేయటం మొదలు పెట్టాడు. దీంతో.. జైలర్ వేధింపులు భరించలేని సదరు వివాహిత విశాఖ పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చికి ఫోన్ చేసి కంప్లైంట్ చేసింది. ఆయన ఈ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తూ తక్షణం ఈ కేసును సైబర్ క్రైం పోలీసులకు అందజేశారు. వారు కేసు నమోదు చేసి.. జైలర్ ను అరెస్టు చేసేందుకు అనంతపురం వెళ్లారు. కానీ.. అప్పటికే అతడు అక్కడి నుంచి పరారయ్యాడు. ఈ వ్యవహారంలో మరో ట్విస్టు ఏమంటే.. విశాఖకు వచ్చి 5వ ఏడీజే కోర్టులో ముందస్తు బెయిల్ తీసుకున్నాడు. రెండో రోజుల క్రితం విశాఖ పోలీసుల్ని కలిసి ముందస్తు బెయిల్ పత్రాల్ని అందించాడు. తాజా పరిణామాలతో జైళ్ల శాఖ డీజీకి విశాఖ పోలీసు కమిషనర్ బాగ్చి లేఖ రాశారు. ముందస్తు బెయిల్ ను రద్దు చేయాలంటూ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఈ ఉదంతం ఏపీ పోలీసు శాఖలో తీవ్ర అలజడిని టాపిక్ గా మారింది.

# లేడీ అఘోరీని పెళ్లి చేసుకున్న శ్రీవర్షిణి సంసార సుఖం లేకున్నా ఓకే

**గుజరాత్ :**గత కొంతకాలంగా రెండు తెలుగు రాష్ట్రాల్లో విస్తృతంగా పర్యటనలు చేస్తూ రచ్చ రచ్చ చేస్తున్న లేడీ అఘోరీ శ్రీనివాస్ మరో సంచలనం రేపాడు. గత నెలలో మంగళగిరి యువతి శ్రీవర్షిణితో పారిపోయిన అఘోరీ.. వివిధ రాష్ట్రాలు తిరుగుతూ తాజాగా గుజరాత్ పోలీసులకు పట్టుబడ్డారు. దీంతో యువతి తల్లితండ్రుల్ని మంగళగిరి నుంచి పిలిపించి వారికి ఆమెను అప్పగించారు. అయితే అఘోరీతో తనకు ఎప్పుడో పెళ్లి జరిగిపోయిందని శ్రీవర్షిణి చావు కబురు చల్లగా చెప్పింది.రెండు నెలల క్రితం మంగళగిరికి వచ్చిన అఘోరీ.. కాజా టోల్ ప్లాజా వద్ద రోడ్డుపై బట్టలు లేకుండా రచ్చ రచ్చ చేసింది. అదే సమయంలో ఆమెకు బట్టలు తీసుకెళ్లి ఇచ్చిన మంగళగిరి యువతి శ్రీవర్షిణి తమ ఇంటికి తీసుకెళ్లింది. అక్కడి నుంచి వీరిద్దరి జీవితాలు మారిపోయాయి. గత నెలలో శ్రీవర్షిణిని తీసుకుని పారిపోయిన లేడీ అఘోరీ.. ఆమెను పూర్తిగా మార్చేసింది. దీంతో వీరిద్దరూ విజయవాడ కనకదుర్గమ్మ గుడిలోనే పెళ్లి చేసుకున్నారు.



వివిధ రాష్ట్రాలు తిరుగుతూ గుజరాత్ లో వీరిద్దరూ పట్టుబడటంతో పోలీసులు శ్రీవర్షిణి కుటుంబ సభ్యుల్ని పిలిపించి ఇంటికి పంపేశారు. అయితే తాజాగా ఓ టీవీ స్టూడియోలో దర్శనమిచ్చిన వర్షిణి అసలు విషయాలు బయటపెట్టింది. తన మనసుకు అఘోరీ నచ్చాడని, అందుకే తాళి కట్టించుకున్నానని వెల్లడించింది. అతను మగాడు కాకపోయినా, సంసార సుఖం ఇవ్వలేకపోయినా తన మనసులో అతనే భర్త అని తేల్చి చెప్పేసింది. దీంతో అంతా షాకయ్యారు.అలాగే అఘోరీ కూడా పెళ్ళి అయ్యాక పది రోజులు వివిధ గుడులు దర్శనం చేసుకున్నట్లు తెలిపాడు. కాశీ నుంచి హైదరాబాద్ వస్తున్నట్లు వెల్లడించాడు. పోలీస్ స్టేషన్ లో చట్ట ప్రకారం అన్ని అనుమతులు తీసుకుని భార్యాభర్తల హక్కులు పొందుతామని కూడా ప్రకటన చేశేసాడు. మరోవైపు ఇంట్లో తల్లితో, తనను పెంచిన విష్ణు అన్నతో నరకం చూసానని, అందుకే అఘోరితో జీవితం నయం అనిపించిందని వర్షిణి చెప్పుకొస్తోంది. మనసు మారి అఘోరి అమ్మ నచ్చి ఇష్టపూర్వకంగా పెళ్ళి చేసుకున్నట్లు వెల్లడించింది. కావాలని తమ పెళ్ళి రహస్యంగా ఉంచామని, సమాజం కోసం తల్లీ బిడ్డా అని చెప్పుకున్నామని తెలిపింది.

తనకు సంసారం సుఖం తనకు అక్కరలేదని, ఆధ్యాత్మిక జీవితం గడుపుతానని, అనాథ బిడ్డను పెంచుకుంటానని కూడా వర్షిణి వెల్లడించింది. దీంతో వీరి వ్యవహారంలో తర్వాత ఏం జరగబోతోందన్నది రెండు తెలుగు రాష్ట్రాల్లో తీవ్ర చర్చనీయాంశమవుతోంది.

# జోగి ధీమానే వేరు బాస్.. విచారణ ముగిశాక ఏమన్నారంటే



**విజయవాడ :**సాధారణంగా ఏదైనా కేసు విషయంలో మాజీ మంత్రి స్థాయి ఉన్న నేతను విచారణకు పిలిస్తే సీన్ ఎలా ఉంటుంది? ఐదారేళ్ల క్రితం ఇదే ప్రశ్నను అడిగితే సమాధానం ఒకలా ఉండేది. కానీ.. వైసీపీ ప్రభుత్వంలో ఏపీలో చోటు చేసుకున్న పరిణామాలు.. నేతల మీద కేసులు.. వాటి విచారణ వేళ చోటు చేసుకునే పరిణామాల గురించి కథలు కథలుగా చెప్పుకునే పరిస్థితి. కట్ చేస్తే.. ప్రస్తుతం కూటమి సర్కారులో వైసీపీ నేతల్ని విచారణకు పిలిచిన వేళ.. చోటు చేసుకుంటున్న పరిణామాలు భిన్నంగా ఉంటున్నాయి. వరంగల్ జాబ్ మేళా.. సీఎం రేవంత్‌కు నేర్పుతున్న పాఠం ఏంటి?ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు ఇంటి మీదకు కర్రలు.. రాళ్లతో దాడి చేసిన ఉదంతానికి సంబంధించిన కేసులో వైసీపీ నేత కం మాజీ మంత్రి జోగి రమేశ్ ను విచారించేందుకు సీఐడీ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో విచారణకు వెళ్లిన జోగి.. గంట కంటే తక్కువ సమయానికే బయటకు వచ్చేయటం విశేషం. మరో ఆసక్తికరమైన అంశం ఏమంటే.. సీఐడీ లాంటి సంస్థలు విచారణకు పిలిస్తే.. నోటీసుల్లో పేర్కొన్న సమయానికి ఉండటం జరుగుతుంది. అలా చేస్తే ఆయన జోగి రమేశ్ ఎందుకు అవుతారు.విజయవాడలోని తులసీనగర్ లో ఉన్న సీఐడీ ప్రాంతీయ కార్యాలయానికి శుక్రవారం ఉదయం పదిన్నర గంటలకు జరిగే విచారణకు హాజరు కావాలంటూ నోటీసులు ఇస్తే.. జోగి రమేశ్ మధ్యాహ్నం పన్నెండు గంటలకు రావటం ఒక ఎత్తు అయితే..కేవలం గంట కంటే తక్కువ సమయానికే బయటకు వచ్చేశారు. 2021 సెప్టెంబరు 17న చంద్రబాబు ఇంటిపైకి పెద్ద ఎత్తున వాహనాలతో దండయాత్రగా కర్రలు.. రాళ్లు పట్టుకొని ఎందుకు వెళ్లారు? దాడి చేయాలన్న ప్లాన్ లేకపోతే అలా ఎందుకు వెళ్లినట్లు? అని అడగ్గా.. కర్రలు.. రాళ్లను పట్టుకొని తాము వెళ్లలేదని చెప్పినట్లుగా తెలుస్తోంది.ప్రస్తుత అసెంబ్లీ సభాపతి అయ్యన్నపాత్రుడు నాటి సీఎం జగన్ పై అసభ్య వ్యాఖ్యలు చేసినందుకు నిరసన తెలిపేందుకు చంద్రబాబు ఇంటికి వెళ్లినట్లుగా పేర్కొన్నారు. ఆసక్తికరమైన అంశం ఏమంటే.. జోగి రమేశ్ చెప్పిన మాటల్ని విన్న సీఐడీ అధికారులు.. దానికి కౌంటర్ గా తమ వద్ద ఆధారాల్ని చూపించాల్సి ఉందని.. అలాంటిదేమీ జరగలేదన్న విమర్శ వినిపిస్తోంది. విచారణ అనంతరం జోగి రమేశ్ చేసిన వ్యాఖ్యలు సంచలనంగా మారాయి.రెడ్ బుక్ పేరుతో మహా అయితే ఇంకో ఏడాది పాటు తమపై కేసులు పెడతారని.. ఆ తర్వాత ఆ రెడ్ బుక్ ఎక్కడ ఉంటుందో? అంటూ అభ్యంతరకర భాషతో వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు.. లోకేశ్ లు అధికారం ఉందని విర్రవీగుతున్నారని.. తమపై కేసులు పెడితే మహా అయితే రెండు.. మూడు నెలలు జైల్లో ఉంచుతారని.. అంతకు మించి ఏం చేయగలరంటూ వేస్తున్న ప్రశ్నలు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. విపక్షంలో ఉండి కూడా 'ఫైర్' పుట్టేలా మాట్లాడుతున్న జోగి రమేశ్ మరోసారి సంచలనంగా మారారన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

# రాజమండ్రి సెంట్రల్ జైలుకు గోరంట్ల మాధవ్ వరుస ట్విస్ట్ ల తర్వాత రిమాండ్



**రాజమండ్రి:**వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ ను నాటకీయ పరిణామాల మధ్య పోలీసులు అర్ధరాత్రి రాజమండ్రి సెంట్రల్ జైలుకు పంపారు. ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ పై దాడి కేసులో మాధవ్ తో పాటు మరో ఐదుగురికి గుంటూరు కోర్టు న్యాయమూర్తి రిమాండ్ విధించడంతో వీరందరినీ రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు. అయితే గోరంట్ల మాధవ్ అరెస్టు నుంచి రిమాండ్ వరకూ వరుస ట్విస్టులు చోటు చేసుకున్నాయి.వైసీపీ అధినేత వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఐటీడీపీ కార్యకర్త చేబ్రోలు కిరణ్ కుమార్ ను పోలీసులు మొన్న అరెస్టు చేసారు. అయితే ఆయన్ను పోలీసు స్టేషన్ కు తరలిస్తుండగా.. మార్గమధ్యలో తన అనుచరులతో కలిసి అడ్డుకున్న వైసీపీ మాజీ ఎంపీ గోరంట్ల మాధవ్ దాడికి యత్నించారు. దీంతో ఎలాగోలా చేబ్రోలు కిరణ్ ను కాపాడిన పోలీసులు.. ఈ వ్యవహారంలో గోరంట్ల మాధవ్ తో పాటు మరో ఐదుగురిపై కేసు నమోదు చేశారు.

పోలీసు కస్టడీలో ఉన్న చేబ్రోలు కిరణ్ పై దాడి కేసులో నిందితుడిగా ఉన్న గోరంట్ల మాధవ్ ను నిన్న మీడియా ముందు ప్రవేశపెట్టేందుకు గుంటూరు పోలీసులు సిద్ధమయ్యారు. అయితే మాజీ ఎంపీగా ఉన్న తనను క్రిమినల్ గా మీడియా ముందు ఎలా ప్రవేశపెడతారంటూ గోరంట్ల మాధవ్ ఎదురుతిరిగారు. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో చివరికి ఆయన్ను మీడియా ముందు ప్రవేశపెట్టకుండానే వైద్య పరీక్షలు చేయించి నేరుగా కోర్టుకు తరలించారు.గుంటూరు కోర్టులో గోరంట్ల మాధవ్ చేబ్రోలు మాధవ్ పై దాడి చేసిన కేసులో పోలీసులు రిమాండ్ కోరారు. దీంతో గుంటూరు కోర్టు న్యాయమూర్తి రెండు వారాల రిమాండ్ విధించారు. అయితే రిమాండ్ పై గోరంట్ల మాధవ్ తో పాటు మరో ఐదుగురిని నెల్లూరు కోర్టుకు తరలించాలని ఆదేశించారు. కానీ అక్కడ ఏర్పాట్లు సరిగా లేవని, అక్కడకు పంపితే ఇబ్బందులు తలెత్తుతాయని పోలీసులు జడ్జి దృష్టికి తెచ్చారు. దీంతో న్యాయమూర్తి నెల్లూరు జైలుకు కాకుండా రాజమండ్రి సెంట్రల్ జైలుకు వీరిని తరలించాలని ఆదేశాలు ఇచ్చారు. ఈ నేపథ్యంలో వీరిని అర్ధరాత్రి రాజమండ్రి జైలుకు తరలించారు.

# పర్యావరణ ప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య కన్నుమూశారు



**ఖమ్మం:**పర్యావరణ ప్రేమికుడు, పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య కన్నుమూశారు ఆయన వయస్సు 87 సంవత్సరాలు. ఈ తెల్లవారు జామున ఖమ్మంలోని తన నివాసంలో ఆయన తుదిశ్వాస విడిచారు. గుండెపోటు కారణంగా ఆయన మరణించినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు.ఆయన అసలు పేరు దరిపల్లి రామయ్య. ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి ఆయన స్వస్థలం. విస్తృతంగా మొక్కలను నాటడం, వాటిని సంరక్షించడం, విత్తనాలు- మొక్కలను పంచడం వల్ల వనజీవి రామయ్యగా గుర్తింపు పొందారు. విద్యార్థి దశ నుంచే పర్యావరణం, మొక్కల పెంపకం పట్ల ఆసక్తి కలిగింది. జీవితాంతం దాన్ని కొనసాగించారు.80 సంవత్సరాల వయస్సులోనూ విస్తృతంగా మొక్కలను నాటారు. కోటికిపైగా మొక్కలను నాటారు. సామాజిక అడవుల పెంపకం, అటవీ సంరక్షణ ప్రచారకర్తగా వ్యవహరించారు. పర్యావరణ రంగంలో ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ తొలిసారిగా 1995లో తొలిసారిగా కృషి సేవ అవార్డును అందుకున్నారు.2017లో పద్మశ్రీ అవార్డు ఆయనను వరించింది. అప్పటి రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ చేతుల మీదుగా పద్మశ్రీ అవార్డును అందు కున్నారు. అకాడమీ ఆఫ్ యూనివర్సల్ గ్లోబల్ పీస్ గౌరవ డాక్టరేట్ సైతం ఆయన అందుకున్నారు. ఎక్కడ ఖాళీ స్థలం కనిపించినా చెట్లు నాటడాన్ని ఆయనకు అలవాటు. ఎప్పుడూ ఆయన జేబిలో వివిధ జాతుల మొక్కలకు చెందిన విత్తనాలు ఉండేవి.అనేక బంజరు భూములు.. ఆయన వల్ల హరిత వర్ణాన్ని సంతరించుకున్నాయి. మనిషి- ప్రకృతి ఎలా ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయో చెప్పడానికి ఒక గొప్ప ఉదాహరణ.

## నేత్ర ధాత తోట రాజయ్య కుటుంబానికి సత్కారం

- సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రం అందజేత



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఇటీవలే లింగాపూర్ గ్రామానికి చెందిన తోట రాజయ్య మరణించడం జరిగింది. ఈ సందర్భంగా రాజయ్య కుటుంబం మరొకరి జీవితాలలో వెలుగు నింపాలని ఆకాంక్షిస్తూ రాజయ్య కండ్లని సదాశయ ఫౌండేషన్ వారికి అందజేయడం జరిగింది. వారి మానవతా దృక్పథానికి గ్రామంలో ఫౌండేషన్ వారు వారి కుటుంబానికి అభినందన సభ ఏర్పాటు చేసి ఆ కుటుంబానికి ప్రశంసా పత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ కందుల సంధ్యారాణి పాల్గొని మాట్లాడుతూ "అవయవ దానం అనేది అత్యున్నత మానవతా సేవ అన్నారు. ఒక వ్యక్తి మరణానంతరం తన శరీరం మట్టిలో కలిసిపోకుండా ఇతరుల జీవితాలలో వెలుగుని నింపడం కోసం ప్రతీ ఒక్కరూ అవయవ దానం చేయాలన్నారు. తోట రాజయ్య కుటుంబం చూపిన ఈ సాహసం సమాజానికి మార్గదర్శకంగా నిలుస్తుంది" అని తెలిపారు. అవయవ దానంపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అందరూ ముందుకు వచ్చి ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహించాలని సంధ్యారాణి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ నిర్వాహకులు లింగమూర్తి, లక్ష్మీ నారాయణ వారి కుటుంబ సభ్యులు తోట భాగ్య కుమారులు తోట సాగర్ - నిరోష అన్నతమ్ముళ్ళు తోట రవి, చిన్నయ్య, నల్లపు ప్రభాకర్ తోట చంద్రయ్య, తోట భ్యాగ్యమ్మ,తోట కర్ణ, తోట సతీష్, తోట లహరి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్విన్ ట్రీ పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు




**కరీంనగర్ టౌన్, ఏప్రిల్ 12(ది క్రైమ్ న్యూస్):** స్థానిక వాసుదేవ కాలనీ, ఆర్విన్ ట్రీ పాఠశాలలో ప్రీ ప్రైమరీ చిన్నారులకు యూకేజీ గ్రాడ్యుయేషన్ డే అట్టహాసంగా జరిగింది. చిన్నారులు గ్రాడ్యుయేషన్ దుస్తులలో మురిపించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల చైర్మన్ బి. రమణా రావు, డైరెక్టర్ విజయలక్ష్మి హాజరై జ్యోతి ప్రజ్వనతో ప్రారంబించారు. అనంతరం వారు మాట్లాడుతూ పిల్లల తొలి విద్యా ప్రయాణంలో ఈ ఘట్టం మరచిపోలేని స్మరణగా మిగులుతుంది అని పేర్కొన్నారు. డైరెక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ చిన్నారులు తమ మొదటి విద్యా ప్రయాణం ఇక్కడి నుంచే మొదలవుతుందని తెలిపారు. చివరిగా విద్యార్థులకు గ్రాడ్యుయేట్ సర్టిఫికెట్లను అందజేశారు. పిల్లల బాల్యంలో తొలి విజయానికి వేదిక అయిన ఈ గ్రాడ్యుయేషన్ డేలో తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో నాయకుల రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర




**గన్నేరువరం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా గన్నేరువరం మండలంలోని జంగపల్లి ,గోపాల్ పూర్ , హన్మాజిపల్లె, గ్రామాల్లో కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి ఆద్వర్యంలో శనివారం నాయకులు జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఎఎంసి డైరెక్టర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు ఎస్సీ సెల్, బీసీ సెల్, మహిళా సెల్, యూత్ కాంగ్రెస్, వివిధ సంఘాల నాయకులు నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలలో పాల్గొని విజయవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఏప్రిల్ 14న జిల్లా కేంద్రంలో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేడ్కర్ జయంతి వేడుకలలో ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 14న ఉదయం గం.10-30 లకు జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద అంబేద్కర్ చౌరస్తా లో నిర్వహించు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి వేడుకలలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, వివిధ సంఘాల నాయకులు, ప్రతినిధులు, ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రకటనలో కోరారు.

# అంబేద్కర్ అంటే అందరివాడు

- కుట్రలతోనే ఒక్క వర్గానికి అంటగడుతుండ్లు
- అన్ని వర్గాలకు హక్కులు కల్పించిన చరిత్ర ఆయనదే
- బారత రాజ్యాంగం పాఠ్యాంశాల్లో చేర్పించాలి
- అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేయాలనే ఆకాంక్ష గొప్పది
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అంటేనే అందరివాడనే అర్థమని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. మహదేవ్‌పూర్ మండలం సూరారం గ్రామంలో మాజీ సర్పంచ్ నాగుల సుజాత, లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, భూపాలపల్లి మాజీ జెడ్పీ చైర్మన్ జక్కు శ్రీ హర్షిణీ రాకేష్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కలిస్టలంటే కేవలం ఎస్సీలు కాదని, అన్ని వర్గాలకు చెందిన వాడని ఆయన అన్నారు. ఆనాడు రాజ్యాంగం రాసింది అంబేద్కర్ అని చెప్పిన తర్వాత కూడా ఆయనను ఒక్క సామాజికవర్గానికే అంటగట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఎన్నికల నిర్వహణ, విద్యావిధానం, మహిళలు, విద్యార్థులు, కార్మికులకు ఏ రకమైన హక్కులుండాలని చెప్పింది అంబేద్కర్ అని ఆయన వివరించారు. అలాగే ఎస్సీలు, బీసీలకు రిజర్వేషన్‌లు కావాలన్నది కూడా ఆయననేనన్నారు. అయితే ఎస్సీల రిజర్వేషన్‌ల కోసం పోరాటం చేసిండని అంబేద్కర్‌ను ఎస్సీలకే పరిమితం చేయాలని చూశారని, అనేక కుట్రల ఫలితమేనని ఆయన వివరించారు. ప్రపంచ మేధావిగా పేరుగాంచిన అంబేద్కర్‌ను దూరం చేయాలని ఎన్ని కుట్రలు చేసినా ఫలించవన్నారు. దేశంలోనే ఎక్కువ విగ్రహాలు అంబేద్కర్‌వే ఉన్నాయని, ఎన్ని కుట్రలు చేసినా విగ్రహాల ఏర్పాటును ఆపలేకపోతున్నారని ఆయన అన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చేలా రచించారని, కేవలం ఎస్సీలకు మాత్రమే మేలు చేస్తే బీసీ రిజర్వేషన్‌లు ఎలా సాధ్యమయ్యాయని, ఈనాడు 42శాతం రిజర్వేషన్‌లు అడిగే హక్కు ఎక్కడి నుంచి వచ్చిందని ఆయన ప్రశ్నించారు. ఆర్టికల్ 3 ప్రకారమే మనం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం సాధించుకున్నామనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఇవన్నీ ఉన్నా కొంతమంది అంబేద్కర్‌ను ఒక్క సామాజిక వర్గానికే అంటగట్టే ప్రయత్నాలు చేశారన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 76సంవత్సరాలు గడుస్తున్నా బారత రాజ్యాంగాన్ని ద పాఠ్యాంశాల్లో ఎందుకు చేర్చలేదన్నారు. విద్యార్థి దశలోనే రాజ్యాంగం తెలిసి ఉంటే మన హక్కులు తెలుస్తాయని, ప్రశ్నించే తత్వం వస్తుందన్నారు. రాజ్యాంగంలో ఏం ఉందో తెలియకపోవడం మూలంగానే ప్రశ్నించలేకపోతున్నారని, కానీ ఈనాడు అన్ని వర్గాల్లో చైతన్యం వచ్చిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వాలు బారత రాజ్యాంగాన్ని అన్ని బాషల్లో ఒక సబ్జెక్ట్‌గా పాఠ్యాంశాల్లో చేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. అన్ని వర్గాల కోసం పోరాడిన అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలనే ఆలోచన, ఆకాంక్ష ఉండటం గొప్ప విషయమన్నారు. ఏప్రిల్ మాసమంతా మహనీయుల మాసమని, ఈ మాసంలో ప్రతి మహనీయుడిని స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్‌ను అర్థం చేసుకోవాలి: పుట్ట మధూకర్, మంథని మాజీ ఎమ్మెల్యే రాజ్యాంగం అందించమే కాకుండా ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందిన డాక్టర్ బీఆర్ఎస్ అంబేద్కర్‌ను ప్రతి ఒక్కరు అర్థం చేసుకోవాలని, ఆయన గురించి తెలుసుకోవాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మహాదేవ్‌పూర్ మండలం సూరారం గ్రామంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహవిష్కరణలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడుతూ ఈనాడు అంబేద్కర్ అంటే తెలియని వాళ్లు కేవలం ఎస్సీల కోసమే ఆలోచన చేసిండ్లని అనాలోచితంగా మాట్లాడుతున్నారని అన్నారు. అంబేద్కర్ ఏ ఒక్కరి వాడు కాదనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. అయితే స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేండ్లు అయినా ఇంకా రాజ్యాంగం గురించి తెలియకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ముఖ్యంగా మంథనిలో రాజ్యాంగం గురించి తెలియకపోవడం, అంబేద్కర్‌ను అర్థం చేసుకోకపోవడం బాదాకరమన్నారు. ఓట్లు వస్తే ఇక్కడి పరిస్థితులు ఎలా ఉంటాయో...ఓట్ల తర్వాత ఎలా ఉంటాయో అర్థం చేసుకోవాలన్నారు. రాజ్యాంగ ఫలాలు అందాలనే మహనీయులు ఆలోచన చేసిండ్లో ఆ ఫలాలు ఎంతమేర అందాయని చర్చించకపోతే పరిస్థితులు మారవన్నారు. అంబేద్కర్ అంటే అందరివాడని ఆలోచన వచ్చే విధంగా లక్ష్మారెడ్డి సొంత ఖర్చులతో ప్రధాన కూడలిలో విగ్రహాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయమని, విగ్రహ ఏర్పాటుకు సహకారం అందించిన ప్రతి ఒక్కరిని ఆయన ఈ సందర్బంగా అభినందించారు. అన్ని వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందించిన అంబేద్కర్ గురించి ఆలోచన చేసి అర్థం చేసుకోవాలని ఆయన ఈ సందర్బంగా పిలుపునిచ్చారు.

# రాజీవ్ యువ వికాస్ దరఖాస్తు తేదీని పొడిగించాలి

- రేషన్ కార్డుకు ఒక్కరు కాకుండా ప్రతి కుటుంబంలో ఒక్కరికి ఇవ్వాలి
- ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్

**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** రాజీవ్ యువ వికాస్ తేదీని మరో 10 రోజులపాటు పెంచాలని ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశం కింద రుణాలు మంజూరు చేయడం కోసం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ పథకం గత రెండు రోజులుగా సర్వర్ డౌన్ వల్ల పనిచేయకపోవడం మూలంగా అనేకమంది ఆశావాహులు అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోయారు కావున మరో 10 రోజులు దరఖాస్తు తేదీని పొడిగించ డంతోపాటు తహసిల్దార్ కార్యాలయాల్లో కుల ఆదాయ ధ్రువీకరణ పత్రాలను వెనువెంటనే ఇచ్చే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మార్కపురి సూర్య డిమాండ్ చేశారు రాష్ట్ర ప్రభుత్వం ఏప్రిల్ 14వ తేదీ చివరి తేదీ ప్రకటించినప్పటికీ చివరి మూడు రోజులు ప్రభుత్వ సెలవులు కావడం పదవ తారీకు నుండి సర్వర్ బిజీ వల్ల అప్లికేషన్ తీసుకోకపోవడం లాంటి అనేక ఇబ్బందులు నిరుద్యోగులు ఎదుర్కొంటున్నారని వారన్నారు స్వరాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కలుగుతాయని భావించినప్పటికీ నిరుద్యోగశాతం పెరిగిందే తప్ప తగ్గలేదని ఇలాంటి పరిస్థితుల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించలేకపోయినప్పటికీ స్వయం ఉపాధి చేసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టడం హర్షించదగ్గ విషయమని కానీ నిరుద్యోగులందరికీ పారదర్శకంగా ఉన్న ప్రతి ఒక్కరికి ఈ పథకం మంజూరు అయినప్పుడే ఈ పథకం యొక్క ఫలితం కనిపిస్తుందని అన్నారు. అలాగే గత పది సంవత్సరాల కేసీఆర్ పాలనలో అనేక కుటుంబాలు వాళ్ల పిల్లలకు పెళ్లిళ్లు అయి ఎవరి కుటుంబం వారుగా జీవిస్తున్నప్పటికీ రేషన్ కార్డులు లేక ఒక రేషన్ కార్డుకు ఒకరే దరఖాస్తు చేసుకోవాలని నిబంధనతో మిగతా కుటుంబ సభ్యులు అనర్హులుగా మారుతున్నారని కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మానవతా వాదంతో ఆలోచించి రేషన్ కార్డుకు ఒక్కరు అనే నిబంధనను సడలించి పెళ్లిళ్లు చేసుకొని వేరే కుటుంబముగా జీవిస్తున్నటువంటి ఆ కుటుంబ పెద్దను రాజీవ్ యువ వికాస్ పథకానికి అర్హుడిగా చూస్తే అనేక



కుటుంబాలు లాభపడే అవకాశం ఉంటుందని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

## జయశంకర్ భూపాలపల్లి జిల్లాను ఆకస్మికంగా తనిఖీ చేసిన డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్



**భూపాలపల్లి, ఏప్రిల్ -12:(ది క్రైమ్ న్యూస్):** శనివారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో డైరెక్టర్ ఆప్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ రవీంద్ర నాయక్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించినారు ఇందులో భాగంగా రేగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విజిట్ చేశారు హాస్పిటల్ మెయింటెనెన్స్,పరిశుభ్రతను చూసి హర్షం వ్యక్తం చేశారు. భూపాలపల్లి డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నందు సమీక్ష సమావేశం నిర్వహించినారు. జిల్లా నందు గల అందరూ పిఓలు ఈ సమావేశం నందు పాల్గొన్నారు. మాతా శిశు సంరక్షణ సేవలు, వ్యాధినిరోధక టీకాలు, నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్,, లెప్రసీ, టీ బి మొదలగు ప్రోగ్రాంలో గురించి రివ్యూ నిర్వహించారు, గోదావరి పుష్కరాల యొక్క యాక్షన్ ప్లాన్ గురించి అడిగి తెలుసుకున్నారు. డి ఎం హెచ్ ఓ డాక్టర్ మధుసూదన్ సరస్వతి పుష్కరాల యొక్క యాక్షన్ ప్లాన్ వివరించడం జరిగినది ఈ సమావేశంలో వరంగల్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సాంబశివరావు, డి వై డి ఎం హెచ్ ఓ డాక్టర్ కొమురయ్య, పి ఓ లు డాక్టర్ శ్రీదేవి, ప్రమోద్ కుమార్,సందీప్, ఎం ఓ లు సపోర్టింగ్ స్టాఫ్, మల్లయ్య, డెమో శ్రీదేవి, ఇన్చార్జి డిపిహెచ్ఎంఓ శౌరిల్లమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

## దశదిన కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించిన మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 12:-** రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గొల్లపల్లి రాజమల్లు సతీమణి కీర్తిశేషులు రమాదేవి దశదిన కర్మకార్యక్రమం సందర్భంగా చిత్రపటానికి పువ్వులు వేసి నివాళులు అర్పించి,వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి మనస్ఫూర్తిగా ప్రార్ధిస్తూ, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాగేపల్లి మాజీ సర్పంచ్ ఎల్లె రామ్మూర్తి,మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ముదిరాజ్,మాజీ సర్పంచ్ ఎరుకల బాపురావు, విజయ్, వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలి

**● ఆల్ ఇండియా ముస్లిమ్ పర్సనల్ లా బోర్డు డిమాండ్ ● పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ముస్లింల భారీ బహిరంగ సభ**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వక్ఫ్ సవరణ బిల్లును వెంటనే రద్దు చేయాలని ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు డిమాండ్ చేసింది. పెద్దపెల్లి జిల్లా కేంద్రంలోని ఎంబీ గార్డెన్, డీసెంట్ ఫంక్షన్ హాల్ లో శుక్రవారం సాయంత్రం ముస్లిం సోదరులు భారీ బహిరంగ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణా మరియు ఇతర ప్రాంతాల నుండి వచ్చిన ప్రఖ్యాత ఇస్లామిక్ పండితులు, సమాజ ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ సవరణ బిల్లును ముస్లింలకు వ్యతిరేకంగా తీసుకొచ్చిందని, దీనివల్ల సమాజంలో ముస్లిం ఆస్తులపై ముస్లింలు హక్కులు కోల్పోయే పరిస్థితి వచ్చిందని, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కావాలనే దురుద్దేశంతో ఈ బిల్లును తీసుకొచ్చిందని, దీనివల్ల దేశంలో లాభం కంటే నష్టమే ఎక్కువని అన్నారు. ఈ బిల్లును పార్లమెంట్లో, రాజ్యసభలో ఆమోదించి రాష్ట్రపతి ఆమోదం తెలపడంలో కనీసం ముస్లిం మత పెద్దల సూచనలు తీసుకోకుండా ఏకపక్షంగా బిల్లును ఆమోదించారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా ముస్లిం సమాజం మేలుకొని ఈ బిల్లుని రద్దు చేసే వరకు తమ ఆందోళనను కొనసాగస్తామని కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అవసరమైతే ఈ బిల్లు రద్దు కోసం న్యాయ పోరాటం కూడా చేస్తామని, భారత రాజ్యాంగం పట్ల, న్యాయవ్యవస్థ పట్ల తమకు పూర్తి విశ్వాసం ఉందని తెలిపారు. రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్న బిజెపి ప్రభుత్వం – సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం రాజ్యాంగ హక్కులను కాలరాస్తున్నదని, ముస్లింలు, మైనార్టీలు, క్రిష్టియన్లు దళితులపై దాడులు జరుగుతున్నాయని, బిజెపి, ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్, విశ్వ హిందూ పరిషత్, సంఘ పరివార్ తదితర శక్తులు మత విద్వేషాలను రెచ్చగొడుతూ ఆర్టికల్ 370,ట్రిపుల్ తలాక్, వక్ఫ్ బోర్డు తదితర ముస్లిం వ్యతిరేక చట్టాలతో బిజెపి ప్రభుత్వం దేశంలో అలజడి సృష్టిస్తున్నదని సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అన్నారు. వక్ఫ్ బోర్డ్ బిల్లుకు మద్దతు పలికిన ఆంధ్రప్రదేశ్, బీహార్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, నితీష్ కుమార్ వారి రాష్ట్రాలలో మేం ముస్లింలకు వ్యతిరేకం కాదని చెప్పూనే వక్స్ బోర్డ్ బిల్లుకు మద్దతు ఎలా పలికారని మీరు ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకం కానప్పుడు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టీటీడీ బోర్డులో ముస్లిం మైనార్టీలకు బోర్డు మెంబర్ ఇవ్వాలని సవాల్ విసిరారు. ఒక మతానికి సంబంధించిన నమ్మకాన్ని







విశ్వాసాన్ని ధ్వంసం చేయడం ఏమిటని ప్రశ్నించారు. బిజెపి ఆర్ఎస్ఎస్ వాదులు దేశాన్ని హిందూ దేశంగా మార్చాలని కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నారని, రాజ్యాంగ హక్కులను కాల రాస్తే చూస్తూ ఊరుకునేది లేదని, కేంద్ర బిజెపి ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు వ్యతిరేకంగా తీసుకువచ్చిన వక్ఫ్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ముఫ్తీ సాదిక్ మొహియుద్దిన్ ఫహీమీ,మౌలానా ఫయాజ్ అహ్మద్ రషాది, షేక్ రుక్నుద్దిన్,ముఫ్తీ మజహర్ ఖాస్మీ, ఉస్మాన్, ఫక్రుద్దీన్, ముఫ్తీ సయ్యద్ నవీద్ సైఫ్ హుస్సామీ, అతీకుర్ రెహమాన్, తాండ్ర సదానందం పెద్దపల్లి పట్టణానికి చెందిన ముస్లిం మతపెద్దలు, రాజకీయ విశ్లేషకులు, ముస్లిం సోదరులు, సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతోనే తెలంగాణ అభివృద్ధి

- **ఇచ్చే కిలోబియ్యాన్ని కూడా తింటున్న కాంగ్రెస్ మంత్రులు**
- **ప్రతిష్టాత్మకంగా గావ్ ఛలో - ఘర్ ఛలో**
- **బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి**

**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణా రాష్ట్ర సమగ్ర అభివృద్ధికి కట్టుబడి కేంద్రంలోని నరేంద్రమోదీ సర్కారు రూ.లక్షల కోట్ల నిధులను సమకూర్చుతున్నా, కాంగ్రెస్ నేతలు మాత్రం అసత్యాలు ప్రచారం చేస్తున్నారని భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, జాతీయ కౌన్సిల్ సభ్యులు గుజ్జుల రామక్రిష్ణారెడ్డి మండిపడ్డారు. గావ్ చలో ఘర్ చలో కార్యక్రమంలో భాగంగా పెద్దపల్లిలోని 35వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ కేంద్రం చేపడుతున్న పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గుజ్జుల మాట్లాడుతూ, పేదప్రజల కోసం ఎలాంటి షరతులు లేకుండా ముద్రరుణాలు, ఉజ్వలగ్యాస్, వైకుంఠధామాలు, ఎల్ఈడి బల్బులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు సబ్సిడీలు, రైతువేధికల నిర్మాణానికి నిధులు అందిస్తున్నదని తెలిపారు. గ్రామపంచాయతి, మున్సిపాలిటీలు, కార్పోరేషన్లకు 14వ ఆర్థికసంఘం ద్వారా ప్రతీ ఏడు పెద్దఎత్తున నిధులు సమకూరుస్తున్నదని వివరించారు. కోవిడ్ మహమ్మారిని అంతమొందించే కరోనా టీకాలను ఉచితంగా వేసిన ఘనత మోదీ ప్రభుత్వానిదని గుజ్జుల స్పష్టం చేశారు. 5కిలేల సన్నబియ్యం పథకం తమదేనని గొప్పలు చెప్పుకుంటున్న కాంగ్రెస్ పార్టీ మంత్రులు, బంతి భోజనాల పేరిట వారు ఇస్తున్న కిలోబియ్యాన్ని కూడా వారే తింటున్నారని ఎద్దేవా చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి కార్యకర్తలను గెలిపిస్తే, ప్రజలవెంట ఉండి నిజాయితిగా సేవలు చేస్తారన్నారు. అనంతరం బస్తీవాసులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి, ఠాకూర్ రాంసింగ్, పల్లె సదానందం, పర్శ సమ్మన్న, వెల్లంపల్లి శ్రీనివాస్, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్, మౌఠం నర్సింగం, జంగ చక్రధర్ రెడ్డి, పెండ్యాల కుమార్, మేరుగు రవీందర్, చంద సతీష్, ఠాకూర్ సతీష్ సింగ్, మిట్టపల్లి





వెంకటేషం, భూషనవేని శ్రీనివాస్ గౌడ్, చిలివేరు ఓదెలు, రేవెల్లి సందీప్, రామగిరి అఖిల్, దూలం సతీష్, భూషనవేన ఉపేందర్, గాండ్ల రవి, తదితరులు పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాల్లో భక్తుల కోసం చలివేంద్ర ప్రారంభం..

**ఇల్లందకుంట, ఏప్రిల్ 12 (ది క్రైమ్ న్యూస్):** అపర భద్రాద్రిగా పేరుందిన ఇల్లంద కుంట శ్రీ సీతారామ చంద్ర స్వామి దేవస్థానం లో నిర్వహించే రథోత్సవాలు,నాగబెల్లి ఉత్సవాల కోసం జమ్మికుంట జడ్పీహెచ్ఎస్ బాలుర పాఠశాల పదో తరగతి 1983- 84 బ్యాచ్ ఆధ్వర్యంలో భక్తుల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని జెడ్పి మాజీ చైర్ పర్సన్ కనుమల్ల విజయ, దేవాలయ కమిటీ చైర్మన్ ఇంగ్లె రామారావు ప్రారంభించారు. జెడ్పి మాజీ చైర్పర్సన్ కనుమల విజయ మాట్లాడుతూ 1983- 84 10వ తరగతి జెడ్పి హెచ్ఎస్ బాలుర పాఠశాల జమ్మికుంట బాల్యమిత్రులు కరోనా సమయం నుంచి సామాజిక సేవలో పాల్గొం టున్నారని గత ఐదు సంవత్సరాలుగా ఇల్లంతకుంట సీతారాముల బ్రహ్మోత్సవాలకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి భక్తులకు సేవలు చేయడం అభినందనీయమన్నారు. దేవాలయ కమిటీ చైర్మన్ రామారావు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు నాలుగు రోజులపాటు భక్తులకు చలివేంద్రాన్ని



ఏర్పాటు చేసి నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్న బాల్య మిత్రుల సేవా సమితి చేయూ తను అభినందించారు. బాల్య మిత్రుల సేవా సమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు మాట్లాడుతూ 40 ఏళ్ల క్రితం పదవ తరగతి చదువుకున్న మిత్రులమంతా బాల్య మిత్రుల సేవాసమితి ఏర్పాటు చేసుకొని గత ఐదు సంవత్సరాలుగా సామాజిక సేవలో పాల్గొంటున్నామని ఈ క్రమంలో ఇల్లంద కుంట రామాలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రతి సంవత్సరం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి వేలాది భక్తులకు నీటి సౌకర్యాన్ని కల్పిస్తున్నామన్నారు. బాల్య మిత్రుల చేతతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని, తమకు మొదటి నుంచి సహకరిస్తున్న జెడ్పి మాజీ చైర్పర్సన్ కు కృతజ్ఞతలు తెలిపారు. నిర్వహిస్తున్న చలివేదిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో దేవస్థాన ఈవో కే సుధాకర్, ఆలయ కమిటీ డైరెక్టర్లు బాల్య మిత్రుల సేవాసమితి అధ్యక్షులు మొకిరాల సంపత్ రావు, ప్రధాన కార్యదర్శి మంద వెంక రెడ్డి కోశాధికారి డి. సంపత్,ఎదులాపురం నరేందర్, ఆర్ . సంపత్ కుమార్, గుండా సురేందర్, మట్ట వాసుదేవరెడ్డి, వట్టేపల్లి ప్రకాశ్, బత్తిని సాంబయ్య లతో పాటు బాల్యమితుల సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మరోమారు మంత్రి దృష్టికి రాజాపూర్ గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఇబ్బందులు

**● తెలంగాణ రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబుని కలిసిన రాజాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ● రాజాపూర్ గ్రామస్తులకు అండగా ఉంటానని మంత్రి భరోసా**

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 12:-** రామగిరి మండలం రాజాపూర్ గ్రామస్తులకు అండగా ఉంటానని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు భరోసా ఇచ్చారు. సింగరేణి సంస్థ ఆర్.జీ-త్రీ పరిధిలోని ఓసీపీ-టు గని వల్ల రాజాపూర్ గ్రామస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను, ఇబ్బందులను రాజాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి మరోమారు తీసుకెళ్లడం జరిగింది. వెంటనే మంత్రి పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కు ఫోన్ చేసి రాజాపూర్ గ్రామ ప్రజలు పడుతున్న కష్టాలు తన దృష్టి కి వచ్చాయని వారికి న్యాయం చేసే దిశగా పని చేయాలని ఆదేశించారు. గ్రామానికి సంబంధించిన పూర్తి స్థాయి రిపోర్టు తనకు వీలున్నంత తొందరగా అందజేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష ని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు . కలెక్టర్ కోయ శ్రీహర్ష అందుకు సానుకూలంగా స్పందించారు. మరింత మంది సిబ్బంది ని కేటాయించి రాజాపూర్ గ్రామ రిపోర్టు త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.రాజాపూర్ గ్రామ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని మంత్రి శ్రీధర్ బాబు భరోసా ఇచ్చారని రాజాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు పుల్లెల కొమరయ్య తెలిపారు. వారి వెంట బీసీ సెల్ గ్రామ శాఖ అధ్యక్షులు మాటేటి సాగర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ



సీనియర్ నాయకులు ఎండి,చోటమియా,పుల్లెల సతీష్, పాశం కొమరయ్య, మాటేటి రవి, కన్నూరి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక సమస్యలపై టీబీజీకేఎస్ వినతిపత్రం



**యైటింక్లయిన్ కాలని. (ది క్రైమ్ న్యూస్):** ఏరియా కార్మికుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరుతూ, శనివారం సింగరేణి రామగుండం రెండవ ఏరియా జనరల్ మేనేజర్ బి. వెంకటయ్య కు, టిబిజికెఎస్ ఉపాధ్యాక్షులు ఐలి శ్రీనివాస్ వినతిపత్రం సమర్పించారు. ఉదయం కమిటీ సభ్యులతో కలిసి ఏరియా కార్యాలయానికి వచ్చిన ఆయన జీఎం ను కలిసి వినతిపత్రం అందజేశారు. పోతన కాలనీ విద్యుత్ సబ్ స్టేషన్ లో పూర్తి స్థాయిలో పర్మనెంట్ ఎలక్ట్రీషియన్లను నియమించాలని, ఓసిపి.3 ప్రాజెక్ట్ కార్మికులకు హెచ్ఎంఎం మజ్దూర్ పరీక్షల్లో అర్హత తేదీని సడలింపు చేయాలని, మొత్తము 62 పోస్టులకు అర్హులైన కార్మికులతో అన్ని ఖాళీలు నింపాలని, కావున మూడు సంవత్సరాల సర్వీసు అర్హత తేదిని 31.12.2024 వరకు సడలింపు ఇవ్వాలని యూనియన్ పరంగా ఆయన జీఎం ను కోరారు. ఇక వినతిపత్రం అందించిన వారిలో నాయకులు ఎ. శ్రీనివాస్ రెడ్డి, మామిడి తిరుపతి, ఎం అనిల్ రెడ్డి, మల్లేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డి, కమలాకర్, బి. చంద్రశేఖర్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత కార్యక్రమం చేపట్టిన కాషాయవాదులు





**యైటింక్లయిన్ కాలనీ. (ది క్రైమ్ న్యూస్):** బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శనివారం పట్టణ కమిటీ సభ్యులు న్యూ మారేడుపాక గ్రామంలోనీ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం ఆవరణలో స్వచ్ఛత కార్యక్రమాన్ని నిర్వహించారు. గావ్ ఛలో, బస్తీ ఛలో, కార్యక్రమంలో భాగంగా పట్టణ కమిటీ సభ్యులు ఉదయం గ్రామంలోని శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణాన్ని శుద్ధి చేసి, ఆవరణలోని పిచ్చి మొక్కల్ని తొలగించి, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే శ్రీ హనుమాన్ దేవాలయంలో కూడా ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మూకిరి రాజు, లక్ష్మీనారాయణ, మారేపల్లి శ్రీనివాస్, ఆకుల శశికుమార్, దాసరి శ్రీనివాస్, లింగం నాయక్, పోట్ల వెంకటి, ఆకుల కుమార్, ఐలవేని అనిల్ కుమార్, గంధం శంకర్, ముత్యాల బాలయ్య, చెట్టిపల్లి నాగేందర్, అంకం కుమార్, మారుతి పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తుకు గడువును మరోసారి పొడిగించాలి

**- ప్రజాసంఘాల డిమాండ్**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 12:** ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంథనిలోని మీ సేవ కేంద్రం వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ప్రక్రియ ఈనెల 14తో గడువు ముగిస్తుందని గత వారం రోజులుగా ఆన్లైన్ సర్వర్ పనిచేయడం లేదని గ్రామీణ ప్రాంతాలలోని యువకులు కులం ఆదాయం ధ్రువపత్రాల కోసం తహసిల్దార్ కార్యాలయం మీ సేవలో చుట్టూ తిరుగుతున్నారని దరఖాస్తు లు అధిక సంఖ్యలో ఉండడంవల్ల ధ్రువపత్రాల తయారీలో జాప్యం జరుగుతుందని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇంకా చాలామందికి ఈ పథకం మీద అవగాహన లేక దరఖాస్తులు పెట్టుకోలేదని అన్నారు. ఈరోజు నుండి వరుసగా మూడు రోజులు సెలవు దినాలు కావడం వల్ల చాలామంది దరఖాస్తులకు దూరమవుతున్నారని అన్నారు. ఇట్టి సమస్యలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం వెంటనే స్పందించి రాజీవ్ యువ వికాసానికి దరఖాస్తు గడువును పది రోజుల వరకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఆర్ల సందీప్, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొర్రెంకల సురేష్ ,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బాబు రవి లు పాల్గొన్నారు.

## డా: బి.ఆర్.అంబేద్కర్ జయంతి వేడుకల ఏర్పాట్ల ను పరిశీలించిన ఆర్జీ-త్రీ ఇంచార్జ్ ఎస్వోటుజియం

బి.వి.సత్యనారాయణ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 12:** డా.బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 14 న రామగుండం-త్రీ , అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న జయంతి వేడుకల కోసం స్థానిక రాణి రుద్రమదేవి క్రీడా ప్రాంగణంలోని సి.ఇ.ఆర్. క్లబ్, అంబేద్కర్ విగ్రహం వద్ద చేస్తున్న ఏర్పాట్లను శనివారం రామగుండం-త్రీ ఏరియా ఇంచార్జ్ ఎస్వోటుజియం బి.వి.సత్యనారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ నిర్దేశించిన పనులను, ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. వేడుకలకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు. ఉద్యోగులు, అధికారులు, వారి కుటుంబ సభ్యులు, పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, అధికారులు గుర్రం శ్రీహరి, వి.సునీల్ ప్రసాద్, రాజేంద్ర ప్రసాద్, ఎలక్ట్రికల్ సూపర్వైజర్ సంపత్ తదితరులు ఉన్నారు.

## కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి దళారుల దోపిడిని అరికట్టాలి

- సిపిఐ నాయకులు బోయిని తిరుపతి



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం పోలంపెల్లిలో రోడ్లపై ఆరబోసిన ధాన్యాలను సీపీఐ మండల కార్యదర్శి బోయిని తిరుపతి నాయకులతో కలిసి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ..... వరి కోతలు మొదలైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో రైతులు రోడ్లపైనే వడ్లను ఆరబోసి ప్రయివేటు వ్యక్తులకు అమ్ముకుంటుండగా దళారులు రైతుల నుండి ప్రభుత్వ మద్దతు ధర కన్నా రూ.300 తక్కువకు దాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారని మండిపడ్డారు. ప్రభుత్వం తక్షణమే అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దళారుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి ముత్త స్వామి, నాయకులు గుంటిఅయిలయ్య,ముత్తమల్లయ్య,శ్రీశైలం,ఏఐటీయూసీ నాయకులు పాల్గొన్నారు.

## అంజన్న ఆలయాల్లో ఘనంగా హనుమాన్ జయంతి ఉత్సవాలు

- శ్రీ హనుమత్ విజయోత్సవ దినం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 12:-** శ్రీ హనుమాన్ జయంతి పుణ్య దినమును పురస్కరించుకొని శనివారం శ్రీ హనుమాన్ దేవాలయాల్లో జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. మంథని పట్టణంలోని తమ్మి చెరువు కట్ట, పెంచేరు కట్ట, రావుల చెరువు కట్ట, వాగు గడ్డ, గోదావరి నది తీరంలో గల హనుమాన్ దేవాలయం, బోయిన పేటలో గల శ్రీ బలవీర హనుమాన్ అలాగే అన్ని గ్రామాల్లోని శ్రీ ఆంజనేయ స్వామి ఆలయాల్లో ఆంజనేయ స్వామి జయంతి వేడుకల్లో భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రదక్షిణలు చేశారు. ఆంజనేయస్వామి సింధూర ప్రియుడు గా పేరుగాంచారు. తెల్లని వర్చస్సు కలిగిన శ్రీ ఆంజనేయస్వామి సింధూరం ధరించడానికి గల కారణం గంథం లో చెప్పబడింది. సీతా అమ్మవారు పడమటిలో సింధూరం ధరించిన విషయమై ఆమెను ప్రశ్నించగా ఇలా పడమటిలో సింధూరం భరిస్తే భర్త కు దీర్ఘాయుష్షు కలుగుతుందని చెప్పడంతో తెల్లని వచస్సు కలిగిన ఆంజనేయస్వామి అప్పటినుండి తన శరీరం మొత్తం సింధూరం ధరించడం జరిగింది. అందుకే శ్రీరామచంద్రుడు ఆంజనేయస్వామి విగ్రహానికి మంగళవారం లేదా శనివారం రోజున సింధూరంతో అలంకరిస్తే భక్తుల కోరికలు పూర్తిగా నెరవేరుస్తానని ఆంజనేయ స్వామికి వరం ఇవ్వడం జరిగింది. చాలా మంది భక్తులకు ఒక సందిగ్ధం హనుమాన్ జయంతి ఎప్పుడని నెలకొంది. హనుమాన్ విజయోత్సవ దినం ఎప్పుడూ అనేది సందేహాలు ఉన్నాయి. హనుమంతుని జన్మ తిథి చైత్రమాసం లోనా, వైశాఖంలోనా ఎప్పుడు చేసుకోవాలనే అనుమానం చాలామందిలో కలుగుతుంది. అలాంటి వారు ఈ కథనం చదివితే సందేహాన్ని నివృత్తి చేసుకోవాల్సింది. పరాశర సంహిత అనే గ్రంథం ప్రకారం ఆంజనేయుడు వైశాఖ బహుళ దశమి, శనివారం జన్మించారని తెలిపారు. అదే రోజున హనుమంతుని జన్మ తిథి చేసుకోవాలని చెబుతారు. అయితే కొన్ని ఐతిహాసాల ప్రకారం చైత్ర పౌర్ణమి నాడు నికుంభుడు తదిరత రాక్షసులను సంహరించి హనుమంతుడు విజయం సాధించినట్లు తెలుపబడింది. ఈ కారణంగా ఆ రోజు హనుమద్ విజయోత్సవం చేసుకునే సంప్రదాయం కొన్ని చోట్ల ఉంది. దీన్ని ఉత్తరాదిలో హనుమంతుని జన్మ తిథిగా చేసుకుంటారని పండితులు సూచిస్తున్నారు. అలాగే చైత్ర పూర్ణిమ నాడు హనుమంతుని విజయోత్సవం దక్షిణాదిలో ముఖ్యంగా తెలంగాణా ప్రాంతంలో చాలా ఘనంగా జరుపుకుంటారు. ఆంజనేయస్వామి వారి నిలువెత్తు విగ్రహంతో శోభా యాత్రగా ఊరేగిస్తారు. చైత్ర పూర్ణిమ హనుమత్ విజయోత్సవం నుండి నుంచి 41 రోజుల పాటు ఆంజనేయునికి భక్తులు దీక్షకు ఉపక్రమిస్తారు.

# టీవీ సీరియల్లకు గుడ్ బై చెప్పి ప్రభుత్వ అవకాశాలతో ఉపాధి పొందండి

- ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ



**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీలోని దుర్గాబాయి దేశ్ ముఖ్ మహిళా శిశు వికాస కేంద్రంలో రాష్ట్ర మహిళా సహకార అభివృద్ధి సంస్థ, మోవో సొసైటీ సహకారంతో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ ఆటో డ్రైవింగ్ శిక్షణ కార్యక్రమాన్ని శనివారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి మాట్లాడుతూ. మహిళలను కోటీశ్వరులుగా చేయాలన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆకాంక్షకు అనుగుణంగా మహిళలకు ఆర్థిక స్థితిగతులు మెరుగుపరిచేందుకు స్వయం ఉపాధి కల్పిస్తూ స్వయం సహాయక సంఘాల ఆధ్వర్యంలో క్యాంటీన్ల నిర్వహణ, ఆర్టీసీ అద్దె బస్సుల కొనుగోలు, పెట్రోల్ బంకుల ఏర్పాటు వంటి కార్యక్రమాలను ప్రభుత్వం చేపట్టిందని గుర్తు చేస్తూ మహిళలకు ఎలక్ట్రికల్ ఆటోలు నడపడంలో శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే కవ్వంపల్లి తెలిపారు. ఏ కార్యక్రమం మొదలు పెట్టినా మహిళా సంక్షేమ పథకాలతో మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. ఉచిత బస్సుతో మహిళలకు మేలు చేకూరి, ప్రయాణ ఖర్చు వారి కుటుంబాలకు మిగులుగా మారిందన్నారు. ఎలక్ట్రికల్ ఆటోలు నడపటంలో మహిళలకు శిక్షణ ఇవ్వడమే కాకుండా ఆటోల కొనుగోలుకై పెట్టుబడి సాయమందిస్తామని టీవీ సీరియల్లకు పరిమితం కాకుండా ప్రభుత్వపరంగా కల్పించే అవకాశాలతో మహిళలు ఉపాధి పొందాలన్నారు. ఈ-ఆటోల ద్వారా పాఠశాల విద్యార్థులను ఆటోల్లో తీసుకెళ్లడంతో మహిళలు నికర ఆదాయం పొందగలుగుతారని పేర్కొంటూ. పెరుగుతున్న జీవన ప్రమాణాలకు, ఖర్చులకు అనుగుణంగా మహిళలు కూడా సంపాదిస్తే వారి కుటుంబాలు ఆర్థికంగా బలపడతాయన్నారు. రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్ పర్సన్ శోభారాణి మాట్లాడుతూ.... మహిళా సాధికారతకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి మహిళలకు బ్యూటీషియన్, టైలరింగ్ వంటి వాటిల్లో మాత్రమే శిక్షణ ఇస్తూ డ్రైవింగ్ లోను శిక్షణ ప్రారంభించామన్నారు. మహిళా కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఈ ఆటో డ్రైవింగ్ శిక్షణ ద్వారా హైదరాబాదులో చాలామంది ఉపాధి పొందుతుండగా రానున్న రోజుల్లో మొబైల్, టీవీ, మోటార్ రంగంలోనూ మహిళలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని శోభారాణి తెలిపారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ..... మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతుందని ఐకెపి ద్వారా ధాన్యం కొనుగోలు, అమ్మ ఆదర్శ పాఠశాలలు, పెట్రోల్ బంకుల మంజూరు వంటివి ఇందులో భాగమని అన్నారు. నిర్దిష్ట గమ్యాన్ని సురక్షితంగా చేరవేర్చేందుకు ప్రజా రవాణా సాధనాలను నడిపించేవారు కూడా మహిళలే అయి ఉండాలని సూచిస్తూ కరీంనగర్ లో ప్రవేశపెట్టిన ఈ డ్రైవింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకొని దేశంలోని మహిళలకు కరీంనగర్ ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం మహిళా ప్రాంగణంలో వివిధ శిక్షణలు పొందిన పలువురు మహిళలకు సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, మోవో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి జై భారతి, జిల్లా సంక్షేమ అధికారి సబిత, దుర్గాబాయి మహిళా శిశు వికాస కేంద్రం మేనేజర్ సుధా రాణి, సీఐ శ్రీలత, జిఎం సుభద్ర, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్నరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హక్కులు తెలిస్తేనే ప్రశ్నించే తత్వం వస్తుంది

- రాజ్యాంగంపై ప్రభుత్వాలకు చిత్తశుద్ధి లేదు
- రాజ్యాంగంలో ఏముందో తెలియకపోవడం బాధాకరం
- మనువాద సిద్ధాంతాలను అమలు చేస్తున్న బీజేపీ
- అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ
- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ -మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్





**భూపాలపల్లి/కాటారం/ఏప్రిల్ - 12:(ది క్రైమ్ న్యూస్):** డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రజలకు తెలిస్తేనే ప్రశ్నించే తత్వం వస్తుందని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అన్నారు. కాటారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో బహుజన సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ స్తూపాన్ని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్, మాజీ జెడ్పీ చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిణీ రాకేష్‌తో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం, హక్కుల గురించి అవగాహణ లేకుంటే ధైర్యం ఉండదన్నారు. ఈ క్రమంలోనే రాజ్యాంగంలోని విషయాలు ప్రజలకు తెలిస్తే మనల్ని ప్రశ్నిస్తారనే కుట్రలు దాగి ఉన్నాయన్నారు. రాజ్యాంగ నిర్మాణం జరిగి 75ఏండ్లు గడుస్తున్న రాజ్యాంగం కోసం ప్రజల్లోకి తీసుకెళ్లే పరిస్థితులు రావడం బాధాకరమన్నారు. అయితే ఇన్నేండ్లుగా పరిపాలన చేస్తున్న ప్రభుత్వాలకు రాజ్యాంగంపై చిత్తశుద్ధి లేదని, అసెంబ్లీ, పార్లమెంట్‌లో రాజ్యాంగం గురించి మాట్లాడటం, అవసరమైతే అర్టికల్ గురించి చెప్పడం తప్ప ప్రజల్లోకి తీసుకెళ్లాలనే ఆలోచన చేయలేదన్నారు. ప్రజలకు రాజ్యాంగం గురించి తెలియజేయాలనే తపనతోనే అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. అయితే విద్యార్థి దశలోనే రాజ్యాంగంపై అవగాహణ కల్పించాలనే ఆలోచన ప్రభుత్వాలు ఎందుకు చేయడం లేదని ఆయన ప్రశ్నించారు. ఈ క్రమంలో పాఠ్యాంశాల్లో రాజ్యాంగాన్ని చేర్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఒకవైపు పాలకులు రాజ్యాంగం పరిరక్షించాలని మాట్లాడుతూనే మరోవైపు రాజ్యాంగంపై ప్రమాణాలు చేసి అసెంబ్లీ, పార్లమెంట్, లోక్‌సభల్లో రాజ్యాంగానికి వ్యతిరేకంగా నిరసనలు చేయడం మాట్లడటం జరుగుతుందన్నారు. బీజేపీ నేత అమిత్‌షా పార్లమెంట్‌లో అంబేద్కర్ గురించి అవమానకరంగా మాట్లాడారని, ఇంతకంటే దురదృష?కరం ఏముంటుందన్నారు. దేశంలోని ప్రజలకు సమాన హక్కులు కల్పించాలని, సమానంగా జీవించాలని రాజ్యాంగంలో పొందుపర్చి ఉందన్నారు. అయితే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అగ్రవర్ణాలకు మనువాద సిద్ధంతాలను నూటికి నూరు శాతం అమలు చేస్తూ ఒక్క మతం కోసమే పని చేస్తుందన్నారు. కేవలం హిందుత్వాని ఎలా పెంచాలనే ఆలోచన తప్ప విద్యావకాశాలు, వ్యవసాయ రంగాలను ఎలా కాపాడాలనే ఆలోచన చేస్తలేదని ఆయన విమర్శించారు. ఆర్థికంగా విద్యాపరంగా పేదరికరంగాల్లో 50అంశాల్లో మనం వెనుకబడిపోయామని, బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఈ పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు. అనేక ఏండ్లు పరిపాలన చేసిన కాంగ్రెస్ పార్టీ అధికారం కోసం అనేక అబద్దాలు ఆడుతుందన్నారు. ఆనాడు గరీబ్ హటావ్ అనే నినాదంతో అధికారంలోకి వచ్చిందని, కాంగ్రెస్ పాలనలో పేదరికం పోయిందా అని ఆయన ప్రశ్నించారు. ఈనాడు రాష్ట్రంలో సైతం అనేక అబద్దాలు, మాయమాటలతో అధికారంలోకి వచ్చి తెలంగాణ ప్రజలను నట్టేల ముంచిందన్నారు. ప్రజలకు ఇచ్చిన ఒక్క వాగ్దానం కూడా పూర్తిగా అమలు చేయలేదని, ఈ ప్రభుత్వం మూలంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ కుప్పకూలిపోయిందని ఆయన అన్నారు. అంబేద్కర్ వారసులు రాజ్యాంగంపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. రాజ్యాంగాన్ని అవమానపర్చింది రెండు పార్టీలే....పుట్ట మధూకర్, మాజీ ఎమ్మెల్యే, మంథని రాజ్యాంగానికి తూట్లు పొడిచింది కాంగ్రెస్ పార్టీ అయితే అవమానపర్చింది బీజేపీ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. శనివారం కాటారం అంబేద్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ స్థూపాన్ని ఆవిష్కరించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆనాడు అవమానపర్చిన రెండు పార్టీలు ఈనాడు రాజ్యాంగం బుక్కు పట్టుకోకుండా అంబేద్కర్ పేరు ఎత్తకుండా ఉండలేకపోతున్నారని అన్నారు. ఈనాడు బీజేపీ పార్టీ అంబేద్కర్ జయంతి అభియాన్ అనే కార్యక్రమాన్ని చేపట్టితే సంవిధాన్ బచావ్ అంటూ రాహుల్ గాంధీ యాత్రను చేపట్టారని ఆయన తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమం కోసం ఆనాడు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలో ఏముందో తెలుసుకోకపోతే చరిత్ర సృష్టించలేమని అన్నారు. 1950లో అమలులోకి వచ్చిన రాజ్యాంగం గురించి తెలియకుండా చేసింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానపర్చింది కూడా ఆ పార్టీనేనని అన్నారు. అదే పార్టీ ఈనాడు రాజ్యాంగం బుక్కు పట్టుకుని తిరుగుతాండ్లని ఎద్దేవా చేశారు. ఆనాడు అంబేద్కర్ అణగారిన వర్గాల గురించి ఆలోచన చేసి రాజ్యాంగం రాసి ఉండకపోతే ఈనాడు అగ్రవర్ణాలు, భూస్వాముల ముందు చెప్పులు చేతపట్టుకుని నడిచేవాళ్లమని ఆయన అన్నారు. రాజ్యాంగంలో అన్ని వర్గాలకు సమాన హక్కులు ఉండాలని ఉందని, అయితే ప్రస్తుతం మనం సమాన హక్కులు పొంది బతుకుతున్నామా, అంటరానితనం నిర్మూలన జరిగిందా అని ఆయన ప్రశ్నించారు. మన కోసం రాజ్యాంగంలో పొందుపర్చిన ఒక్క అంశాన్ని మనం అనుభవించలేదని అన్నారు. ప్రతిపక్ష నాయకుడిగా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తే ఆర్టికల్ 19 బావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తున్నారని, ఈ రాష్ట్రంలో ముఖ్యంగా మంథని నియోజకవర్గంలో జరుగుతోందన్నారు. ఆనాడు మంథని ఎమ్మెల్యే పోలీసులను వాడుకుంటాడ్లని ఆరోపణలు చేశారని, కానీ ఈనాడు పోలీసులే పని చేస్తున్నారు తప్ప నాయకులు పని చేయడం లేదన్నారు. మోసం చేసినోళ్లే మళ్లీ మోసం చేయాలని రాజ్యాంగం పట్టుకుని తిరుగుతాండ్లని, రాష్ట్రానికి వచ్చిన రాహుల్ గాంధీ తాము ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో మహిళలకు రూ.2500 నగదును అకౌంట్‌లో జమ చేశామని చెప్పారని, కానీ ఏ ఆడబిడ్డ ఖాతాలో రూపాయి జమకాలేదన్నారు. అంటే తాము ఏది చెప్పితే అది ప్రజలు నమ్ముతారని, తాము చెప్పేది అర్థం కాదనే ఆలోచన వారిలో ఉందన్నారు. రాహుల్ గాంధీ పిలుపునిచ్చిన జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమంలో ఎక్కడా మంథని ఎమ్మెల్యే కనబడటం లేదని, అభిమానులు ఇచ్చిన అంబేద్కర్ చిత్రపటాన్ని బలవంతంగా పట్టుకుంటున్నారని ఆయన అన్నారు. 40ఏండ్లు ఒక్క కుటుంబానికి అధికారం ఇచ్చిన ప్రజలకు ఏం చేశామనే ఆలోచన చేయడం లేదని, ఏం చేసిండ్లో ఎమ్మెల్యే చెప్పడం లేదని ఆయన అన్నారు. అట్టడుగు వర్గాల్లో ఆలోచన, చైతన్యం తీసుకువచ్చేందుకే తమ ప్రయత్నాలు చేస్తున్నామని, ఏదైనా సాధించాలనే తపన, ఆలోచన లేకపోతే ఈ జన్మ వృధా అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. ఈ క్రమంలోనే అంబేద్కర్ విగ్రహాల ఆవిష్కరణలు, రాజ్యాంగ స్థూపాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టామన్నారు. మహనీయుల మాసం సందర్భంగా దీక్ష చేపట్టిన ప్రతి ఒక్కరు గడపగడపకు వెళ్లి ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చే బాధ్యత తీసుకోవాలన్నారు. భవిష్యత్ తరాల కోసమే తమ ఆలోచన ఉంటుందని, మహనీయుల చరిత్రను చాటి చెప్పి చైతన్యం తీసుకువచ్చే ప్రయత్నం చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.





# మహిళలకు ప్రత్యేక పారిశ్రామిక పార్కులు

- ప్రతి నియోజకవర్గంలో ఏర్పాటు... గ్రామీణ మహిళలకు ప్రాధాన్యం
- రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి






**రామగిరి(ది క్రైమ్ న్యూస్), ఏప్రిల్ 12:** ప్రతి నియోజకవర్గంలో మహిళల కోసం ప్రత్యేకంగా పారిశ్రామిక పార్కులను ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం హైటెక్స్ లో జూన్ 12 నుంచి 14 వరకు నిర్వహించనున్న "ఫుడ్ ఏ ఫెయిర్" రెండో ఎడిషన్ బ్రోచర్ ను ఆయన లాంఛనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, హైటెక్స్ ఎగ్జిబిషన్స్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సంయుక్తాద్వర్యంలో ఈ ప్రదర్శనను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆహార ఉత్పత్తిదారులు, ఆహార శుద్ధి నిపుణులు, ప్యాకేజింగ్ ఇండస్ట్రీ నిపుణులు, చెఫ్స్ తదితరులు ఈ ప్రదర్శనలో పాల్గొని వివిధ అంశాలపై మేధోపర చర్చలు చేస్తారన్నారు. ఐటీ, ఫార్మా మాదిరిగానే వ్యవసాయ, వ్యవసాయాధారిత పరిశ్రమల రంగంలోనూ తెలంగాణను దేశంలోనే మొదటి స్థానంలో నిలపడం తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో పరిశ్రమల ఏర్పాటుకు తెలంగాణలో అనుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇప్పటికే ఈ రంగంలో రూ.16వేల కోట్ల పెట్టుబడులు వచ్చాయని, అవి వివిధ దశల్లో ఉన్నాయన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 7150 ఎకరాల్లో 14 స్పెషల్ ఫుడ్ ప్రాసెసింగ్ జోన్స్ ఉన్నాయని, రాబోయే రోజుల్లో టైర్ 2, టైర్ 3 నగరాలు, పట్టణాల్లో ఏర్పాటు చేసేందుకు ప్రాధాన్యమిస్తామన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 6800కు పైగా మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్స్ ఉన్నాయని, కొత్తగా ఏర్పాటు చేసే ఔత్సాహికులకు ప్రభుత్వం ఆర్థికంగా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమల శాఖ కమిషనర్ మల్సూర్, తెలంగాణ ఫుడ్ ప్రాసెసింగ్ డైరెక్టర్ అఖిల్, "ఫుడ్ ఏ ఫెయిర్" నిర్వాహకులు శ్రీకాంత్, టీజీ శ్రీకాంత్, విశాల రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుదాం

- ప్రభుత్వ రంగ సంస్థల అమ్మకాన్ని అడ్డుకుందాం
- సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ. రామచందర్ కే. రమ





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** కేంద్ర బిజెపి ప్రభుత్వ మతతత్వ రాజకీయాలకు వ్యతిరేకంగా పోరాడుదామని ప్రభుత్వ రంగ సంస్థలను అప్పనంగా కార్పొరేట్ శక్తులకు అప్పగించడాన్ని అడ్డుకుందామని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథ నాయకులు పిలుపునిచ్చారు. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం ఆంతర్గాం మండల కేంద్రంలో జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సీపీఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచందర్, కె. రమక్క లు హాజరై మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం దేశభక్తి పేరుతో, కులము మతం పేరుతో ప్రజలను విభజిస్తూ పాలిస్తున్నారని, ఈ విధానం దేశ అభివృద్ధికి తీవ్ర ప్రమాదమని ఆన్నారు. ఆర్థిక పరిస్థితి క్షీణించిపోతున్న దేశం వెలిగిపోతుందని మోడీ గారు ఉదరగొడుతున్నారని, దేశంలో నిరుద్యోగం పెరుగుతుందని,కార్మికులకు కనీస హక్కులు కరువయ్యయని,లేబర్ కార్డులు తీసుకొచ్చి, నల్ల చట్టాలను రద్దు చేస్తానని చెప్పిన మోడీ దొడ్డిసాటుగా రైతులకు నష్టం చేసే విధంగా చట్టాలు రూపొందిస్తున్నారని, మద్దతు ధర లేక రైతులు ఆర్థికంగా దినదినము తీవ్ర గా నష్టపోతున్నారని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు అప్పనంగా మోడీ గారు అమ్ముతున్నారని, సహజ వనరులను దోచుకోవడానికి అడవుల్లో ఉన్న ప్రజలను ఎన్కౌంటర్ పేరుతో కేంద్ర హోంమంత్రి అమీత్షా చంపుతున్నాడని ఆన్నారు. ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని చెప్పుకునే పాలకులు మనుషులను చంపడం ఏ విధంగా న్యాయమని అన్నారు. రాజ్యాంగాన్ని అమలు చేయకుండా మను ధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తున్నారని, దేశ ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచకుండా కులము మత మత్తులో ప్రజలను ఉంచుతూ ఓట్ల రాజకీయాలు చేస్తున్నారని, తేనె బుసిన కత్తుల లాంటి బిజెపి సర్కార్ మాటలు ప్రజలు గమనించి తమ హక్కుల కోసం పోరాటం చేయకపోతే భవిష్యత్తులో కట్టు బానిసలుగా ఓట్లు వేసే మనుషులుగా తయారు చేస్తారని వారన్నారు. ప్రగతి శీల శక్తులు ఐక్యతతో మతతత్వ రాజకీయాలను ఓడించాలని ప్రజలను పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, ఆడేపు శంకర్, గుమ్మడి వెంకన్న, గొల్లపల్లి చంద్రన్న, మార్త రామన్న, పెండ్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మి, కట్ట తేజేశ్వర్, పి డి ఎస్ యు జిల్లా అధ్యక్షుడు కుమార్, తిగుట్ల రాములు, మార్త రాధ, కొట్టే స్వరూప, కొట్టే తిరుపతి, పెండ్యాల ఓదెలు, బొడ్డుపల్లి రామస్వామి, రాయ మల్లు, శ్రీనివాస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఇషా కంప్యూటర్ ఇనిస్ట్యూషన్‌ను ప్రారంభించిన మండల విద్యాధికారి సీత లక్ష్మి



**ధర్మపురి, ఏప్రిల్ 12, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురిలో నూతనంగా ప్రారంభించబడిన ఇషా కంప్యూటర్ ఇనిస్ట్యూషన్ ను మండల విద్యాధికారి సీత లక్ష్మి చేతుల మీదుగా శనివారం ప్రారంభించారు. ఇషా కంప్యూటర్ ఇనిస్ట్యూట్ ఓనర్ పాకాల రాజేష్ ని ఆమె అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు ఏ ఐ టెక్నాలజీ తో కూడిన కంప్యూటర్ విద్య తో పాటు కూచిపూడి నాట్యము, స్పోకెన్ ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్ క్లాసెస్ చాలా రకాల యాక్టివిటీస్‌ని నూతనంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మరియు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు కంప్యూటర్ శిక్షణ అనంతరము ఉద్యోగ అవకాశాలు కూడా కల్పిస్తున్నట్లుగా వారు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని చుట్టుప్రక్కల గ్రామాల విద్యార్థినివిద్యార్థులువినియోగించుకోవాలనితెలిపారు. ఈకార్యక్రమంలో కేరళస్కూలు కరస్పాండెంట్ శ్యాంసుందర్, నాగ శ్వేత మేడం, సిఅర్ పిరాజ్ కుమార్ సార్ యువకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి మరోక సారి గడువు పొడిగించాలి



**భూపాలపల్లి, ఏప్రిల్ - 12:(ది క్రైమ్ న్యూస్):** రాజీవ్ యువ వికాస పథకానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి రోజున ఏప్రిల్ 14 ఆఖరి తేదీ ప్రకటించడానికి వ్యతిరేకిస్తూ తెలంగాణ మాల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పొనగంటి మధుకర్ పేర్కొన్నారు. మహనీయుల జయంతి వేడుకల రోజున పథకాలను తేదీలను పొడిగించాలని వారు ప్రభుత్వాన్ని కోరారు ఆదాయం కులం సర్టిఫికెట్ల విషయంలో తాసిల్దార్ కార్యాలయంలో సర్వర్ డౌన్లోడ్ అవ్వడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు పేర్కొన్నారు ప్రభుత్వ అధికారులు కానీ ప్రభుత్వం గానీ పునరాలోచన చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో టేకుమట్ల మండల నాయకులు గూడ సదయ్య, కర్నే సుధాకర్, ఈశ్వర్, పొన్నగంటి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

# నేల రాలిన వృక్షం....

- వనజీవి రామయ్య మరణం ప్రకృతికి తీరని లోటు....
- రామయ్యకు ఘన నివాళి.. గుర్తుగా మొక్కను ఇచ్చారు
- హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న....



**మహబూబాబాద్, ప్రతినిధి ఏప్రిల్ 12(ది క్రైమ్ న్యూస్):** రామయ్యతో తనకున్న అనుబంధం ఎనిమిది సంవత్సారాలు మరువలేనిది హరిత మిత్ర అవార్డు గ్రహీత ప్రకృతి ప్రేమికుడు దైద వెంకన్న. వనజీవి రామయ్య మృతి ప్రకృతి కి తీరని లోటు అని. వారి మరణ వార్త విని ద్విగ్భ్రాంతికి గురికావడం జరిగింది. రామయ్య లేక పోవడంతో ప్రకృతి కూడా కన్నీరు పెట్టుకుంది. వృద్ధ వయస్సులో కూడా చెట్లే పెంపకమే లక్ష్యంగా భావించి, చెట్ల సంరక్షణ కోసం తన జీవితన్నె త్యాగం చేసి. నేటి తరం గుర్తుపెట్టుకుని, ప్రతి ఒక్కరు చెట్లను నాటి వాటి అభివృద్ధికి పాటుబడినప్పుడే వారి ఆశయానికి నిదర్శనమని ఆన్నారు. వనజీవి రామయ్య కి నివాళులు అర్పిస్తూ వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలిపారు. నా తుది శ్వాస వరకు మీ అత్మ శాంతి కొరకే మొక్కలు నాటుతా దైద వెంకన్న. కార్యక్రమంలో మొక్కల వెంకటయ్య దంపతులు. కొట్టు సాంబయ్య. వరంగల్ ప్రకాష్. పాల్గొన్నారు.

## ఇసుక దందాను అరికట్టడంలో జిల్లా అధికారులు విఫలం

- సిపిఐ ఎంఎల్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్....

**భూపాలపల్లి, ఏప్రిల్ -12:(ది క్రైమ్ న్యూస్):** చిట్యాల టేకుమట్ల మండలంలో విచ్చలవిడిగా ఇసుక దందా కొనసాగుతోంది నియోజకవర్గంలోఉన్నటువంటిఅన్నిమండలాలకు ఇతర నియోజకవర్గాలకు కూడా ఇక్కడి నుండి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారు. ప్రభుత్వ వర్కులకు లేదా ఇల్లు కట్టుకుంటే ఇసుకను తరలించాలని చెప్తూనే విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా కొనసాగుతోంది. ఒకపక్క వేసవి ఎండలు విపరీతంగా కొడతా ఉన్నాయి చలి వాగు ప్రవాహిత ప్రాంతాల్లో ఉన్నటువంటి త్రాగునీటి బోర్లు ఎత్తిపోతున్నాయి ప్రజలకు తాగడానికి కూడా నీళ్లు దొరికే పరిస్థితి రానున్న కాలంలో కానరావడం ఉండదు అయినప్పటికీ ఇసుక దందా మాత్రం ఆగడం లేదు కనీసం ఇసుక తరలిస్తున్న వెహికల్స్ కి కనీసం కాగితాలు లేని పరిస్థితి డ్రైవర్లకు లైసెన్స్ ఉండదు మైనర్ బాలురే బండిని నడుపుతున్నారు వాళ్ళ ఇష్టానుసారంగా రోడ్డుపైన ఉరుకుతున్నారు అయినప్పటికీ అధికారులు పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఈ రెండు మండలాలలో ఉన్నటువంటి ఇసుకను పరకాల ప్రాంతాలలో డంపు చేసుకుంటూ పట్టణ ప్రాంతాలకు విచ్చలవిడిగా అమ్ముకుంటున్నారు ఏదైనా ప్రమాదం జరిగితే కనీసం ఇన్సూరెన్స్ ఉన్న బండి ఒక్కటి కానరావడం లేదు ఇంత విచ్చలవిడి దందా జరుగుతున్న ఎందుకు పట్టించుకోకపోవడం లేదు అని అడుగుతా ఉన్నాం తక్షణమే ఇసుక దందానుఅరికట్టే సహజ వనరులను రాత్రనకా పగలనకా విచ్చలవిడిగా దోసుకోని పోతున్నారు కొందరు వ్యక్తుల అక్రమ సంపాదన కోసం విచ్చలవిడి దందా కొనసాగిస్తున్నారు అని,తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

# హద్దులు దాటిన అభిమానం...

- రక్తంతో పుట్ట దంపతుల ఫోటో ఆర్ట్



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఏప్రిల్ 12:** సాధారణంగా అభిమానానికి ఓ హద్దు ఉంటుంది. రాజకీయ నాయకుడికైనా సినిమా హిరోకైనా అభిమానులు ఉండటం సహజం...వారివారి అభిమానాన్ని వివిధ రూపాల్లో చాటుకుంటారు. కానీ ఇక్కడ మాత్రం అందుకు బిన్నంగా అభిమానం హద్దు దాటి ఓ అడుగు ముందుకు వేసింది. ఓ అభిమాని తన అభిమాన నాయకుడి చిత్రాన్ని ఏకంగా తన రక్తంతోనే తీర్చిదిద్దాడు. కాటారం మండలం కేంద్రానికి చెందిన మున్నా అనే మైనార్టీ యువకుడు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్‌కు వీరాభిమాని..అయితే మున్నా తన అభిమాన నాయకుడు పుట్ట మధూకర్ శైలజ దంపతుల ఫోటోను తన రక్తంతో ఆర్ట్ వేశాడు. శనివారం కాటారం మండల కేంద్రంలో జరిగిన ఓ కార్యక్రమంలో మున్నా ఆర్ట్ వేసిన పుట్ట దంపతుల చిత్రాన్ని అభిమాన నాయకుడు పుట్ట మధూకర్‌కు అందజేశారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ మొదట ఆశ్చర్యానికి గురైనా తనంటే ఇంత అభిమానం ఉన్న అభిమాని దొరకడం అదృష్టమంటూ యువకుడిని అభినందించారు.

## స్వామి వారిని దర్శించుకున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు



**ధర్మపురి, ఏప్రిల్ 12, (ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ధర్మపురి శ్రీ లక్ష్మీ నృసింహా స్వామి వారిని విశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్, ప్రాంత గోరక్ష టోలి సభ్యులు ఊట్కూరి రాధాకృష్ణారెడ్డి, వాయుపుత్ర విభాగ కార్యదర్శి జనార్దన్ రెడ్డి శనివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సామాజిక సమరసత ప్రాంత టోలి సభ్యులు అల్లం దుర్గాప్రసాద్, సమరసత జిల్లా ప్రముఖ్ కస్తూరి రాజన్న, నగర ఉపాధ్యక్షులు గాద లక్ష్మణ్, సహకార దర్శులు ఎలగందుల రవి, కలికోట రాజేష్, మాత్రమండలి మండల సంయోజిక సంగి మంజుల, బజరంగ్దళ్ మండల సహ సంయోజక్ ఇరిశెట్టి మనీష్, నగర సహసంయోజక్ ఆసం సురేష్, దివిటి శ్రీకాంత్, కాశెట్టి హరీష్, ధౌవటం చందు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల వేతనాలు చెల్లించాలని ధర్నా...

- బిజెపి నేతలు మద్దతు తెలిపారు



**శామీర్ పేట, ఏప్రిల్ 12 (ది క్రైమ్ న్యూస్):** కార్మికుల వేతనాలు చెల్లించాలని కార్మికులతో శామీర్ పేట బిజెపి నేతలు పాల్గొని కార్మికులకు మద్దతు తెలిపారు. శనివారం శామీర్ పేట మండలం లాల్ గడి మలక్ పేట గ్రామపంచాయతీ కార్మికులు గత కొన్ని నెలలుగా వేతనాలు చెల్లించడం లేదని గ్రామపంచాయతీ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నారు. కార్మికులకు మద్దతుగా షామీర్పేట్ మండల బిజెపి నేతలు నిలిచి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కార్మికులకు వేతనాలు అందే వరకు వారికి తోడుగా ఉండి మద్దతు తెలుపుతామని తెలిపారు.

## వయోవృద్ధున్ని స్ఫూర్తిమానసిక వికలాంగుల స్కూల్‌కి తరలించిన శిశు సంక్షేమ శాఖ ఎఫ్ఆర్ఓ స్వర్ణలత



**మంథని, (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా బండారి గ్రామం వద్ద దిక్కుతోచని స్థితిలో పడి ఉన్న సుమారు85 సంవత్సరాలు ఉన్న వయోవృద్ధున్ని నిన్న సుమారు రాత్రి 11 గంటలకు సమయంలో మసీదు దగ్గర పడి ఉండడంతో ఆ చుట్టు ప్రక్కల వారు పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించగా అతని వద్దకి వెళ్లి వారు వెను వెంటనే తనకీ స్ఫూర్తి మానసిక వికలాంగుల స్కూల్లో టెంపర్వరి షెల్టర్ అందించడం జరిగింది. ఈ సమాచారాన్ని పెద్ద పల్లి ఎస్సై మల్లేష్ గారు జిల్లా మహిళా శిశు సంక్షేమ వయోవృద్ధులు వికలాంగుల శాఖ అయిన వేణుగోపాల్ రావు గారికి అందించగా వెంటనే వారి ఆదేశాల మేరకు ఫీల్డ్ రెస్పాండ్ అధికారి స్వర్ణలత ఆ వయోవృద్ధిని వద్దకు వెళ్లి అతని సమాచారం కొరకు ప్రయత్నించి తన వివరాలు తెలుసుకోవడం జరిగింది. ఇట్టి సమాచార నిమిత్తం వెంటనే ఫీల్డ్ రెస్పాండ్ అధికారి స్వర్ణలత వారి కుమారునికి సమాచారాన్ని అందించి వారికి కౌన్సిలింగ్ ఇవ్వగా వారు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారని, మరియు తన ఆరోగ్యం కూడా సహకరించడం లేదని చెప్పడంతో, ఆ వయోవృద్ధున్ని ఆరోగ్య పరిస్థితి నిమిత్తం వెంటనే 108 కి ఫోన్ చేసి అతనిని పెద్దపల్లిలో గల గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించి అక్కడి వైద్య బృందంతో మాట్లాడి తనకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరడం జరిగింది.

# 30 ఏళ్ల వయస్సులో స్లిమ్‌గా మారాలంటే ఈ 6అలవాట్లను అలవర్చుకోండి.. ఇక మీకు తిరుగుండదంతే..

ప్రస్తుత కాలంలో అధిక బరువు సమస్య చాలామందిని వెంటాడుతోంది. అయితే, బరువు తగ్గించే ప్రయాణాన్ని ఏ వయసులోనైనా ప్రారంభించవచ్చనడంలో ఎలాంటి సందేహం లేదు. కానీ, బరువు తగ్గే ప్రయాణంలో శరీర సామర్థ్యం కూడా మారుతుందని అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. అందువల్ల, వయస్సు ప్రకారం బరువు తగ్గించే ప్రణాళికను రూపొందించడం చాలా ముఖ్యమంటున్నారు ఆరోగ్య నిపుణులు.. 30 సంవత్సరాల వయస్సులో చాలా మంది ప్రజలు ఊబకాయాన్ని కలిగి ఉంటారు. మీరు కూడా ఇందులో ఒకరిగా ఉన్నట్లయితే, జిమ్‌లో చేరే ముందు, ఖచ్చితంగా ఇక్కడ పేర్కొన్న చిట్కాలను అనుసరించండి. ఎందుకంటే ఇది శరీరాన్ని కొవ్వు రహితంగా మార్చడంలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. సాధారణంగా చాలా మంది దీనిని విస్మరిస్తారు.. జిమ్‌కి వెళ్లిన తర్వాత కూడా అలాంటివారు చాలా కాలం పాటు కొవ్వుతో ఇబ్బంది పడుతున్నారు. ఒత్తిడి లేకుండా ఉండటం: 30 ఏళ్ల వయసులో టెన్షన్‌కు లోటు ఉండదు.. కానీ ఒత్తిడి మీ బరువు తగ్గించే ప్రయాణాన్ని నెమ్మదిస్తుందని అర్థం చేసుకోవడం ముఖ్యం.. తక్కువ కేలరీలు తీసుకోవడం, తీవ్రంగా వ్యాయామం చేయడం ద్వారా మీరు ఎంత ప్రయత్నించినా బరువు తగ్గరు.. ఈ క్రమంలో తరచూ ఒత్తిడికి గురైతే, బరువు తగ్గడం



కూడా కష్టమవుతుంది.. నిద్రకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి: చాలా మంది నిద్రకు ప్రాధాన్యత ఇవ్వరు. అలాంటి వారిలో నిద్రించడానికి లేదా లేవడానికి ఎటువంటి నిర్ణీత సమయం ఉండదు. అంతేకాకుండా 6-7 గంటలు తగినంత నిద్రపోతున్నారా లేదా అనే దానిపై శ్రద్ధ చూపరు. నిద్రలేమి ఊబకాయంతో సహా అనేక తీవ్రమైన ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. అటువంటి పరిస్థితిలో మీరు తగినంత సేపు నిద్రపోవడం చాలా ముఖ్యం.. చక్కెర, డైట్ సోడా, ఆల్కహాల్‌కు దూరంగా ఉండండి: 30 సంవత్సరాల వయస్సులో చాలా మంది ప్రజలు చక్కెర, డైట్ సోడా, ఆల్కహాల్ వంటి మత్తు పదార్థాలను క్రమం తప్పకుండా తీసుకోవడం ప్రారంభిస్తారు. అటువంటి పరిస్థితిలో, బరువు తగ్గడం చాలా కష్టం అవుతుంది. ఎందుకంటే ఇవన్నీ శరీరంలో కొవ్వును పెంచడానికి పని చేస్తాయి. డైట్ సోడాను క్యాలరీ ఫ్రీ డ్రింక్ అని పిలిచినప్పటికీ, దానికి జోడించిన కృత్రిమ స్వీటెనర్ ఆరోగ్యానికి హానికరం.. జంక్ ఫుడ్స్ కాకుండా ఇంటి ఆహారాన్ని తినండి: జంక్ ఫుడ్స్ తినే వారికి ఊబకాయం అనేది అతిపెద్ద సమస్యగా మారుతుంది. అటువంటి పరిస్థితిలో, మీరు స్థూలకాయాన్ని వదిలించుకోవాలనుకుంటే ముందుగా మీ ఆహారం నుండి జంక్ ఫుడ్స్, ఫాస్ట్ ఫుడ్స్ పూర్తిగా తొలగించండి. బదులుగా ఇంటి ఆహారాన్ని తినండి. మీకు మీరే వంట చేసుకుంటే ఈ ప్రక్రియ మీకు చికిత్స లాగా కూడా ఉంటుంది. వేగంగా తినడం, ఆకలితో ఉండటం లాంటివి చేయకండి: బరువు తగ్గడంలో ఉపవాస ప్రణాళిక ప్రయోజనకరంగా ఉంటుంది. కానీ ఇది ఆకలికి పూర్తిగా భిన్నమైనది. ఎందుకంటే ఇందులో మీరు ఆహారాన్ని పూర్తిగా వదులుకోవాల్సిన అవసరం లేదు. బదులుగా, ఇందులో మీరు ఆహారం, నాణ్యత, పరిమాణంపై శ్రద్ధ వహించాలి. మీకు ఆకలిగా అనిపించినప్పుడు మాత్రమే మీరు ఆహారం తినేలా చూసుకోవాలి.. మీ కడుపుని ఎప్పుడూ ఖాళీగా ఉంచకండి.. వేగంగా కూడా తినకండి.. ప్రొటీన్: బరువు తగ్గడానికి ప్రతి భోజనంలో ప్రోటీన్‌ను చేర్చుకోండి.. ఇది జీవక్రియను పెంచుతుంది. ఇంకా కేలరీలను బర్న్ చేయడానికి అవసరం. కండరాలు, ఎముకలను నిర్మించడంలో ప్రోటీన్ కూడా ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది.

## టీబీ రోగుల్లో కనిపించని దగ్గు లక్షణం.. ఆందోళ చెందుతోన్న వైద్య నిపుణులు! ఎందుకంటే..

భారత్‌తోసహా ప్రపంచవ్యాప్తంగా ప్రతీయేట క్షయవ్యాధి కేసులు గణనీయంగా నమోదవుతున్నాయి. మైకోబాక్టీరియం ట్యూబర్‌క్యులోసిస్ అనే బ్యాక్టీరియా వల్ల ఈ వ్యాధి వస్తుంది. వ్యాధి చాలా సందర్భాలలో ఊపిరితిత్తులను ప్రభావితం చేస్తుంది. అయితే కొంతమందికి కిడ్నీ, మెదడు, వెన్నెముకలో కూడా వ్యాధి వస్తుంది. అత్యంత సాధారణ లక్షణం నిరంతర దగ్గు. అందుకే మూడు వారాల పాటు దగ్గు ఉంటే టీబీ పరీక్షలు చేయించుకోవాలని వైద్యులు కూడా సూచిస్తుంటారు. అయితే దగ్గు రాకపోయినా ఒక వ్యక్తి టీబీ బారిన పడతాడా? అనే సందేహం మీకు కలిగి ఉంటుంది. దీని గురించి వైద్య నిపుణులు ఏం చెబుతున్నారో ఇక్కడ తెలుసుకుందాం.. చాలా మంది టీబీ రోగుల్లో దగ్గు వంటి లక్షణాలు కనిపించవని తాజా పరిశోధనలో వెల్లడైంది. ది లాన్సెట్ ఇన్ఫెక్షియస్ డిసీజెస్‌లో ప్రచురించబడిన పరిశోధన ప్రకారం.. ఆసియాలో తో బాధపడుతున్న వారిలో 80 శాతం మందిలో దగ్గు లక్షణాలు లేవని పేర్కొంది. శాస్త్రవేత్తల బృందం నిర్వహించిన ఈ అధ్యయనంలో చికిత్స కోసం ఆసుపత్రికి వచ్చే టిబి రోగులలో నిరంతర దగ్గు వంటి లక్షణాలు చాలా అరుదుగా కనిపిస్తాయట నిజానికి, టీబీ రోగుల్లో దగ్గు లక్షణాలు లేకపోవడం ఆందోళన కలిగించే అంశం అని పరిశోధకులు అంటున్నారు. దగ్గు వంటి ప్రధాన లక్షణాలు రోగులలో ఎందుకు కనిపించవు అనే విషయంపై పరిశోధకులు మరింత కృషి చేయాలని నిపుణులు అంటున్నారు. లేడీ హార్డింజ్ హాస్పిటల్‌లోని మెడిసిన్ విభాగంలో హెచ్‌ఓడి ప్రొఫెసర్ డాక్టర్ ఎల్‌హెచ్ ఘోటేకర్ మాట్లాడుతూ.. టీబీ రోగులలో నిరంతర దగ్గు చాలా ముఖ్యమైన లక్షణం. ఇక వేళ రోగిలో దగ్గు కనిపించకపోతే టీబీ వ్యాధిని సకాలంలో గుర్తించడంలో బాధితులు విఫలం అవుతారు. బాధితుల్లో దగ్గు లక్షణాలు కనిపించకపోవడం అనే విషయంపై పరిశోధకులు దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఈ లక్షణాలు కనిపించకపోతే టీబీని గుర్తించడంలో మరింత జాప్యం జరుగుతుంది.



దీనివల్ల వ్యాధి తీవ్రత పెరుగుతూనే ఉంటుంది. ఫలితంగా ఇతర అవయవాలకు కూడా టీబీ వ్యాపించే ప్రమాదం ఉంది. ఇది మరణానికి దారి తీసే అవకాశం ఉంది. అటువంటి పరిస్థితుల్లో ఇతర లక్షణాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడం చాలా అవసరం. దగ్గు కాకుండా టీబీ వ్యాధిగ్రస్తుల్లో కనిపించే ఇతర ఈ లక్షణాలు ఏవంటే.. టీబీ ప్రధాన లక్షణాలు ఏవంటే.. బరువు వేగంగా తగ్గిపోవడం, రాత్రి వేళల్లో చెమటలు, ఎప్పుడూ అలసిపోతూ ఉండటం, ఛాతి నొప్పి శ్లేష్మం, రక్తంతో దగ్గు

## క్యాన్సర్ నుంచి కోలుకున్న తర్వాత మళ్లీ మళ్లీ ఎందుకు తిరగబెడుతోంది..? దీనిని అడ్డుకోలేమా..

క్యాన్సర్ అత్యంత ప్రమాదకరమైన వ్యాధి. ఈ వ్యాధి శరీరాన్ని గుల్ల చేస్తుంది. చికిత్స కూడా అదే స్థాయిలో తీవ్ర వేధనకు గురి చేస్తుంది. అయితే రొమ్ము క్యాన్సర్, నోటి క్యాన్సర్.. వంటి సందర్భాల్లో చికిత్స విజయవంతంగా పూర్తైన తర్వాత.. పూర్తిగా కోలుకుంటారు. కానీ 25 ఏళ్లు, 30 ఏళ్ల తర్వాత మళ్లీ క్యాన్సర్ బయటపడుతుంది. ఇలాంటి వారి జీవితాల్లో క్యాన్సర్ మరోసారి విధ్వంసం సృష్టించింది. దీంతో క్యాన్సర్ చికిత్స తర్వాత, ఈ వ్యాధి మళ్లీ మళ్లీ ఎందుకు పునరావృతమవుతుంది? అనే ప్రశ్న ప్రతి ఒక్కరినీ వేధిస్తోంది. అనారోగ్యకరమైన జీవనశైలి కారణంగా, గత కొన్ని దశాబ్దాలుగా క్యాన్సర్ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. గతంతో పోల్చితే ఈ వ్యాధి గురించి ప్రజలు ప్రస్తుతం మరింత అవగాహనతో ఉన్నారు. అందువల్ల సకాలంలో రెగ్యులర్ చెకప్‌ల కారణంగా ఎక్కువ కేసులు గుర్తించి చికిత్స తీసుకుంటున్నారు. చాలా మంది క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తించ గలుగుతున్నారు. చికిత్స చేయించుకున్న తర్వాత ప్రజలు క్యాన్సర్ నుంచి విముక్తి పొందుతున్నారు. అయితే ఒకసారి క్యాన్సర్ నయమైన తర్వాత, అది ఇతర అవయవాలలో అభివృద్ధి చెందడం లేదంటే అదే భాగంలో తిరిగి విజృంభించడం వంటివి ఎందుకు జరుగుతాయో.. అందుకు కారణం ఏమోటో ఇక్కడ తెలుసుకుందాం.. నిపుణులు ఏమంటారు? క్యాన్సర్ వెనుక కారణం కణాల అనియంత్రిత పెరుగుదల. దీని వెనుక మన అనారోగ్య జీవనశైలి, అధిక ధూమపానం, ఇతర కారణాలు ఉన్నాయి. కానీ చాలా సందర్భాలలో క్యాన్సర్ నయమైతే, అది శరీరంలోని ఇతర భాగాలలో మళ్లీ సంభవిస్తుందని డాక్టర్ అజయ్ కుమార్ చెబుతున్నారు. క్యాన్సర్ మళ్లీ ఎందుకు వస్తుంది? క్యాన్సర్ అనేది ఒక ప్రమాదకరమైన వ్యాధి. ఇది చాలా సందర్భాలలో నయమైన తర్వాత మళ్లీ వస్తుంది. నేడు, క్యాన్సర్ చికిత్సకు అనేక చికిత్సలు అందుబాటులో ఉన్నాయి. ఇవి క్యాన్సర్‌ను నయం చేస్తాయి. అయితే క్యాన్సర్ పునరావృతానికి మాత్రం అనేక కారణాలు కారణమవుతాయి. పునరావృతమయ్యే క్యాన్సర్ వెనుక ఉన్న అతి పెద్ద కారణం అనారోగ్యకరమైన జీవనశైలిని అనుసరించడం. ఒకసారి నయమైన తర్వాత రోగి మళ్లీ తన పాత అనారోగ్య అలవాట్లను అనుసరించడం ప్రారంభిస్తే క్యాన్సర్ పునరావృతమయ్యే ప్రమాదం పెరుగుతుంది. అధిక ధూమపానం, పొగాకు వినియోగం కూడా క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. క్యాన్సర్ నయమైన తర్వాత, మళ్లీ వీటిని తీసుకునే వారికి మళ్లీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. అనేక సందర్భాల్లో, కుటుంబ చరిత్ర కూడా క్యాన్సర్ పునరావృతానికి కారణం అవుతుంది. శరీరంలో క్యాన్సర్ కణాలు మిగిలి ఉండటం వల్ల మళ్లీ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. కొన్నిసార్లు చికిత్స చేసినప్పటికీ కొన్ని క్యాన్సర్ కణాలు శరీరంలో చురుకుగా ఉండి మళ్లీ క్యాన్సర్‌గా మారుతాయి. ఈ కణాలు శరీరంలోని ఇతర భాగాలలో కూడా అభివృద్ధి చెంది క్యాన్సర్‌కు కారణం అవుతాయి. మహిళల్లో చిన్న వయసులోనే గర్భనిరోధక మాత్రలు తీసుకోవడం వల్ల భవిష్యత్తులో క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. నేటి కల్తీ యుగంలో, క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచే అనేక అంశాలు ఉన్నాయి. క్యాన్సర్‌ను గుర్తించడానికి స్కాన్ చేసుకోవాలి. క్యాన్సర్ నయమైన తర్వాత, వైద్యులు మొత్తం శరీరాన్ని స్కాన్ చేయకపోతే మళ్లీ క్యాన్సర్ ప్రమాదం పొంచి ఉండే ప్రమాదం ఉంది.



## ఈ గింజలను ఇలా తింటే పొట్ట తగ్గడం ఖాయం..! బరువు తగ్గి, ఎముకలు బలంగా ఉంటాయ్..!



బరువు తగ్గడానికి చియా గింజల నీరు: బరువు తగ్గడానికి చియా గింజల నీటిని తీసుకోవచ్చు. దీని కోసం ఒక టేబుల్ స్పూన్ చియా గింజలను ఒక గ్లాసు నీటిలో రాత్రంతా నానబెట్టండి. ఉదయాన్నే పరగడుపున దీన్ని సేవించండి. ఈ నీటిని రోజూ తీసుకోవడం వల్ల చాలా వరకు బరువు తగ్గవచ్చు. బరువు తగ్గడానికి చియా సీడ్స్ స్మూతీ: బరువు తగ్గడానికి చియా విత్తనాలను స్మూతీస్‌లో ఉపయోగించవచ్చు. దీని కోసం మీకు ఇష్టమైన పండ్లు, పెరుగును వేసి కలపాలి. తర్వాత ఒక చెంచా నానబెట్టిన చియా గింజలను వేసి అన్ని మిక్స్ చేయండి. దీన్ని అల్పాహారంగా తీసుకోవచ్చు. సలాడ్‌లో చియా విత్తనాలను ఉపయోగించండి : బరువు తగ్గడానికి, చియా గింజలను సలాడ్‌లో కలిపి తినవచ్చు. ఇది మీ కడుపుని ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది. దీని కోసం, మీరు సలాడ్లో 1-2 స్పూన్ల చియా విత్తనాలను తినవచ్చు. కావాలనుకుంటే నిమ్మరసం, నల్ల మిరియాలు కూడా చల్లుకోవచ్చు. బరువు తగ్గడానికి చియా సీడ్స్ పుడ్డింగ్: బరువు తగ్గడానికి చియా సీడ్స్ పుడ్డింగ్ ఒక ఆరోగ్యకరమైన ఎంపిక. దీన్ని సిద్ధం చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ చియా గింజలను రాత్రంతా పాలలో నానబెట్టండి. ఇందులో పండ్లు, డ్రై ఫ్రూట్స్, నట్స్ వేసి ఉదయాన్నే తీసుకుంటే తినడానికి రుచికరంగా ఉంటుంది మరియు బరువు కూడా తగ్గుతుంది. ఓట్స్, చియా విత్తనాలు: మీరు అల్పాహారంగా ఓట్స్ తింటే, మీరు చియా విత్తనాలను కూడా అందులో కలుపుకోవచ్చు. ఓట్స్‌లో చియా గింజలను వేసుకోవటం వల్ల మీ అల్పాహారం మరింత పోషకమైనదిగా మారుతుంది.ఇదిశరీరంలోని అదనపు కొవ్వును తగ్గించడంలో సహాయపడుతుంది.

## అధిక రక్తపోటును ఇలా కూడా గుర్తించవచ్చు..

కానీ పరీక్షల చేయించుకున్న తర్వాత గానీ చాలా మందికి శరీరంలో అధిక రక్తపోటు ఉన్నట్లు అర్థమవుతుంది. నిజానికి మైకము, భయము, చెమట, నిద్రలేమి అధిక రక్తపోటు వంటి ప్రారంభ లక్షణాలు ద్వారా అధిక రక్తపోటును గుర్తించవచ్చంటున్నారు నిపుణులు. కానీ ఈ లక్షణాలు చాలా సాధారణం. వీటి ద్వారా మాత్రమే అధిక రక్తపోటుతో బాధపడుతున్నారా లేదా అని నిర్ధారించడం సాధ్యం కాదు. 'అమెరికన్ హార్ట్ అసోసియేషన్' ప్రకారం.. కళ్లు ఎరుపు రంగులోకి మారడం, కనుగుడ్డుపై ఎర్రటి రక్తపు ఛాయలు కనిపించడాన్ని సబ్‌కంజంక్టివల్ హెమరేజ్ అని పిలుస్తారు. ఇది అధిక రక్తపోటు హెచ్చరిక సంకేతంగా పరిగణిస్తారు. సకాలంలో చికిత్స తీసుకోకపోతే అనేక ఇతర సమస్యలు తలెత్తుతాయి. కానీ ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. డయాబెటిక్ రోగుల కంటి రంగు కూడా కొన్నిసార్లు ఎరుపు రంగులో ఉంటుంది. ఇవే లక్షణాలు అధిక రక్తపోటు ఉన్న రోగులలో కూడా కనిపిస్తాయి. ఫలితంగా, ఇది రెండు వ్యాధుల సాధారణ లక్షణంగా పరిగణిస్తుంటారు. ముఖం ఎర్రబడటం, ఎరుపు కళ్ళు అధిక రక్తపోటు ప్రారంభ సంకేతాలు. ముఖంలోని రక్తనాళాలు పల్చగా మారినప్పుడు ముఖం ఎర్రబారడం జరుగుతుంది. కాబట్టి మీరు ఈ విషయాలన్నీ గమనించినట్లయితే వెంటనే వైద్యుడిని సంప్రదించడం మంచిది.

## ఈ రెండు విటమిన్లు లోపిస్తే క్యాన్సర్ ముప్పు తప్పదు.. ఆ మార్పులను తేలికగా తీసుకోవద్దు!



క్యాన్సర్ అత్యంత ప్రాణాంతక వ్యాధి. అయితే, చికిత్సలు, మందులతో క్యాన్సర్ ఆటకట్టించొచ్చు. కానీ చికిత్స ఆలస్యమైతే రోగిని రక్షించడం కష్టం. అంతేకాకుండా క్యాన్సర్ చికిత్స చాలా ఖర్చుతో కూడుకున్నది అందువల్లనే క్యాన్సర్ ప్రాణాంతక వ్యాధిగా నేటికీ పరిగణిస్తుంటారు. ప్రస్తుతం క్యాన్సర్ చికిత్సలు, మందులు ఎంతో అభివృద్ధి చెందినప్పటికీ చికిత్స ఆలస్యమైతే, రోగిని రక్షించడం కష్టం. ముఖ్యంగా శరీరంలో మూడు విటమిన్లు లోపిస్తే క్యాన్సర్ ముప్పు పెరుగుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. శరీరంలోని ఏ భాగంలోనైనా క్యాన్సర్ రావచ్చు. జన్యుపరమైన కారకాలు, విటమిన్లు, ఖనిజాల లోపం వల్ల కూడా క్యాన్సర్ వస్తుంది. శరీరంలో విటమిన్ సి లోపం క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుంది. విటమిన్ సిని ఆస్కార్బిక్ ఆమ్లం అని కూడా పిలుస్తారు. శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్ లక్షణాలతో పాటు విటమిన్ 'సి' కొల్లాజెన్ సంశ్లేషణ, గాయాల నయం, వ్యాధుల నివారణలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. ఈ విటమిన్ లోపం వల్ల అన్నవాహిక, కడుపు, ఊపిరితిత్తుల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుంది.రోగనిరోధక శక్తిని పెంచడానికి, క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించడానికి విటమిన్-సి అధికంగా ఉండే ఆహారాలు (పాలు, పాల ఉత్పత్తులు, నిమ్మకాయలు, టమోటాలు, క్యారెట్లు, చింతపండు మొదలైన సిట్రస్ పండ్లు) తినాలని నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. విటమిన్ సితోపాటు విటమిన్ ఎ కూడా క్యాన్సర్‌తో సంబంధం కలిగి ఉంటుంది. ఇది కంటి చూపుతో పాటు రోగనిరోధక శక్తిని పెంపొందించడంలో, జన్యు నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తుంది. విటమిన్ ఎ లోపం ఊపిరితిత్తులు, అన్నవాహిక, కడుపు క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. క్యారెట్, గుమ్మడికాయ, పండిన బొప్పాయి, పాలకూర, నెయ్యి, వెన్న, కొవ్వు చేపలు, మాంసం, గుడ్లు వంటి వివిధ కూరగాయలలో విటమిన్ ఎ అధిక స్థాయిలో ఉంటుంది. కాబట్టి ఈ ఆహారాలను డైట్‌లో ఉంచుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు విటమిన్ డి ఎముకల ఆరోగ్యం, రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. సాధారణంగా విటమిన్ ఎ సూర్యకాంతి నుండి లభిస్తుంది. విటమిన్ డి లోపం వల్ల రొమ్ము, ప్రోస్టేట్, కొలొరెక్టల్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతుందని అధ్యయనాలు చెబుతున్నాయి. ఈ విటమిన్ లోపాన్ని భర్తీ చేయడానికి సూర్యరశ్మి తగిలేలా ఉండాలి. గుడ్డు సొనలు, సముద్రపు చేపలు, పండ్లను ఆహారంలో భాగంగా తీసుకోవాలి.

## ఇప్పటి మీరు ప్లాస్టిక్ బాటిళ్లలోనే నీళ్లు తాగుతున్నారా..? మీ ఆరోగ్యం అంతే సంగతి.. తస్మాత్ జాగ్రత్త..



క్యాన్సర్ వచ్చే ప్రమాదం: ప్లాస్టిక్‌ను అధికంగా ఉపయోగించడం వల్ల శరీరం దానిలోని రసాయనాలతో ప్రత్యక్ష సంబంధంలోకి వస్తుంది. దీని కారణంగా మన శరీరం అనేక వ్యాధులకు రిజర్వాయర్‌గా మారుతుంది. ప్లాస్టిక్‌లోని సీసం, కాడ్మియం, మెర్క్యూరీ వంటి రసాయనాలు శరీరంలో క్యాన్సర్ ప్రమాదాన్ని పెంచుతాయి. రోగనిరోధక వ్యవస్థపై ప్రభావం: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్ బాటిళ్ల నుంచి విడుదలయ్యే రసాయనాలు మన శరీరంలోకి ప్రవేశిస్తాయి. ఇది మన రోగనిరోధక వ్యవస్థపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. రోజుల తరబడి ప్లాస్టిక్ బాటిల్స్ లో నీరు తాగుతూ ఉంటే మనిషిలోని రోగనిరోధక శక్తి సన్నగిల్లే ప్రమాదం ఉంది. కాలేయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల థాలేట్స్ అనే రసాయనాలు మన శరీరంలోకి చేరి కాలేయ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పెరుగుతుంది. అసలే ఇది వేసవి కాలం.. ప్లాస్టిక్ బాటిల్స్ పై ఎండ పడితే అవి మైక్రోప్లాస్టిక్ ను విడుదల చేస్తాయి. ఆ నీరు తాగితే హార్మోన్ల సమతుల్యత దెబ్బతింటుంది. అండాశయ క్యాన్సర్: ప్లాస్టిక్ బాటిళ్లలో నీరు తాగడం వల్ల ప్లాస్టిక్‌లోని రసాయనాల వల్ల మహిళల్లో అండాశయ సంబంధిత వ్యాధులు వచ్చే ప్రమాదం ఉంది. ప్లాస్టిక్ బాటిల్‌కు ఎండ తగిలితే..డయాక్సిన్ లాంటి విషపదార్థాలు నీటిలో కలుస్తాయి. ఆ నీరు తాగడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం కూడా పొంచివుంది. ప్లాస్టిక్ బాటిల్‌తో ఇన్ని అనార్థలను ఎదుర్కొకక తప్పదని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే ప్లాస్టిక్ బాటిళ్లకు ప్రత్యామ్నాయంగా రాగి బాటిల్స్,ప్రస్తుతం మార్కెట్లో లభిస్తున్న స్టీల్, మట్టి, వెదురు బాటిల్స్ వంటివి వాడితే మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. తప్పనిసరిగా ప్లాస్టిక్ బాటిళ్లు ఉపయోగించుకోవాల్సి వస్తే ఒకసారి మాత్రమే వినియోగించే ప్లాస్టిక్?ను వాడాలని నిపుణులు సూచిస్తున్నారు.

## చెవి నొప్పిని లైట్ తీసుకోకండి.. అది తీవ్రమైన వ్యాధి లక్షణం కావచ్చు



చెవి నొప్పి.. కంటికి కనిపించకుండా మనిషిని ముప్పుతిప్పలు పెట్టే అనారోగ్య సమస్య.. మీరు తరచుగా చెవి నొప్పి సమస్యతో ఇబ్బంది పడుతున్నారా..? మెడికల్ షాపులో లభించే ఏదో ఒక డ్రాప్స్ వేసి ఉపశమనం పొందుతున్నారా..? ఇలా చేయటం ప్రమాదం అంటున్నారు ఆరోగ్య నిపుణులు. తరచూగా వచ్చే చెవి నొప్పిని నిర్లక్ష్యం చేయకూడదని హెచ్చరిస్తున్నారు. ఎందుకంటే ఇది చాలా తీవ్రమైన వ్యాధులకు కారణం కావచ్చునని చెబుతున్నారు. చెవి నొప్పిని తేలికగా తీసుకుంటే, అది భవిష్యత్తులో మరింత ప్రమాదకరంగా మారుతుందని చెబుతున్నారు. చెవి నొప్పిని వదిలించుకోవడానికి ప్రజలు తరచుగా ఆయుర్వేదం లేదా, ఏదొక నొప్పి నివారణ మందులు తీసుకుంటారు. వాటివల్ల ఈ నొప్పి నయమవ్వచ్చు.. కాకపోవచ్చు. చెవి నొప్పి ఒకటి రెండు రోజులకంటే ఎక్కువ ఉంటే, దానిని నిర్లక్ష్యం చేయడం సరికాదంటున్నారు. అలాంటప్పుడు వెంటనే వైద్యుడిని సంప్రదించాలని సూచిస్తున్నారు. చెవి నొప్పి సమస్య ఉన్నప్పుడు నీరు, షాంపూ చెవుల్లోకి వెళ్లకుండా చూసుకోవాలి. దీని వల్ల కూడా చెవి నొప్పి మరింత తీవ్రమవుతుంది. కాబట్టి స్నానం చేసేటప్పుడు చెవ్వుల్లో కాటన్ పెట్టుకోవడం మంచిది.

# విశ్వజ



## చుండ్రు సమస్య వేధిస్తోందా? ఇలా ట్రై చేయండి!

### చుండ్రు వదలాలంటే... హెయిర్ కేర్

వేసవిలో చెమట ఎక్కువగా ఉండటం, వాతావరణ కాలుష్యం కారణంగా జుట్టు సమస్యలు వేధిస్తాయి. చెమట, ధూళికారణంగా జుట్టుకి తొందరగా మురికిపడుతుంది. అందువల్ల తరచు తలస్నానం చేయాలి. అలా తలస్నానం చేయకపోవడం వల్ల అంతకుముందు చుండ్రు లేనివారికి చుండ్రు వచ్చే అవకాశం ఉంది. ముందే చుండ్రు ఉన్నవారిని ఆ సమస్య మరింతగా వేధిస్తుంది. చుండ్రు సమస్యను తగ్గించుకునేందుకు కొన్ని చిట్కాలున్నాయి. రెండు టీ స్పూన్‌ల నిమ్మరసాన్ని తీసుకుని ఒక టీస్పూన్ రసాన్ని తలకు (జుట్టు కుదుళ్లకు) పట్టించి పది నిమిషాల తర్వాత తలస్నానం చేయాలి. మరొక టీ స్పూన్‌ల రసంలో కప్పు నీటిని కలిపి తలస్నానం పూర్తయిన తర్వాత తల మీద (స్కాల్ప్‌కు పట్టేలా) పోసుకోవాలి. వారం పాటు తలకు ఆలివ్ ఆయిల్ రాస్తే చుండ్రు వదులుతుంది. రోజూ తలస్నానం చేసే వాళ్లు రాత్రి పడుకునే ముందు ఆలివ్ ఆయిల్ పెట్టి ఉదయం తలస్నానం చేయవచ్చు. లి రెండు టేబుల్ స్పూన్‌ల ల కొబ్బరి నూనెలో అంతే మోతాదు నిమ్మరసం కలిపి తలకు పట్టించి పది నిమిషాల సేపు మర్దన చేయాలి. మర్దన చేసిన తర్వాత ఇరవై నిమిషాలకు మామూలు షాంపూ లేదా కుంకుడుకాయ రసంతో తలస్నానం చేయాలి. టేబుల్ స్పూన్‌ల మెంతులను రాత్రి నానబెట్టి ఉదయం మిక్సీలో మెత్తగా గ్రైండ్ చేసి అందులో నిమ్మరసం (ఒక కాయ) కలిపి తలకు పట్టించాలి. అరగంట తర్వాత తలస్నానం చేయాలి. తలకు మెంతుల పేస్ట్ పెట్టినప్పుడు కొద్దిగా తేమగా ఉండగానే తలస్నానం చేయాలి. పూర్తిగా ఎండి?ోయే వరకు ఉంచితే జుట్టుకు పట్టేసిన మెంతుల పేస్టును వదిలించడం కష్టం. కప్పు పుల్లటి పెరుగులో టీ స్పూన్‌ల నిమ్మరసం కలిపి తలకు పట్టించాలి. ఆరిన తర్వాత తలస్నానం చేయాలి. చుండ్రును వదిలించడంలో వేపాకు కూడా బాగా పని చేస్తుంది. వేపనూనె తలకు పట్టించి పది నిమిషాల సేపు మర్దన చేయాలి. ఆ తర్వాత తలస్నానం చేయాలి. వేప నూనె లేక?ోతే వేపాకు రసం పట్టించి మర్దన చేయవచ్చు.

## నెయ్యిని తీసుకుంటే బోలెడన్ని లాభాలు!



మనం తినాలనిపించినప్పుడో లేదా ఘుమఘుమలాడే వేడివేడి పప్పులో నెయ్యి వేసుకుంటే ఆ రుచే వేరు. ఏడాది పొడవునా కొందరూ నెయ్యి వేసుకుని తింటుంటారు. అయితే ఆరోగ్య నిపుణులు మాత్రం వేసవిలో కచ్చితంగా ఆహారంలో నెయ్యిని చేర్చుకోవడం మంచిదని చెబుతున్నారు. అసలు ఈ వేసవిలో దాహం దాహం అంటుంది వాతావరణం. అలాంటి ఈ టైంలో నెయ్యి వేసుకంటే అమ్మో దాహమే దాహంగా ఉంటుంది కదా మరీ ఇలా ఎలా చెబుతున్నారు? రీజన్ ఏంటీ తదితరల గురించి సవివరంగా చూద్దాం. శీతాకాలం లేదా వేసవికాలంలో నెయ్యిని తరుచుగా తీసుకుంటాం గానీ వేసవిలోనే దీన్ని ఎక్కువగా తీసకోవడం మంచిదని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఎందుకంటే..? నెయ్యిలో ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్ అధికంగా ఉంటాయి. దీనిలో విటమిన్ ఏ, సీలు కూడా అధికంగా ఉంటాయి. ఇవి కణజాలాలకు పోషణనిస్తాయి. పైగా అవయవాల పనితీరుని మెరుగుపరుస్తుంది. శరీరం వేడిని తగ్గించడంలో నెయ్యికి మించిది మరోకటి లేదు. శరీరంలో ఆరోగ్యకరమైన కొవ్వులు కోసం నెయ్యిని రోజువారి అల్పాహారంలో తీసుకోవడం మంచిది. ఈ ఆరోగ్యకరమై కొవ్వులు శరీరంలో పోషకాలను గ్రహించడానికి ముఖ్యమైన హార్మోన్లను విడుదల చేస్తాయి. నెయ్యిలో మాయిశ్చరైజింగ్ గుణాలు శరీరాన్ని హైడ్రేటింగ్ ఉంచడంలో సహాయపడతాయి. నెయ్యి తీసుకోవడంలో శరీరం మృదువుగా ఉంలేలా లోపలి నుంచి పోషణ ఇస్తుంది. ముఖ్యంగా వేసవిలో శరీరం సులభంగా డీహైడ్రేట్ అయినప్పుడు నెయ్యి తీసుకోవడం వల్ల చర్మం తేమగా, మృదువుగా ఉంటుంది. మన రోగనిరోధక శక్తిని బలోపేతం చేయడంలో నెయ్యి కీలక పాత్ర పోషిస్తుంది. ఇది మనల్ని వ్యాధులు, ఇన్ఫెక్షన్ల నుంచి కాపాడుతుంది. అంతేగాదు దీనిలో ఉండే బ్యూట్రిక్ యాసిడ్, స్వల్పకాలిక కొవ్వు ఆమ్లం, రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఆయుర్వేదం ప్రకారం, శరీరం జీర్ణక్రియను మెరుగుపరచడానికి, పోషకాలను గ్రహించడంలో సహాయపడటానికి నెయ్యి ఉత్తమమైన ఆహారాలలో ఒకటిగా చెప్పవచ్చు. నెయ్యి తీసుకోవడం వల్ల శరీరాన్ని చల్లగా ఉంచడమే గాక మనస్సు కూడా ప్రశాంతంగా ఉంటుంది. ఎందుకంటే..? నెయ్యి మంటను తగ్గించడంలో సహాయపడుతుంది. శరీరాన్ని శాంతపరిచే ప్రభావాన్ని అందిస్తుంది. నెయ్యి రుచిలో తీపి, చల్లని స్వభావం కలిగి ఉంటుంది. ఇది హాట్‌గా ఉండే వేసవి కాలంతో శరీరాన్ని చల్లగా ఉంచడంలో నెయ్యి ది బెస్ట్ అని చెప్పొచ్చు.

# వైట్‌హౌస్‌కు ఏఐ టెక్నాలజీని పరిచయం చేసిన భారత సంతతి ఇంజనీర్! ఎవరీమె..?



ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ శరవేగంగా విస్తరిస్తోంది. అన్నిరంగాల్లో దీని హవానే నడుస్తుంది అన్నంతగా సరికొత్త టెక్నాలజీతో దూసుకుపోతుంది. అలాంటి టెక్నాలజీని అమెరికా శ్వేతసౌధానికి పరిచయం చేసింది మన భారత సంతి అమెరికన్ ఆరతి ప్రభాకర్. అక్కడ ఆమె కీలకమైన బాధ్యతలు చేపట్టిన తొలి భారతీయ అమెరికన్‌గా కూడా చరిత్ర సృష్టించింది. ఎవరీ ఆరతీ ప్రభాకర్? ఆమె నేపథ్యం ఏంటంటే..ఇంజనీర్ కమ్ సామాజిక కార్యకర్త అయిన ఆరతి ప్రభాకర్ భవిష్యత్తులో ఏఐ హవా గురించి వైట్‌హౌస్‌లో పరిచయం చేయడంలో కీలక పాత్ర పోషించారు. 2022లో ఆరతిని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ వైట్ హౌస్ ఆఫీస్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ పాలసీ(ఓఎస్‌టీపీ) డైరెక్టర్ అండ్ సైన్స్ అడ్వైజర్‌గానూ నియమించారు. దీంతో ఆరతి ఈ అత్యున్నత పదవిలో పనిచేస్తున్న తొలి భారతతి సంతతి అమెరికన్‌గా చరిత్ర సృష్టించింది. ఆమె ఓఎస్‌టీపీ డైరెక్టర్‌గా సైన్స్ అండ్ టెక్నాలజీ ఇన్నోవేషన్‌లకు సంబంధించిన విషయాలపై రాష్ట్రపతికి సలహా ఇవ్వడంలో కీలకపాత్ర పోషిస్తుంది. వైట్‌హైస్‌లో అందించే సేవలు.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ) నియంత్రణకు సంబంధించిన విధానాలను రూపొందించడంలో చురుకుగా పాల్గొంటారు. ఆమె అక్కడ ఏఐ అపార సామర్థ్యాన్ని గుర్తించడమే గాక దాని వల్ల ఎదురయ్యే నష్టాలను సమర్థవంతంగా నిర్వహించవలసిన అవసరాన్ని గురించి నొక్కి చెబుతుంది. ఆమె బైడెన్ పరిపాలనకు సంబంధించిన ఏఐ భద్రత, గోప్యత, వివక్షను పరిష్కరించడానికి ముఖ్యమైన చర్యలు తీసుకుంటుంది. నిజానికి ఆమె ఓవెల్ ఆఫీస్‌లో ల్యాప్‌టాప్‌ని ఉపయోగించి ప్రెసిడెంట్ జో బైడెన్‌కి చాట్‌జిపిటి గురించి వివరించడంతోనే వెట్‌హౌస్‌లో దీని ప్రాముఖ్యత ఉందని గుర్తించారు బైడెన్. ఆ తర్వాత ఆరునెల్లలోనే అధ్యక్షుడు బైడెన్ ఏఐ భద్రత గోప్యత, ఆవిష్కరణలపై దృష్టి సారించేలా కార్యనిర్వాహక ఉత్తర్వుపై సంతకం చేశారు. ఈ ఉత్తర్వు ఏఐ కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేస్తుంది. ఇది ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఏఐలో అమెరికన్ నాయకత్వాన్ని అభివృద్ధి చేయడం తోపాటు వివక్ష నుంచి రక్షిస్తుంది. ఇక ఆరతి ఈ ఏఐ అభివృద్ధికి సంబంధించిన విషయాల్లో అమెరికా అధ్యక్షుడికి సమగ్ర వ్యూహాలు, సలహాలు అందిస్తుంది. ఆమె నేపథ్యం.. ఢిల్లీలో పుట్టిన ఆరతి.. మూడేళ్ల ప్రాయంలో ఉండగానే ఆమె కుటుంబం అమెరికాకు వెళ్లింది. టెక్సాస్‌లోని లుబ్బాక్‌లో పెరిగారు. ఆమె ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. ఆ తర్వాత అప్లైడ్ భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. దీంతో 1984లో కాలిఫోర్నియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నుంచి అప్లైడ్ భౌతిక శాస్త్రంలో పీహెచ్‌డీ చేసిన తొలి మహిళగా ఆరతి చరిత్ర సృష్టించింది. ఆమె డాక్టరల్ అధ్యయనాల తదనంతరం వాషింగ్టన్ డీసీలో కాంగ్రెస్ ఫెలోషిప్‌ను పూర్తి చేసింది.

## ఎండలో తిరిగొచ్చి వెంటనే చన్నీళ్ళస్నానం చేస్తున్నారా.. అయితే మీరు డేంజర్‌లో పడ్డట్టే



తెలుగు రాష్ట్రాలలో ఎండలు మండుతున్నాయి. ఉగ్ర భానుడి దెబ్బకు జనాలు విలవిలలాడుతున్నారు. వేసవి తాపాన్ని తట్టుకోలేక అల్లాడి పోతున్నారు. చల్లదనం కోసం తెగ పరుగులు పెడుతున్నారు. కొందరైతే ఇళ్లలో ఏసీ రూముల నుంచి బయటకు కూడా రావడం లేదు. ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాలలోనూ అనేక ప్రాంతాలలో తీవ్ర ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో పాటు, వడగాలులు వేస్తున్నాయి. దీంతో అనేక జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించారు వాతావరణ శాఖ అధికారులు. ఎండలో తిరిగొచ్చి వెంటనే చన్నీళ్ళ స్నానం చేస్తున్నారా? వైద్యులు వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఇక ఇదే సమయంలో మండుతున్న ఎండలలో బయట తిరిగి వచ్చిన తర్వాత చల్లటి నీళ్లతో స్నానం చేస్తే హాయిగా ఉంటుందని భావించి, చన్నీళ్ల స్నానం చేసేవారికి ఇది ఏమాత్రం మంచిది కాదని చెబుతున్నారు. ఇప్పటికే ఎండలో తిరిగి వచ్చిన తర్వాత వెంటనే చల్లటి నీళ్లు తాగకూడదు అన్న విషయాన్ని మనం తెలుసుకున్నాం. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు కడప జిల్లాలో పుట్టి అదే కడపకు ద్రోహం చేసిన జగన్, బెంగళూరు నుంచి రావాలంటే ఎలా ? ఎండలో తిరిగొచ్చి వెంటనే చల్లని నీళ్ళు తాగినా, స్నానం చేసినా మంచిది కాదు విపరీతమైన ఎండలో తిరిగి వచ్చిన తర్వాత చల్లటి నీళ్లు తాగితే రక్తనాళాలు చిట్లిపోయే ప్రమాదం ఉంటుందని, మన శరీరం పైన దుష్ప్రభావాన్ని చూపిస్తుందని, ఒక్కొక్కసారి ప్రాణాలకే ప్రమాదం వాటిల్లే అవకాశం కూడా ఉందని తెలుసుకున్నాం. ఇక ప్రస్తుతం మంచి ఎండలో తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే స్నానం చేయడం మంచిదేనా? అన్న విషయం గురించి తెలుసుకుంటున్నాం. బయట నుండి వచ్చిన వెంటనే కాసేపు ఆగాలి ఎందుకంటే విపరీతమైన ఎండలో తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే చన్నీళ్ల స్నానం చేయడం గాని, చన్నీళ్లతో కాళ్లు కడుక్కోవడం కానీ ఏమాత్రం మంచిది కాదు అని చెబుతున్నారు వైద్యులు. ఎప్పుడైనా ఎండలో బయట తిరిగి వచ్చిన తర్వాత శరీర ఉష్ణోగ్రత ఎక్కువగా ఉంటుంది. మళ్లీ శరీర ఉష్ణోగ్రతను గది ఉష్ణోగ్రత లోకి తీసుకు వచ్చిన తర్వాత మాత్రమే స్నానం చేయాలి. చన్నీళ్ళతో స్నానం చేస్తే డేంజర్ బాగా మండుటెండల్లో తిరిగివచ్చి, వచ్చి రావడంతోనే చల్లటి నీళ్లతో స్నానం చేస్తే ఒక్కోసారి గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. మండుటెండల్లో తిరిగి వచ్చిన తర్వాత చన్నీళ్ళతో స్నానం చేయడం బ్రెయిన్ స్ట్రోక్ కు కూడా కారణం కావచ్చని చెబుతున్నారు. అంతేకాదు బయట తిరిగి ఇంటికి వచ్చిన తర్వాత వెంటనే చల్లటి నీళ్ళతో కాళ్ళు కూడా కడుక్కోకూడదు. ఈ విషయాలను ప్రతి ఒక్కరు తెలుసుకొని తదనుగుణంగా వడదెబ్బ తగలకుండా, ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి.

## ఆ వ్యాధులకు దివ్యౌషధం మామిడికాయ



మామిడి పండు అంటే పండ్లలో రారాజు. దాన్ని ఇష్టపడనివారంటూ ఎవరూ ఉండరు. కేవలం వేసవికాలంలోనే లభ్యమవుతుంది. దీని రుచికి సాటివచ్చే పండే ఉండదు. పచ్చి మామిడికాయలో అనేక ఔషధ గుణాలున్నాయి. ఆరోగ్యానికి పచ్చి మామిడి ఎంతో మేలు చేస్తుంది. విటమిన్ ఏ, విటమిన్ సి, విటమిన్ ఇ, కాల్షియం, ఫాస్పరస్, ఐరన్, జింక్, ఫైబర్, పొటాషియం, కాపర్, సోడియం వంటి పోషకాలుంటాయి. అనేకరకాల వ్యాధులను ఇది దూరం చేస్తుంది. పచ్చి మామిడిలో ఉండే విటమిన్ సి వల్ల శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కడుపునకు కూడా చాలా మేలు చేస్తుంది. మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది. జీర్ణవ్యవస్థను బలోపేతం చేస్తుంది. కడుపులో ఎసిడిటీ సమస్య నుండి ఉపశమనం కలుగుతుంది. కంటికి ఎంతో మేలు చేస్తుంది. ఎముకలు దృఢంగా అవుతాయి. కాల్షియం పుష్కలంగా లభిస్తుంది. పచ్చిమామిడిని ప్రతిరోజు తీసుకుంటుంటే ఎముకలకు సంబంధించిన సమస్యల ప్రమాదాన్ని తగ్గిస్తుంది. వడదెబ్బ నుంచి రక్షిస్తుంది. పచ్చి మామిడి పన్నాను వినియోగిస్తే వడదెబ్బ తగలదు. దీన్ని పచ్చడిగా చేసుకొని తినొచ్చు. క్రమం తప్పకుండా తీసుకుంటే శరీరాన్ని చల్లగా ఉంచుతుంది. డీహైడ్రేట్ అవకుండా చేస్తుంది. పచ్చి మామిడికాయ పన్నా, చట్నీ, జామ, ఊరగాయ, యాలకులపొడి, జామ, మామిడి పప్పు, కూరగాయ చేసి కూడా తినొచ్చు. అధికంగా తీసుకోవడం వల్ల అపానవాయువు లేదా కడుపు తిమ్మిరి ఏర్పడుతుంది. దీన్ని గుర్తుంచుకొని మితంగా తీసుకోవాలి.

# అవగాహనే ప్రథమ చికిత్స!




ఈ ఫొటోను చూడండి. ఇందులో ఉన్నది షుగర్ పేషెంట్లు. ఒకరితో ఒకరు షుగర్ వ్యాధి గురించి మాట్లాడుకుంటూ అవగాహన కల్పించు కుంటు న్నారు. 'చికిత్స కంటే అవగాహన ముఖ్యం' అంటారు ప్రియా దేశాయ్. బెంగళూరులో ఆమె పేదవారి కోసం ఉచిత క్లినిక్‌లు నడుపుతున్నారు. డయాబెటిస్, బి.పి ఉన్న వారికి సదస్సులు నిర్వహిస్తూ ఉచిత మందులు అందేలా చూస్తున్నారు. ప్రతి ఉదయం ఈ క్లినిక్‌ల ముందు క్యూ కట్టే పేషెంట్లను చూస్తే ప్రియా సేవ తెలుస్తుంది. బెంగళూరులోని శాంతి నగర్‌లో ఉన్న 'అనాహత్' క్లినిక్‌కు వెళితే ఒక బోర్డు మీద ఐదారు రకాల భోజనం ప్లేట్ల ఫొటోలు ఉంటాయి. వాటిలో రొట్టె, కూర, అన్నం, ఇతర కూరలు ఉంటాయి. ప్రతి ప్లేట్ కింద స్టార్లు ఇచ్చి ఉంటారు. ఐదు స్టార్లు ఇచ్చిన భోజనం ప్లేట్‌ను ఆహారంగా తీసుకోవాలని బీపీ, షుగర్ ఉన్న పేషెంట్లకు సులభంగా అర్థమయ్యేలా చె?్తారు. మీ ప్లేట్‌లో ఏముంది అనేదే మీ ఆరోగ్యాన్ని నిర్ణయిస్తుందని ఈ క్లినిక్‌లో వారానికి రెండుసార్లు జరిగే అవగాహన సదస్సుల్లో తెలియచేస్తారు. ఇలాంటి అవగాహన దీర్ఘకాలిక వ్యాధులైన షుగర్, బీపీల తీవ్రతను తగ్గిస్తాయని అంటారు ప్రియా దేశాయ్. ఆమె ఈ క్లినిక్ నిర్వాహకురాలు. 10 వేల మందికి ఒక క్లినిక్.. బెంగళూరు జనాభా కోటీ ముప్పై లక్షలకి పైనే. కాని ఇక్కడ మొత్తం 147 ?ాథమిక ఆరోగ్య కేంద్రాలు మాత్రే ఉన్నాయి. అంటే దాదాపు 80 వేల మందికి ఒక క్లినిక్. ప్రభుత్వ లెక్కల ప్రకారం చూసినా 30 వేల మందికి ఒక క్లినిక్ ఉండాలి. ఆదర్శవంతమైన ?లనా నిర్వహణ అంటే 10 వేల మందికి ఒక క్లినిక్. ఇలాంటి స్థితిలో పేదలకు ఎలా మంచి వైద్యం అందుతుంది అని అడుగుతారు ప్రియా దేశాయ్. జర్నలిజం అభ్యసించిన ప్రియ తన తల్లి రాణీదేశాయ్ స్ఫూర్తితో వైద్య సేవారంగంలోకి వచ్చారు. అనేక స్వచ్ఛంద సంస్థల్లో పని చేసిన రాణీ దేశాయ్ తన కుమార్తెతో కలిసి 'అనాహత్ క్లినిక్'కు అంకురార్పణ చేశారు. బెంగళూరులో ఉన్న పేదలకు వైద్యం అందించాలనేది అనాహత్ సంకల్పం. నేరుగా క్లినిక్‌కు వచ్చేవారికి వైద్యం అందిస్తూనే హెల్త్ క్యాంప్స్ ద్వారా స్లమ్స్‌లో వైద్య చికిత్స అందించడం అనాహత్ లక్ష్యం. ఇప్పటికి 3 లక్షల మందికి హెల్త్ క్యాంప్స్ ద్వారా వైద్యం అందించారు ప్రియ తన తల్లి రాణీదేశాయ్ చేయూతతో. బీపీ, షుగర్ బాధితులు.. 'నగరాల్లో పని చేసే దిగువ ఆదాయ వర్గాల వారు సమయానికి భోజనం చేయరు. ఆహార అలవాట్లు, నిద్రలో క్రమశిక్షణ ఉండదు. శరీరాన్ని పట్టించుకోరు. దానివల్ల బీపీ బారిన పడుతున్నారు. షుగర్ వచ్చిన వారికి షుగర్ వచ్చిన సంగతి కూడా తెలియడం లేదు. మా క్లినిక్‌కు రోజుకు వంద మంది వస్తారు. ఎక్కువ మందికి ఇవే సమస్యలు. మా కౌన్సిలింగ్స్ వల్ల ఎక్కడ ఏ పనిలో ఉన్నా రాత్రి ఎనిమిదికి భోజనం చేయడం నేర్చుకున్నారు చాలామంది' అంటారు ప్రియా దేశాయ్. మిత్రుల దాతల సహాయంతో ఈ క్లినిక్‌ను నడుపుతున్న ప్రియ తగిన సహాయం దొరికితే సేవను విస్తరించవచ్చు అని తపన పడుతుంటారు. 70 రకాల పరీక్షలు.. అనాహత్ క్లినిక్‌లో 70 రకాల టెస్ట్‌లు ఉచితంగా చేస్తారు. 100 రకాల మందులు ఉచితంగా ఇస్తారు. వైద్యుల పరీక్ష ఉంటుంది. వీరే కాకుండా ఫిజియోథెరపిస్ట్‌లూ సేవలు అందిస్తారు. 'ఆనంద' అనే కార్యక్రమం ద్వారా సైకియాట్రీ కౌన్సెలింగ్ కూడా ఉంటుంది. 'అన్నింటికంటే ముఖ్యం మేము పేషెంట్స్‌ను ఒక కమ్యూనిటీగా మారుస్తాం. దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నవారిని ఒక గ్రూప్‌గా చేసి వారే ఒకరితో మరొకరు మాట్లాడుకుని తామంతా ఈ వ్యాధులను ఎదిరించవచ్చు అనే ధైర్యం పొందేలా చేస్తాం' అన్నారు ప్రియ. చికిత్స అందించడం ఎంత ముఖ్యమో వ్యాధి పట్ల అవగాహన, నివారణ అంతే ముఖ్యమని భావిస్తారు ఈ క్లినిక్‌లో. అందుకే బెంగళూరు పేదలు అనాహత్ ద్వారా లబ్ధి పొందుతున్నారు. ప్రియను, ఆమె తల్లి రాణి దేశాయ్‌ను అభిమానిస్తున్నారు. 'స్లమ్స్‌లో ఉన్నవారు క్లినిక్స్‌కు రారు. స్లమ్స్‌లో హెల్త్ క్యాంప్స్ విస్తృతంగా... క్రమబద్ధంగా జరగాలి. అప్పుడే దీర్ఘకాలిక వ్యాధులు బయటపడి చికిత్స మొదలవుతుంది. లేకుంటే అనవసర మరణాలు కొనసాగుతూనే ఉంటాయి. అందుకే అందరూ ఈ విషయమై ముందుకు రావాలి' అని కోరుతున్నారు ప్రియ.

# తక్కువ క్రెడిట్ స్కోర్‌తో బోలెడు సమస్యలు..

## ఈ టిప్స్ పాటిస్తే సమస్యలు ఫసక్..!

భారతదేశంలో ఇటీవల కాలంలో పెరిగిన టెక్నాలజీ కారణంగా బ్యాంకింగ్ రంగంలో కీలక మార్పులు వచ్చాయి. ముఖ్యంగా లోన్ ఇవ్వడానికి బ్యాంకులు కస్టమర్ చెల్లింపు పరిస్థితిని తెలుసుకోవడానికి వివిధ మార్గాలను ఎంచుకుంటున్నాయి. పెరిగిన ఖర్చులు, అవసరాల నేపథ్యంలో లోన్ తీసుకోవడం అనేది ప్రస్తుత రోజుల్లో సర్వసాధారణమైంది. అయితే లోన్ తీసుకోవడానికి బ్యాంకుకు వెళ్లినప్పుడు లోన్ ఇవ్వడానికి బ్యాంకులు నిరాకరిస్తూ ఉంటాయి. ముఖ్యంగా బ్యాంకులు లోన్ ఇవ్వడానికి కస్టమర్ క్రెడిట్ స్కోర్‌ను పరిగణలోకి తీసుకుంటున్నాయి. అయితే క్రెడిట్ స్కోర్ తక్కువగా ఉంటే చాలా సింపుల్‌గా రుణాన్ని రిజెక్ట్ చేస్తూ ఉంటాయి. కస్టమర్లు చేసే కొన్ని తప్పల కారణంగా తక్కువ సిబిల్ స్కోర్ ఉంటుందని చాలా మందికి తెలియదు. ఈ నేపథ్యంలో లోన్ రిజెక్ట్ కాకుండా ఉండడానికి మెరుగైన క్రెడిట్ స్కోర్ ఎలా మెయింటెన్ చేయాలో? ఓసారి తెలుసుకుందాం. బిల్లుల చెల్లింపు మంచి క్రెడిట్ స్కోర్ మెయింటేన్ చేయాలంటే మీ




క్రెడిట్ కార్డ్ బిల్లులు, లోన్ ఈఎంఐలు, ఇతర బకాయిలను సకాలంలో చెల్లించాలని నిపుణులు చెబుతున్నారు. చెల్లింపులు ఆలస్యంగా చేయడం వల్ల క్రెడిట్ స్కోర్‌పై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని వివరిస్తున్నారు. క్రెడిట్ కార్డుల వినియోగం కస్టమర్లు వారి వద్ద ఉన్న క్రెడిట్ కార్డుల్లో వినియోగ పరిమితిని 30 శాతం కంటే తక్కువ ఉపయోగించాలని నిపుణులు సూచిస్తున్నారు. అధిక క్రెడిట్ వినియోగం ఆర్థిక ఇబ్బందులను సూచిస్తుందని తద్వారా క్రెడిట్ స్కోర్‌ను తగ్గిస్తుందని పేర్కొంటున్నారు. రుణాల మిశ్రమం సాధారణంగా మన అవసరానికి సంబంధించి తీసుకున్న రుణాలు మన క్రెడిట్ స్కోర్‌ను తీవ్రంగా ప్రభావితం చేస్తాయి. సెక్యూర్డ్ రుణాలు అంటే గృహ రుణాలు వంటివి, అలాగే అసురక్షిత క్రెడిట్ అంటే క్రెడిట్ కార్డ్‌ల వంటివి ఉపయోగించే సమయంలో జాగ్రత్త వహించాలని నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా క్రెడిట్ కార్డుల తీసుకునే సమయంలో మనకు అవసరమైన క్రెడిట్‌ను మాత్రమే తీసుకోవాలని పేర్కొంటున్నారు. లోన్ అప్లికేషన్ల వినియోగం మీరు లోన్ లేదా క్రెడిట్ కార్డ్ కోసం దరఖాస్తు చేసిన ప్రతిసారీ రుణదాత మీ క్రెడిట్ స్కోర్‌ను తనిఖీ చేస్తాడు. ఫలితంగా మీ రుణ అవసరాన్ని బేరీజు వేసుకుని మీ క్రెడిట్ స్కోర్ తగ్గే ప్రమాదం ఉంది. అందువల్ల లోన్ తీసుకోవాలని అనుకున్నప్పుడు 15 రోజుల వ్యవధిలోనే మీకు అవసరమైన బ్యాంకులకు వెళ్లి రుణ వడ్డీ రేట్లను కనుగొనడం ఉత్తమం. ఇలా చేయడం ద్వారా క్రెడిట్ స్కోర్ తగ్గదని నిపుణులు పేర్కొంటున్నారు. క్రెడిట్ నివేదిక లోపాలు లేదా అనధికారిక లావాదేవీలు లేవని నిర్ధారించుకోవడానికి మీ క్రెడిట్ నివేదికను కాలానుగుణంగా సమీక్షించడం ఉత్తమమని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా మీరు ఏవైనా వ్యత్యాసాలను కనుగొంటే వాటిని సరిదిద్దడానికి వెంటనే సంబంధిత ఏజెన్సీకు నివేదించాలని సూచిస్తున్నారు.

# ప్రయాణికులకు శుభవార్త! ఈ అన్ని రైల్వే స్టేషన్లలో టికెట్ల కోసం డిజిటల్ చెల్లింపు సదుపాయం

రైల్వే ప్రయాణికులకు శుభవార్త. ఇప్పుడు రైల్వే స్టేషన్లలో రైలు టిక్కెట్లు కొనుగోలు చేసేటప్పుడు ప్రయాణీకులు  కోడ్ ద్వారా డిజిటల్‌గా ఛార్జీలను చెల్లించవచ్చు. పశ్చిమ రైల్వేలు గుజరాత్‌లోని రాజ్‌కోట్, భావ్‌నగర్ డివిజన్‌లలోని అన్ని స్టేషన్లలో  కోడ్‌లను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఇక త్వరలో అన్ని స్టేషన్‌లలో ఈ విధానం అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది. ఈ కొత్త కార్యక్రమం కింద రాజ్‌కోట్ డివిజన్‌లోని రాజ్‌కోట్, జామ్‌నగర్, సురేంద్రనగర్, ద్వారక సహా అన్ని చిన్న, పెద్ద స్టేషన్‌లలోని అన్ని రిజర్వ్‌డ్, అన్‌రిజర్వ్‌డ్ టికెట్ కౌంటర్లలో క్యూఆర్ కోడ్ ద్వారా రైల్వే టిక్కెట్‌ల చెల్లింపును అంగీకరించే సౌకర్యం కల్పించామని డివిజనల్ రైల్వే ప్రతినిధి తెలిపారు. డివిజనల్ రైల్వే మేనేజర్ అశ్వనీ కుమార్, భావ్‌నగర్ డివిజనల్ రైల్వే మేనేజర్ రవీష్ కుమార్ లు క్యూఆర్ కోడ్‌ని ఉపయోగించి టికెట్ ఛార్జీలను డిజిటల్‌గా చెల్లించాలని ప్రయాణికులను అభ్యర్థించారు. భావ్‌నగర్ డివిజన్‌లోని భావ్‌నగర్ టెర్మినస్, బోటాడ్, గాంధీగ్రామ్, జునాగఢ్, పోర్ బందర్, వెరావల్‌తో సహా అన్ని చిన్న, పెద్ద స్టేషన్‌లలోని అన్ని రిజర్వ్ చేయబడిన, రిజర్వ్ చేయని టికెట్ కౌంటర్లలో  కోడ్ ద్వారా రైల్వే టిక్కెట్‌ల చెల్లింపును అంగీకరించే సౌకర్యం అందించారు. రాజ్‌కోట్, భావ్‌నగర్ డివిజన్




డిజిటల్ చెల్లింపు పద్ధతులను ఉపయోగించి నగదు రహిత లావాదేవీలను ప్రోత్సహించడానికి, ప్రయాణీకులకు సాఫీగా, మరింత సమర్థవంతమైన సేవలను అందించడానికి నిరంతరం కృషి చేస్తున్నాయి. డివిజన్‌లోని రిజర్వేషన్ కార్యాలయం, బుకింగ్ కార్యాలయం అన్ని కౌంటర్లలో  కోడ్ పరికరాలు అమర్చారు. రైల్వే ప్రయాణికులు టిక్కెట్ ఛార్జీలు చెల్లించేందుకు క్యూఆర్ కోడ్ డిజిటల్ మాధ్యమం సౌకర్యం కల్పిస్తున్నారు. ౖరల్వే ప్రయాణికులు ఇప్పటికే యూటీఎస్ మొబైల్ యాప్, వంటి వివిధ డిజిటల్ చెల్లింపు ఎంపికలను టిక్కెట్ ఛార్జీని చెల్లించడానికి అందుబాటులో ఉన్నాయి. ఈ రకమైన డిజిటల్ చెల్లింపు వ్యవస్థను మరింత ఉపయోగకరంగా, సాఫీగా మార్చే లక్ష్యంతో, రాజ్‌కోట్ డివిజన్ దీనిని విస్తరించింది. ఈ కొత్త డిజిటల్ చెల్లింపు విధానం ఇప్పుడు క్యూఆర్ కోడ్ ద్వారా టిక్కెట్ ఛార్జీలు చెల్లించడానికి ప్రయాణీకులకు మరింత సౌలభ్యాన్ని అందిస్తుంది. దీని ద్వారా ఏ ప్రయాణీకుడైనా తన టికెట్ ఛార్జీలను సజావుగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా చెల్లించవచ్చు.

# అద్దె ఒప్పందం 11 నెలలకే ఎందుకు చేసుకుంటారో తెలుసా.?




ఇంటి కోసం లేదా దుకాణం కోసం అద్దెకు తీసుకోవడం సర్వసాధారణమైన విషయం. దేశంలో చాలా సొంతింటిలో ఉంటున్న వారి కంటే, సొంత దుకాణాల్లో వ్యాపారాలు చేస్తున్న వారి కంటే అద్దె ఇంట్లో ఉంటున్న వారే ఎక్కువని ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అయితే అద్దెకు తీసుకునే సమయంలో రెంటల్ అగ్రిమెంట్ చేసుకుంటారని మనకు తెలిసిందే. అద్దెకు ఇచ్చే వారికి, అద్దె తీసుకునే వారి మధ్య ఈ ఒప్పందం జరుగుతుంటుంది. రెంటల్ అగ్రిమెంట్‌లో యజమాని పేరు, చిరునామా, అద్దె మొత్తం ఎంత.? ఎంత వ్యవధి కోసం అద్దె తీసుకుంటున్నారు, ఇంకా ఏమైనా ఇతర నిబంధనలు లేదా షరతులు ఉంటే వాటిని అందులో పేర్కొంటారు. అద్దె ఒప్పందం అనేది ఒక రకమై లీజు ఒప్పందం లాంటిది. వీటిని వైట్ పేపర్స్‌పై లేదా, బాండ్ పేపర్‌పై రాసి సాక్ష్యుల సమక్షంలో ఒప్పందాలు చేసుకుంటారు. అయితే చాలా వరకు రెంటల్ అగ్రిమెంట్స్ 11 నెలల వ్యవధికి మాత్రమే చేసుకుంటారు. అయితే 11 నెలలకే రెంటల్ అగ్రిమెంట్ ఎందుకు చేసుకుంటారన్న దానిపై ఎప్పుడైనా సందేహం వచ్చిందా.? దీని వెనకాల అసలు కారణం ఏంటో ఇప్పుడు తెలుసుకుందాం. 11 నెలలకు రెంటల్ అగ్రిమెంట్ చేసుకోవడానికి కారణాల్లో రిజిస్ట్రేషన్ చట్టం 108 ఒకటి. రిజిస్ట్రేషన్ చట్టం 1908లో సెక్షన్ 17 నిబంధనల ప్రకారం ఏడాది కంటే తక్కువ లీజు ఒప్పందం చేసుకోవడం కుదరదు. ఏడాదికి లీజు ఒప్పందం చేసుకుంటే రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకోసం రిజిస్ట్రేషన్ ఛార్జీలు చెల్లించాల్సి ఉంటుంది. అలాగే సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లాల్సి ఉంటుంది. ఇదంతా కాస్త వ్యయప్రయాసలతో కూడుకున్న అంశం కావడంతో చాలా మంది కేవలం 11 నెలలకే రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. తిరిగి 11వ తనెల పూర్తి కాగానే మళ్లీ, మరో 11 నెలలకు రిజిస్ట్రేషన్ చేసుకుంటారు. ఇదండీ 11 నెలల రెంటల్ అగ్రిమెంట్ వెనకాల ఉన్న అసలు ఉద్దేశం.

# 21 ఏళ్లలో రూ. 70 లక్షలు.. నెలకు ఎంత సేవ్ చేయాలంటే..



సంపాదించిన దాంట్లో ఎంతో కొంత సేవ్ చేసుకోవాలని ప్రతీ ఒక్కరూ కోరుకుంటారు. అయితే ఇది వారి వారి ఆదాయాలకు అనుగుణంగా మారుతుంటుంది. సంపాదించే ప్రతీ ఒక్కరూ సేవింగ్స్ చేయాలని ఆర్థిక నిపుణులు సైతం చెబుతుంటారు. ఒకప్పుడు కర్చు పెట్టిన తర్వాత మిగిలిన మొత్తాన్ని సేవ్ చేసే వారు. కానీ ప్రస్తుతం పొదుపు చేసిన తర్వాత మిగిలిన మొత్తాన్నే ఖర్చు చేస్తున్నారు. ఇక పెట్టుబడి పెట్టేందుకు ఎన్నో రకాల పథకాలు అందుబాటులో ఉన్నాయి. కష్టపడి సంపాదించిన సొమ్ముకు భద్రతతో పాటు, మంచి రిటర్న్ రావాలని ప్రతీ ఒక్కరూ ఆశిస్తుంటారు. అలాంటి వారి కోసమే కేంద్ర ప్రభుత్వ సంస్థ పోస్టాఫీస్ పలు రకాల పథకాలను అందిస్తోంది. ఇలాంటి బెస్ట్ స్కీమ్స్‌లో సుకన్య నమృద్ధి యోజన ఒకటి. బాలికల బంగారు భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకంలో రూ. 250 నుంచి గరిష్టంగా ఏడాదికి రూ. 1.5 లక్షల వరకు పెట్టుబడి పెట్టొచ్చు. ఈ పథకంలో మొత్తం 15 ఏళ్లు పెట్టుబడి పెట్టాల్సి ఉంటుంది. 21 ఏళ్ల తర్వాత మెచ్యూరిటీ లభిస్తుంది. మరి ఈ పథకంలో భాగంగా రూ. 70 లక్షలు పొందాలంటే నెలకు ఎంత ఇన్వెస్ట్ చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం. మీ కూతురు పుట్టిన రోజు నుంచే సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని ప్రారంభించి ఏటా రూ. 1.5 లక్ష డిపాజిట్ చేశారనుకుందాం. ఈ లెక్కన మీరు ప్రతీ నెల రూ. 12,500 సేవ్ చేయాల్సి ఉంటుంది. ఇలా 15 ఏళ్లు పెట్టుబడి పెడితే మొత్తం రూ. 22,50,000 అవుతుంది. ప్రస్తుతం ఈ పథకానికి 8.2 శాతం వడ్డీ లభిస్తోంది. 21 ఏళ్ల తర్వాత మెచ్యూరిటీ సమయంలో ర. 46,77,578 వడ్డీగా పొందుతారు. దీంతో మీ కూతురు 21 ఏళ్ల నాటికి అసలు, వడ్డీతో కలిపి మొత్తం రూ. 69,27,578 అంటే సుమారు రూ.70 లక్షలు పొందొచ్చు.ఉదాహరణకు మీరు ఒకవేళ 2024 సెప్టెంబర్‌లో ఈ పథకంలో చేరితే మీకు 2045 నాటికి రూ.7 లక్షలు పొందొచన్నమాట.ఇక ఈ పథకంలో పెట్టుబడిఎట్టినవారికి1961లోనిసెక్షన్80%కిందపన్నుఆదాఅవకాశం కూడా లభిస్తుంది.

# వ్యాపారం

## దృష్టి లోపం ఉన్న వారికి కూడా మేలైన బ్యాంకింగ్ సేవలు..

### బ్రెయిలీ డెబిట్ కార్డు లాంచ్ ద్వారా ఆ సమస్యలు దూరం




భారతదేశంలో ఇటీవల కాలంలో బ్యాంకింగ్ సేవలు ప్రతి ఒక్కరికీ అందుబాటులోకి వచ్చాయి. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా వివిధ సంక్షేమ పథకాల లబ్ధిని బ్యాంకు ఖాతాల ద్వారానే లబ్ధిదారులకు అందిస్తున్నాయి. ముఖ్యంగా జన్-ధన్-ఖాతాలు భారతదేశంలో బ్యాంకింగ్ విప్లవాన్నే సృష్టించాయని చెప్పాలి. భారతదేశ పౌరులందరికీ జీరో బ్యాలెన్స్ అకౌంట్ల ద్వారా బ్యాంకింగ్ సేవలను అన్ని బ్యాంకులు అందించాయి. ముఖ్యంగా డెబిట్ కార్డుల ద్వారా ఆన్‌లైన్ చెల్లింపులు కూడా పెరిగాయి. డబ్బు విత్‌డ్రా చేసుకోవడానికి బ్యాంకులకు వెళ్లే అవసరం లేకుండా డెబిట్ కార్డులను ఉపయోగించి ఏటీఎంల ద్వారా నగదు విత్‌డ్రా చేసుకునే వారు ఇటీవల కాలంలో బాగా పెరిగారు. అయితే దృష్టి లోపం ఉన్న వారు బ్యాంకింగ్ సేవలను పొందడంలో ఇబ్బందిపడుతున్నారు. ముఖ్యంగా వారికంటూ ప్రత్యేక చర్యలు ఏవీ లేకపోవడంతో వారు ఇంకా నగదు డిపాజిట్, విత్‌డ్రా కోసం బ్యాంకుల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో దృష్టి లోపం ఉన్న వారికి పంజాబ్ నేషనల్ బ్యాంక్ గుడ్‌న్యూస్ చెప్పింది. బ్రెయిలీ డెబిట్ కార్డులను లాంచ్ చేస్తున్నట్లు ప్రకటించింది. ఈ నేపథ్యంలో పీఎన్‌బీ తీసుకున్న చర్యలు గురించి వివరాలను తెలుసుకుందాం. ప్రభుత్వ యాజమాన్యంలోని పంజాబ్ నేషనల్ బ్యాంక్ దృష్టి లోపం ఉన్న కస్టమర్ల కోసం పీఎన్‌బీ అంత: దృష్టి పేరులో బ్రెయిలీ డెబిట్ కార్డ్‌ను ప్రారంభించింది. ఈ కాంటాక్ట్‌లెస్ నేషనల్ కామన్ మొబిలిటీ కార్డ్ (ఎన్‌సీఎంసీ) డెబిట్ కార్డ్ రూపే నెట్‌వర్క్‌లో అందుబాటులో ఉందని పీఎన్‌బీ ఇటీవల ఓ ప్రకటనలో తెలిపింది. కొత్త బ్రెయిలీ డెబిట్ కార్డ్‌ను ప్రవేశపెట్టడం అనేది చేరిక, ఆర్థిక సౌలభ్యంపై పీఎన్‌బీ నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆ బ్యాంకు ప్రతినిధులు చెబుతున్నారు. ముఖ్యంగా దృష్టి లోపం ఉన్న వ్యక్తులకు ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించేందుకు పీఎన్‌బీ ఇలాంటి చర్యలను తీసుకుందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఇతర బ్యాంకులతో పోలిస్తే పీఎన్‌బీ దృష్టి లోపం ఉన్న కస్టమర్ల కోసం ప్రత్యేక చర్యలను తీసుకోవడం అభినందనీయమని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దేశంలోని అందరికీ బ్యాంకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకురావడానికి ఇలాంటి చర్యలు ఉపయోగపడతాయని వివరిస్తున్నారు.

## యూపీఐ నగదు చెల్లింపుల్లో ఆ తప్పు చేశారా..? ఈ టిప్స్ పాటిస్తే మీ సొమ్ము వాపస్




భారతదేశంలో 2016లో నోట్లను రద్దు చేశాక ఆన్‌లైన్ చెల్లింపులు ఊపందు కున్నాయి. ముఖ్యంగా ఎన్‌పీసీఐ అందుబాటులోకి తీసుకువచ్చిన యూపీఐ పేమెంట్స్ సదుపాయం ద్వారా చాలా మంది నగదును ఈజీగా బదిలీ చేస్తున్నారు. ముఖ్యంగా యూపీఐ చెల్లింపుల వల్ల దేశంలో చిల్లర సమస్యకు చెక్ పడినట్లు అయ్యింది. అలాగే వ్యక్తిగత బ్యాంకు అకౌంట్లకు నగదు బదిలీ కూడా బ్యాంకునకు వెళ్లాల్సిన అవసరం లేకుండా యూపీఐ చెల్లింపులు ద్వారా చేయడం ప్రజలకు అలవాటు అయ్యింది. అయితే యూపీఐ ద్వారా ఒక వ్యక్తికి పంపబోయి వేరే వ్యక్తికి నగదును బదిలీ చేస్తే అవి తిరిగి రావు అని చాలా మంది చెబుతూ ఉంటారు. కానీ, నిర్ధిష్ట విధానాన్ని పాటించడం ద్వారా మనం పొరపాటున వేరే వ్యక్తికి బదిలీ చేసిన సొమ్మును వాపస్ పొందవచ్చని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో యూపీఐ ద్వారా వేరే వ్యక్తికి బదిలీ చేసిన సొమ్మును ఎలా వాపసు పొందవచ్చో? ఓసారి తెలుసుకుందాం. యూపీఐ ద్వారా బదిలీ చేసిన నగదు వాపసు పొందడం ఇలా మీరు ముందుగా ఏ యాప్ ద్వారా నగదు బదిలీ చేశారో? ఆ యాప్‌లో లావాదేవీ నెంబర్ ద్వారా టిక్కెట్ రైజ్ చేసి కంప్లైంట్ చేయాలి. అనంతరం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్‌ను సందర్శించి, 'వివాద పరిష్కార యంత్రాంగం' విభాగాన్ని సెలెక్ట్ చేసి ఆన్‌లైన్ ఫారమ్‌ను పూరించాలి. లావాదేవీ ఐడీ, వర్చువల్ చెల్లింపు చిరునామా, బదిలీ చేసిన మొత్తం, లావాదేవీ తేదీ, ఈ-మెయిల్ ఐడీ, మొబైల్ నంబర్‌తో సహా అవసరమైన వివరాలను అందించాలి. అనంతరం అకౌంట్‌లో సొమ్ము బదిలీ జరిగినట్లు మీ బ్యాంక్ స్టేట్‌మెంట్‌ను అప్‌లోడ్ చేయాలి. అక్కడ మీ ఫిర్యాదుకు కారణం 'మరో ఖాతాకు తప్పుగా బదిలీ చేయబడింది' ఎంచుకోవాలి. అనంతరం మీ ఫిర్యాదు పరిష్కారమవుతుంది. ఒకవేళ సమస్య పరిష్కరించకపోతే ముందుగా టీపీఏపీ, తర్వాత పీఎస్‌పీ బ్యాంక్ (చెల్లింపు సర్వీస్ ప్రొవైడర్ బ్యాంక్), అనంతరం బ్యాంకును సమస్య పరిష్కారం కోసం సంప్రదించాలి. ఒక నెల తర్వాత కూడా సమస్య పరిష్కారం కాకపోతే లేదా ప్రతిస్పందనతో మీరు అసంతృప్తి చెందితే, డిజిటల్ లావాదేవీల కోసం ఆర్‌బీఐ అంబుడ్స్‌మన్‌ని సంప్రదించాలి.

## ప్రత్యేక ఎఫ్‌డీలపై కాలపరిమితి పెంపు.. ఆ బ్యాంకుల్లో ప్రత్యేక ఆఫర్లు

భారతదేశంలో పెట్టుబడిదారులు నమ్మకమైన పెట్టుబడి ఎంపికగా ఫిక్స్‌డ్ డిపాజిట్లను ఎంచుకుంటూ ఉంటారు. అయితే మారుతున్న కాలానికి అనుగుణంగా బ్యాంకింగ్ రంగంలో వచ్చిన మార్పుల వల్ల ఎఫ్‌డీల కంటే మంచి పెట్టుబడి ఎంపికలు ప్రజాదరణ పొందుతున్నాయి. క్రమేపి బ్యాంకుల్లో ఎఫ్‌డీల్లో డిపాజిట్ చేసే వారి సంఖ్య క్రమేపి తగ్గుతుంది. ఈ నేపథ్యంలో కస్టమర్లను ఎఫ్‌డీల్లో పెట్టుబడి పెట్టేలా ప్రోత్సహించడానికి చాలా బ్యాంకులు ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్‌లను లాంచ్ చేస్తున్నాయి. సాధారణ ఎఫ్‌డీలతో పోలిస్తే ఈ ప్రత్యేక ఎఫ్‌డీలు అధిక వడ్డీను అందిస్తున్నాయి. తాజాగా ప్రముఖ బ్యాంకులు అన్నీ ప్రత్యేక ఎఫ్‌డీల కాలపరిమితిని పెంచాయి. ఈ నేపథ్యంలో ఏయే బ్యాంకులు ప్రత్యేక ఎఫ్‌డీలపై కాలపరిమితిని పెంచాయో? ఓ సారి తెలుసుకుందాం. పొడగింపులను ప్రకటించిన బ్యాంకులు ఇవే ఇండియన్ బ్యాంక్ తన ప్రత్యేక ఎఫ్‌డీల కోసం పొడిగింపును ప్రకటించింది. ఎఫ్‌డీ పెట్టుబడిదారులు సెప్టెంబర్ 30 వరకు ప్రత్యేక ఎఫ్‌డీ స్కీమ్‌లో పెట్టుబడి పెట్టవచ్చు. ఈ గడవు జూన్ 30తో ముగిసినా మరోసారి పెంచారు. ఐడీబీఐ బ్యాంక్‌కు సంబంధించిన ప్రత్యేక ఉత్సవ్ ఎఫ్‌డీల గడువు కూడా సెప్టెంబర్ 30, 2024 వరకు పొడిగించారు. వాస్తవానికి ఈ పథకం గడువు జూన్ 30, 2024న ముగిసినా వినియోగదారులను ఆకర్షించడానికి బ్యాంకు మరోసారి గడువును పొడగించింది. పంజాబ్ సింధ్ బ్యాంక్ లిమిటెడ్ పిరియడ్ ప్రత్యేక డిపాజిట్ల కాలపరిమితిని పెంచింది. ఈ గడువు సెప్టెంబర్ 30, 2024కి ముగుస్తుంది. ప్రముఖ బ్యాంకు ఎస్‌బీఐ కూడా ప్రత్యేక డిపాజిట్లపై కాలపరిమితిని పెంచింది. అమృత్ కలాష్ స్కీమ్, ఎస్‌బీఐ వీ కేర్ ఎఫ్‌డీల కాలపరిమితిని ఎస్‌బీఐ పెంచింది. ఎస్‌బీఐ కూడా ప్రత్యేక ఎఫ్‌డీలపై కాలపరిమితిని సెప్టెంబరు 30, 2024 వరకు పెంచింది.




# ఆహాలో హోంటౌన్ వెబ్ సీరిస్

## పాతరోజులు గుర్తుకు వచ్చాయన్న రాజీవ్ కనకాల

రాజీవ్ కనకాల, ఝాన్సీ ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'హోం టౌన్' మనసుని హత్తుకునే కుటుంబ కథతో రూపొందింది. ఈ సిరీస్‌కు శ్రీకాంత్ దర్శకత్వం వహించారు. ఆహా వేదికగా శుక్రవారం నుంచి ఇది స్ట్రీమింగ్ కానుంది. ఈ నేపథ్యంలోనే గురువారం మీడియా వాళ్ల కోసం ప్రత్యేకంగా సిరీస్‌ను ప్రదర్శించారు. ఈ సందర్భంగా రాజీవ్ కనకాల మాట్లాడారు. ఇది తప్పకుండా ప్రేక్షకులకు నచ్చుతుందన్న ఆశాభావం వ్యక్తం చేశారు. సిరీస్ చూసిన తర్వాత ప్రేక్షకులకు చిన్ననాటి రోజులు గుర్తుకు వస్తాయన్నారు. మేము కూడా ఇప్పుడే ఈ సిరీస్‌ను పూర్తిగా చూశాం. కొన్ని ఎపిసోడ్స్ చూస్తుంటే 35 సంవత్సరాలు వెనక్కి వెళ్లిపోయాను. నా చిన్ననాటి లవ్‌స్టోరీలు, స్నేహితులతో చేసిన అల్లరి అన్నీ గుర్తుకువస్తున్నాయి. నటీనటులందరూ చక్కగా యాక్ట్ చేశారు. శ్రీకాంత్ దీనిని ఎంతో హృద్యంగా రూపొందించారు. మాతోపాటు– సిరీస్ చూసిన వారి రియాక్షన్స్ చూసి ఆనందంగా అనిపించింది. సిరీస్‌ను రూపొందించడంలో నిర్మాత మాకెంతో సపోర్ట్‌గా నిలిచారని రాజీవ్ తెలిపారు. అనంతరం నిర్మాత నవీన్ మాట్లాడుతూ.. తర్వాత సంస్థ నుంచి వస్తోన్న వెబ్ సిరీస్ ఇది. అందులో యాక్ట్ చేసిన ముగ్గురు పిల్లలు ఓవర్ నైట్‌లో స్టార్స్ అయ్యారు. అదే ఇప్పుడు రిపీట్ కావాలని కోరుకుంటు–న్నా. ఈ సిరీస్‌లో రాజీవ్ గారి పాత్ర.. మొదటి నుంచి లాస్ట్ వరకూ ఉంటుంది. ఆ సిరీస్‌కు ఎంతటి పాపులారిటీ వచ్చిందో ఈ సిరీస్‌కూ వస్తుందని భావిస్తున్నా అని అన్నారు.




# స్పిరిట్‌లో రామ్‌గోపాల్ వర్మ ?

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా కాంబోలో 'స్పిరిట్' అనే భారీ చిత్రం తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రకటన వచ్చినప్పటి నుంచి షూటింగ్ ఎప్పుడు మొదలవుతుందా ? అని ఎదురుచూస్తున్నారు ఫ్యాన్స్. అయితే రీసెంట్ గా ఉగాది పండుగా వేడుకలలో పాల్గొన్న సందీప్ మాట్లాడుతూ.. ప్రభాస్ స్పిరిట్ సినిమా షూటింగ్‌ను మెక్సికోలో జరుపబోతున్నట్లు– ప్రకటించాడు. ఇంతకంటే ఏం అప్‌డేట్ ఇవ్వలేమని తెలిపాడు. ఇదిలా ఉంటే ఈ మూవీలో స్పెషల్ క్యారెక్టర్ చేయబోతున్నారనే వార్తలపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ స్పందించాడు. వర్మ ఇంతకు ముందు ప్రభాస్ 'కల్కి 2898 ఏడీ' చిత్రంలో స్పెషల్ క్యామియో చేసిన సంగతి తెలిసిందే. చీఫ్ చింటు అనే స్ట్రీట్ ఫుడ్ వ్యాపారిగా ఆయన ఈ మూవీలో కనిపించాడు. ఆయన కనిపించిన సీన్స్ కొద్ది సేపే అయిన థియటర్లో ఆడియన్స్ నుంచి మంచి రెస్పాన్స్ వచ్చింది. దీంతో సందీప్ రెడ్డి తీస్తున్న 'స్పిరిట్' సినిమాలోనూ ఆర్జీవీ నటిస్తారని టాక్ నడిచింది. ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న వర్మ.. ప్రభాస్ తో మరోసారి కలిసి స్క్రీన్ షేర్ చేసుకోవడం పై క్లారిటీ– ఇచ్చాడు.. ' 'స్పిరిట్' సినిమాలో నేను ఓ క్యారెక్టర్ ప్లే చేస్తున్నాననే వార్త చాలా రోజులుగా వింటు–న్నాను. కానీ ఇందులో ఏమాత్రం నిజం లేదు. ఎందుకంటే అసలు నేను సందీప్ వంగాని ఎప్పుడూ అడగలేదు. దాని గురించి నాకు ఏమీ తెలియదు. నాకు అశ్వినీ దత్, ప్రభాస్ తెలుసు. సరదాగా 'కల్కి' లో చేయమని అడిగారు.. చేశాను అంతే. దాని కోసం పెద్దగా ఆలోచించి చేసిందేమీ లేదు. కానీ 'కల్కి' సినిమాలో నా పాత్రకి జనాల నుంచి వచ్చిన రియాక్షన్ చూసి సర్ప్రైజ్ అయ్యాను' అని క్లారిటీ– ఇచ్చారు వర్మ.





# హిట్-3లో కార్తీ ఎంట్రెన్స్

అగ్ర కథానాయకుడు నాని ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం హిట్ 3. బ్లాక్ బస్టర్ ఫ్రాంచైజీ హిట్ నుంచి వస్తున్న 3వ చిత్రమిది. ఈ చిత్రంలో నాని కథానాయకుడిగా నటించడంతో పాటు నిర్మాణ బాధ్యతలు చేపట్టాడు. శైలేశ్ కొలను దర్శకత్వంలో ఈ సినిమా రాబోతుండగా.. మే 1న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి తాజాగా ఒక వార్త వైరల్‌గా మారింది. ఈ సినిమాలో తమిళ నటుడు కార్తీ అతిథి పాత్రలో కనిపించబోతు న్నట్లు తెలుస్తుంది. కొందరు ఏమో కార్తీ నానితో కలిసి కనిపిస్తాడని ప్రచారం చేస్తుండగా.. మరికొందరు కార్తీ పోలీస్ ఆఫీసర్ పాత్రలో కనిపించవచ్చని అంటున్నారు. 'హిట్ 3' క్లైమాక్స్ లో కొత్త హీరో ఎంట్రీ ఇస్తాడని ఆ హీరో పాత్రలోనే కార్తీ రాబోతున్నాడని.. ఇది 'హిట్ 4' కి లీడ్ ఇస్తుందని కూడా టాక్ నడుస్తుంది. కాగా దీనికి సంబంధించి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇక హిట్ 3 విషయానికి వస్తే.. –క్రై–మ్ థ్రిల్లర్ బ్యాక్‌డ్రాప్‌తో రానున్న ఈ సినిమాలో నాని అర్జున్ సర్కార్ అనే పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నారు. కన్నడ బ్యూటీ– శ్రీనిధి శెట్టి ఈ సినిమాలో కథానాయికగా నటిస్తుంది. ఆ మధ్య రిలీజ్ చేసిన హిట్ 3 –ట్రైలర్ విశేషంగా ఆకట్టు–కుంది. అవుట్ అండ్ అవుట్ యాక్షన్ ఎంట్టంల్గ÷నర్ గా వచ్చిన హిట్ 3 –ట్రైలర్ అందరిని ఆశ్చర్యపరించింది. నేచురల్ స్టార్ కాస్త మోస్ట్ వైలెంట్ స్టార్ గా మారాడనే కామెంట్స్ వినిపించాయి. ఈ సినిమాలో నాని తో పాటి మరొక స్టార్ హీరో కూడా నటిస్తున్నాడట. కోలీవుడ్ స్టార్ హీరో అయిన కార్తీకి టాలీవుడ్ లో మంచి మార్కెట్ ఉంది. ఈ స్టార్ హీరో సినిమాలు తమిళ్ తో పాటు తెలుగులోను మంచి కలెక్షన్స్ రాబడతాయి. కాగా సర్దార్, వా వాతియార్ వంటి సినిమాలో పోలీస్ రోల్ లో అదరగొట్టిన కార్తీ ఇప్పుడు హిట్ 3 లో ఓ ముఖ్య పాత్రలో కనిపించబోతున్నాడని సమాచారం. త్వరాలోనే అందుకు సంబంధించి త్వరలోనే అధికారకే ప్రకటన రానుంది. భారీ బడ్జెట్ పై తెరకెక్కుతున్న ఈ సినిమాను వరల్డ్ వైడ్ గా మే 9 న రిలీజ్.కానుంది

# సిద్దార్థ్....భాస్కర్ మధ్య గ్యాప్

**అదంతా సినిమాలో మామూలే అని వివరణ**

సిద్ధార్థ్ జొన్నలగడ్డ హీరోగా నటిస్తూ, బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో 'జాక్' అనే సినిమా రూపొందింది. ఈ నెల 10న విడుదల కానున్న ఈ చిత్రం చిత్రీకరణ సమయంలో వీరిద్దరి మధ్య గ్యాప్ పెరిగిందని, సిద్ధార్థ్, దర్శకత్వంలోనూ ఆసక్తి చూపిస్తూ సృజనాత్మక పనుల్లో ఎక్కువగా పాల్గొంటున్నాడని, ఇది భాస్కర్‌కు అసంతృప్తి కలిగించిందని, ఒక పాటను భాస్కర్ లేకుండా చిత్రీకరించారని సోషల్ మీడియాలో రకరకాల వార్తలు వ్యాపించాయి. ట్రైలర్ విడుదల కార్యక్రమంలో సిద్ధార్థ్ మరియు భాస్కర్ ఈ అంశంపై స్పష్టత ఇచ్చేందుకు ప్రయత్నించారు. సినిమా అనేది టీం వర్క్ తో కూడిన ప్రక్రియ, అందరూ చిత్రం కోసం శ్రమిస్తారు, తమ డిస్కషన్ గదిలోకి వెళ్తే అది ఒక యుద్ధ రంగంలా అనిపిస్తుందని, సినిమా కోసం తాము వాదించుకుంటాం, తిట్టుకుంటాం కొట్టుకునేదాకా వెళ్తాము, కానీ ఆ గది నుంచి బయటకు వచ్చిన తర్వాత అన్నీ మర్చిపోతామని భాస్కర్ అన్నారు. సిద్ధార్థ్‌కు అన్ని విషయాలపై లోతైన అవగాహన ఉందని, అది సినిమాకు ఒక బలంగా మారుతుందని, ఒక సన్నివేశాన్ని అతనికి అప్పగించి నిశ్చింతగా ఉండవచ్చని, కెమెరా వద్ద 'రోలింగ్..కట్' అని చెప్పడమే సరిపోతుందని భాస్కర్ అభిప్రాయపడ్డారు. సిద్ధార్థ్ కూడా గండిపేట వద్ద ఒక పాటను దర్శకుడు లేకుండా తీశామని, అయితే ఆ సమయంలో భాస్కర్ ఎడిటింగ్ పనుల్లో నిమగ్నమై ఉన్నారని అన్నారు, 'మీరు ఏసీ గదిలో పని చేయండి, మేము ఎండలో కష్టపడతాం' అని ఇద్దరూ సరదాగా మాట్లాడు కున్నామని, భాస్కర్‌కు తెలియకుండా లేదా ఆయన అనుమతి లేకుండా సాంగ్ షూట్ ఎలా సాధ్యమవుతుందని సిద్దూ జొన్నలగడ్డ మీడియాను ప్రశ్నించారు.






# రాహుకేతు పూజలో పాల్గొన్న పూజాహెగ్డే

శ్రీకాళహస్తీశ్వర ఆలయాన్ని సినీ నటి పూజా హెగ్డే దర్శించుకున్నారు. కుటుంబ సభ్యులతో కలసి ఆమె రాహుకేతు సర్ప దోష నివారణ పూజలు చేశారు. అనంతరం శ్రీ వాయు లింగేశ్వర స్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబిక దేవిని దర్శించుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అనతి కాలంలోనే దాదాపు అందరు స్టార్ హీరోలతో నటించిన ఈ అమ్మడుకి ఇప్పుడు తెలుగు సినిమాలలో అవకాశాలు తగ్గాయి. ఎంత త్వరగా తెలుగులో మార్కెట్ వచ్చిందో అంతే త్వరగా తన ఫేమ్ కూడా పోగొట్టుకుందని చెప్పాలి. హెగ్డే దాదాపు రెండున్నరేళ్ల నుంచి తెలుగు సినిమాలో కనిపించలేదు. ఇక ఇలా తెలుగు సహా సౌత్ సినిమాల్లో కనుమరుగు అయిపోయింది అనుకున్న పూజా హెగ్డే, మళ్ళీ ఇపుడు వరుస సినిమాలు లైన్ లో పెట్టింది. కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తున్న 'రెట్రో' లో హీరోయిన్ గా కనిపిస్తుంది. అలాగే, రజినీకాంత్ 'కూలీ' సినిమాలో పూజా స్పెషల్ సాంగ్ చేయనుంది. రాఘవ లారెన్స్ 'కాంచన 4' మూవీలో కూడా నటించనున్నట్లు సమాచారం. అలాగే హిందీలో కూడా ఓ మూవీ చేస్తోంది. అయితే అవకాశాలు వచ్చాయి కానీ అవి ఎంతవరకు హిట్ అనేది విడుదల అయిన తర్వాత తెలుస్తుంది. దీంతో తాజాగా ఈ అమ్మడు తన కెరీర్ కోసం ప్రత్యేక పూజలో పాల్గొంటుంది.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com